


www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 15 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 330 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ర్యాగింగ్‌పై ఎమ్మెల్సీ కవిత ఆందోళన
శాసనమండలిలో చర్చకు వినతి



# కేసీఆర్ మళ్లీ సీఎం ఎలా అవుతారో చూస్తా

## సీఎం రేవంత్ రెడ్డి.

**హైదరాబాద్, ఫిబ్రవరి 14(అక్షరం న్యూస్):**
కొత్తగా ఎన్నికైన కానిస్టేబుల్ అభ్యర్థులకు బుధవారం ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందించారు సీఎం రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో నిరుద్యోగులు ఎవరూ అధైర్య పడొద్దని.. త్వరలోనే సమస్యలన్నీ పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. తెలంగాణ కోసం పోరాడిన యువత ఈ రోజు ఉద్యోగాలు సాధించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. 'సీఎంగా ప్రమాణం చేసినప్పుడు ఎంత ఆనందం కలిగిందో.. ఇప్పుడు కూడా అంతే సంతోషంగా ఉంది. ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుంచి యువతను గట్టెక్కిస్తున్నాం. గత ప్రభుత్వానికి తొమ్మిదన్నరేళ్లలో ఉద్యోగాలు భర్తీ చేయాలనే ఆలోచనే రాలేదు. అధికారులతో సమీక్షించి ఉద్యోగాల భర్తీకి అన్నీ ఆటంకాలు తొలగించాం.' అని పేర్కొన్నారు.

పదేళ్లు నేనే సీఎం..

నిరుద్యోగ యువకుల సమస్యలు పరిష్కరించేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. పదేళ్లు ఈ బాధ్యతలోనే ఉండి మీ కోసం 24 గంటలు కష్టపడి పనిచేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'నిరుద్యోగ యువకులారా ఈ రాష్ట్రం మీదే. ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న మీరు, మీకోసం పని చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీరు ఆశీర్వదిస్తే మరో పదేళ్లు ఇందిరమ్మ రాజ్యం ఉంటుంది. కేసీఆర్ మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం అంటున్నారు. ఎలా వస్తారో నేనూ చూస్తా.' అని సవాల్ విసిరారు

కేసీఆర్ వ్యాఖ్యలకు రేవంత్ కౌంటర్

నల్గొండ సభలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా కౌంటర్ ఇచ్చారు. పాలిచ్చె బర్రెను ఇంటికి పంపి.. దున్నపోతును తెచ్చుకున్నారని కేసీఆర్ అన్నారని.. అయితే, కంచర గాడిదను ఇంటికి పంపి.. రేసు గుర్రాన్ని తెచ్చుకున్నారని ఇవాళ అసెంబ్లీలో ఓ అటెండర్ తనకు చెప్పినట్లు సీఎం తెలిపారు.

'స్వరాష్ట్రం వచ్చాక బాధలు తీరుతాయని నిరుద్యోగులు ఆశించారు. అయితే, కేసీఆర్ పాలనలో వారి ఆశలు అడియాశలయ్యాయి. ఉద్యోగాల భర్తీపై అధికారులతో సమీక్షించి అన్ని ఆటంకాలు తొలగించాం. నియామక పత్రాలు ఇంటికే పంపొచ్చు కదా? అని హరీష్ రావు అంటున్నారు. ఉద్యోగాలు పొందిన మీ కళ్లలో ఆనందం చూస్తేనే నాకు నిద్ర పడుతుంది. మీ ఆనందాన్ని మేమూ పంచుకుంటాం. కుటుంబ సభ్యులకే కేసీఆర్ పదవులు, ఉద్యోగాలు ఇచ్చారు. రాష్ట్ర యువత ఏం పాపం చేసిందని ఉద్యోగాలు ఇవ్వలేదు. శాసనసభకు రమ్మంటే ఆయన రాలేదు. నల్గొండ వెళ్లి బీరాలు పలికారు. కృష్ణాలో నీటి వాటాలపై సీఎంగా కేసీఆర్ పెట్టిన సంతకాలు తెలంగాణ ప్రజల మరణ శాసనాలు. అవి మన పాలిట గుదిబండగా మారాయి. మళ్లీ నీళ్ల అంశాన్నే ఎత్తుకుంటున్నారు. ఢిల్లీతో కొట్లాడుదామంటే కేసీఆర్ ఇంటి నుంచి బయటకు రావట్లేదు. మేడిగడ్డ మేడిపండు చందంగా మారింది. పొట్ట విప్పితే అన్నీ పురుగులే ఉన్నాయి.' అంటూ రేవంత్ మండిపడ్డారు.




## రేవంత్.. నీకు చేతకాకుంటే
# రాజీనామా చెయ్!

నేను సీఎం అయి.. సమస్యను వెంటనే పరిష్కరిస్తా
ఎవరు ఎన్నేళ్లు పదవిలో ఉండాలో ప్రజలే నిర్ణయిస్తారు
కాళేశ్వరంతో ప్రయోజనం 20 లక్షల ఎకరాలకు : హరీశ్




**హైదరాబాద్, ఫిబ్రవరి 14(అక్షరం న్యూస్):**
'చిన్న లోపాన్ని ఎత్తి చూపుతూ పదేపదే మమ్మల్ని దూషించడం కాదు.. నీకు చేతగాకుంటే రాజీనామా చెయ్.. నిపుణులతో చర్చించి మేడిగడ్డ సమస్యను పరిష్కరించడం చేతకాదని చెప్పి.. ఆ పదవి నుంచి దిగు.. నేను సీఎం అవుతా.. వెంటనే పరిష్కరించి చూపిస్తా..' అంటూ సీఎం రేవంత్‌రెడ్డికి మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు సవాల్ విసిరారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు ప్రాజెక్టుల నిర్మాణాల్లోనూ సమస్యలు తలెత్తాయని గుర్తుచేశారు. కాళేశ్వరం పరిధిలో ఎన్నో ప్రాజెక్టులున్నా.. మేడిగడ్డలో ఒకటి రెండు పిల్లర్లు కుంగిపోతే.. దాన్నే చూపించి మొత్తం ప్రాజెక్టు వృథా అన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. 'మాజీ సీఎం కేసీఆర్, హరీశ్‌రావులకు మేడిగడ్డ అప్పగిస్తా.. దాన్ని బాగుచేసే బాధ్యత తీసుకుంటారా..?'

# పదేళ్లు.. నేనే సీఎం

-కేసీఆర్ ఎలా వస్తారో చూస్తా..:
-ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి
కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (అక్షరం న్యూస్)**
'నిరుద్యోగులారా అధైర్యపడకండి మీ సమస్యలు పరిష్కరిస్తాం' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఎల్బీ స్టేడియంలో హోంశాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాలను ఆయన అందజేశారు. తెలంగాణ కోసం పోరాడిన యువత ఇవాళ ఉద్యోగాలు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు.




సీఎంగా ప్రమాణం చేసినప్పుడు తనకు ఎంత ఆనందం కలిగిందో.. ఉద్యోగ నియామక పత్రాలు ఇస్తున్నప్పుడు అంతే సంతోషం కలుగుతోందన్నారు. ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుంచి యువతను గట్టెక్కిస్తామని చెప్పారు. "స్వరాష్ట్రం వచ్చాక బాధలు తీరుతాయని నిరుద్యోగులు ఆశించారు. ఉద్యోగాలు భర్తీ చేయాలని గత ప్రభుత్వానికి తొమ్మిదిన్నరేళ్లపాటు ఆలోచన రాలేదు. అధికారులతో సమీక్షించి అన్ని ఆటంకాలు తొలగించాం. నియామక పత్రాలు ఇంటికే పంపొచ్చు కదా..? అని హరీష్‌రావు అంటున్నారు. ఉద్యోగాలు పొందిన మీ కళ్లలో ఆనందం చూస్తూనే నాకు నిద్ర పడుతుంది. మీరంతా మా తమ్ముళ్లు.. మీ ఆనందాన్ని మేమూ పంచుకుంటాం. కుటుంబ సభ్యులకే కేసీఆర్ పదవులు, ఉద్యోగాలు ఇచ్చారు. రాష్ట్ర యువత ఏం పాపం చేసిందని ఉద్యోగాలు ఇవ్వలేదు. శాసనసభకు రమ్మంటే కేసీఆర్ రాలేదు. నల్గొండకు వెళ్లి బీరాలు పలికారు. పాలిచ్చే బర్రెను ఇంటికి పంపి..

## కేటీఆర్ పిరికిపంద..

బీజేపీని చూస్తే గజగజ వణికిపోతాడు
గచ్చిబౌలిలో రూ.5 వందల కోట్ల విలువ చేసే భూదాన్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్
భాగోతం చిట్టా ఉంది
బోయినపల్లి నర్సింగాపూర్ లో 20 ఎకరాల సింగిల్ బిట్ సంగతి తెలుసు
లోటస్ పాండ్ దగ్గరున్న విశాలమైన ఇంట్లో జరిగే దందాల చిట్టా తెలుసు
బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఫైర్



## బండ్ల గణేశ్‌కు
# ఏడాది జైలు

చెక్‌బౌన్స్ కేసులో ఒంగోలు ఏఎంఎం కోర్టు తీర్పు



## 420 హామీలకు నిధులెట్లా తెస్తరు?

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు
53 వేల కోట్లు సరిపోవు
రుణమాఫీ, అభయహస్తం,
నిరుద్యోగభృతి ఎక్కడ?
మహిళలకు 2,500
ఆర్థిక సహాయం సంగతేంటి?
కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను రాష్ట్ర చిహ్నం నుంచి ఎలా తొలగిస్తారు?
అమరవీరుల స్మారకం, అంబేద్కర్ విగ్రహం కేసీఆర్ ఆనవాళ్లే..
అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చలో
కడియం ధ్వజం



## రాజ్యసభకు
# రేణుకా చౌదరి

-సీనియర్ నేతకు కాంగ్రెస్ అవకాశం
-అనిల్ కుమార్ యాదవ్‌కూ చాన్స్
-బీఆర్ఎస్ నుంచి వద్దిరాజు రవిచంద్ర
- నేటితో నామినేషన్లకు ఆఖరి రోజు

● 2లో



## సభకు రాకుండా..
# ప్రగల్భాలెందుకు..?

## సానుభూతి కోసం
## వీల్ ఛైర్ నాటకాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (అక్షరం న్యూస్)**
కాళేశ్వరం ప్రాజెక్టు, గోదావరి జలాల అంశంపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మేడిగడ్డ మేడిపండులా కుంగిపోతే నీరు నింపడం సాధ్యమా అని ప్రశ్నించారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. నల్గొండలో నిర్వహించిన భారాస సభలో ఆ పార్టీ అధినేత



- ప్రజలు ఓడించినా బుద్ధిరాలే..?
- సీఎం ను పట్టుకొని పీకనికి పోయిండా అంటరా..?
- ఎన్నికల్లో ఇప్పటికే ప్రజలు ప్యాంటు ఊడబీకారు
- కేసీఆర్ సచ్చిన పాము.. మేమెందుకు సంపుతం
- అసెంబ్లీకి రాకుండా పారిపోయి ఫాంహౌజ్ లో పన్నరు
- బ్యారేజీ కూలుతుంటే నీళ్లు నింపుమంటరా..?
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 2లో..

కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై రేవంత్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "మేడిగడ్డ అంశంలో కొత్తగా వచ్చిన తమ ప్రభుత్వమే తప్పుచేసినట్లు.. మేమే బాధ్యత వహించాలన్నట్లుగా భారాస నేతలు మాట్లాడుతున్నారు. పదేపదే భాష, మాటలపై సభలో చర్చ జరుగుతోంది. నల్గొండ సభలో మాజీ సీఎం మాట్లాడిన మాటలపై చర్చ చేద్దామా..? కేంద్ర మంత్రి, సీఎం, మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి.. సీఎంపై అలాంటి భాష మాట్లాడతారా..? ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారలేదు.

## రేవంత్.. నీకు చేతకాకుంటే
# రాజీనామా చెయ్!

అని అసెంబ్లీలో సీఎం రేవంత్ విసిరిన సవాల్‌కు స్పందనగా... రేవంత్ దిగిపోతే తాను సీఎం అయి పరిష్కరిస్తానని హరీశ్ వ్యాఖ్యానించారు. పదేళ్లపాటు తానే సీఎంగా ఉంటానన్న రేవంత్ వ్యాఖ్యలకు... ఎవరు ఎన్నేళ్లు సీఎం పదవిలో ఉండాలో ప్రజలు నిర్ణయిస్తారని, అంతా బాగుంటే మళ్లీ ఆశీర్వదిస్తారని, ఒకవేళ పాలన బాగోలేకుంటే జనమే బండకేసి కొడతారని ఆయన ఎద్దేవా చేశారు.

ప్రస్తుత పరిస్థితుల్లో సాగునీళ్లు లేక పంటల సాగుకు ఇబ్బంది ఏర్పడుతుందని, బురద రాజకీయం మాని రైతులకు న్యాయం చేయాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ఎంత తక్కువచేసి మాట్లాడినా అది ముమ్మాటికి తెలంగాణకు వరదాయిని అని పేర్కొన్నారు. లోయర్ మానేరు నుంచి సూర్యాపేట దాకా చెరువులు నిండి భూమిలో ఊటలు పెరగడం, కూడవెల్లి వాగు పొంగినా.. హల్దీ వాగు దుంకినా, అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక్, మల్లన్న, కొండపోచమ్మ సాగర్‌లు నిండినా అది కాళేశ్వరం వల్లేనని, దాన్ని చెప్పకుండా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టుల అంచనా వ్యయం పెంచారని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలో వాస్తవం లేదని వెల్లడించారు. కాళేశ్వరం విషయంలో జలాశయాల సామర్థ్యం పెంచామని, కొత్త జలాశయాలు ప్రతిపాదించామని, జలాశయాల సామర్థ్యాన్ని పెంచినందున భూసేకరణ, పునరావాసం కోసం అదనంగా ఖర్చు పెరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తట్ట మట్టి ఎత్తకుండానే ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు అంచనా విలువ రూ.17వేల కోట్ల నుంచి రూ.40వేల కోట్లకు ఎందుకు పెరిగిందో చెప్పాలనిడిమాండ్‌చేశారు.

కాళేశ్వరాన్ని బద్నాం చేసేందుకు దుష్ట పన్నాగం

మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగిపోతే దాన్ని పరిష్కరించకుండా.. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టునే బద్నాం చేసేలా కాంగ్రెస్ దుష్ట పన్నాగం చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. రాజకీయ లబ్ధికోసమే కాంగ్రెస్ సర్కారు ఇలా చేస్తోందన్నారు. విచారణకు తాము సిద్ధమని, ఈ ఘటనకు బాధ్యులెవరైనా ఉంటే శిక్షించాలని, టెక్నికల్ సమస్య తెలుసుకొని పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో కడెంవాగు, సింగూరు డ్యామ్, ఎల్లంపల్లి, సాత్నాల ప్రాజెక్టులు కూడా కొట్టుకుపోయాయని, పుట్టగండి ప్రాజెక్టు ప్రారంభించగానే కొట్టుకుపోయిందని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ హయాంలో పోలవరం దయాఫ్రంవాల్, రాయలసీమలో అన్నమయ్య ప్రాజెక్టు కూడా కొట్టుకుపోయిందని, ఇలాంటి ఘటనలకు కారణమైన వారిని శిక్షించి, పునరుద్ధరించి, రైతులకు న్యాయం చేశారని వెల్లడించారు. మొత్తం కాళేశ్వరం పరిధిలోని ప్రాజెక్టుల ద్వారా 20 లక్షల ఎకరాలకు కాళేశ్వరం ద్వారా ప్రయోజనం అందిందని, దానిని దాచిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ పనులు పూర్తి చేయక, నీళ్లు ఇవ్వలేదని, తాము అధికారంలోకి వచ్చాక అన్నీ పూర్తిచేసి నీళ్ళు అందించామని హరీశ్ తెలిపారు.

# 420 హామీలకు నిధులెట్లా తెస్తరు?

**హైదరాబాద్, ఫిబ్రవరి 14(అక్షరం న్యూస్):**
ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన 420 హామీల అమలుకు నిధులు ఎలా తెస్తారో చెప్పాలని బీఆర్ఎస్ సభ్యుడు కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. బడ్జెట్ కేటాయింపులు, ఎన్నికల హామీల ఖర్చులకు పొంతనే లేదని, ఈ వ్యత్యాసాన్ని పూడ్చేందుకు ప్రజలపై పన్నుల భారం వేస్తారా? అని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ, ఎస్సీలకు అభయహస్తం, నిరుద్యోగభృతి, మహిళలకు నెలకు రూ.2,500 సహాయం, నిరుద్యోగ భృతి తదితర అంశాలను బడ్జెట్‌లో ప్రస్తావించలేదని ధ్వజమెత్తారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై బుధవారం శాసనసభలో జరిగిన చర్చ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. బడ్జెట్ పుస్తకంలో రాజ్యాంగ పీఠికలు, మహానుభావుల సూక్తులను ఉటంకించారని, అసలు రాజ్యాంగ పీఠికలకు, ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కు సంబంధం ఏమిటో అర్థం కాలేదని పేర్కొన్నారు. తెలంగాణ ఇచ్చినందుకు సోనియాగాంధీకి, మన్మోహన్‌సింగ్‌కు కృతజ్ఞతలు చెప్పి, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కోట్లాదిమందిని, మలిదశ ఉద్యమానికి నేతృత్వం వహించిన కేసీఆర్‌ను మర్చిపోవడం విచారకరమని పేర్కొన్నారు.

డొల్ల బడ్జెట్
బడ్జెట్ డొల్లగా ఉన్నదని, గత ప్రభుత్వంపై విమర్శలు, ఆరోపణలు చేసేందుకు ఎక్కువ సమయం కేటాయించారని కడియం శ్రీహరి మండిపడ్డారు. మసాలా దట్టించడం కోసం సూక్తులు రాయడం మంచిదికాదని హితవు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరం కంటే బడ్జెట్ కేటాయింపులు రూ.51 వేల కోట్లు పెంచారని, వీటిని ఎలా సమకూరుస్తారని నిలదీశారు. పన్ను ఆదాయం రూ.20 వేల కోట్లు పెంచారని, ఇది ఎలా సాధిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రం అప్పులపాలైందని పేర్కొంటూనే రూ.59,625 కోట్ల అప్పులు చేస్తామని చెప్పడాన్ని తప్పుబట్టారు.

జాతీయ వృద్ధిరేటు కంటే మన వృద్ధిరేటు అధికం
బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమీ చేయకపోతే 2014–15లో రూ.1.65 లక్షల కోట్లుగా ఉన్న బడ్జెట్ నేడు రూ.2.75 లక్షల కోట్లకు ఎలా పెరిగిందని కడియం శ్రీహరి నిలదీశారు. తెలంగాణ జీఎస్‌డీపీ 2014–15లో రూ.5.5 లక్షలు ఉండగా, 2023లో 14.4 లక్షలకు చేరిందని, కొవిడ్ రాకుంటే రూ.18 లక్షలకు చేరేదని వివరించారు. దేశ వృద్ధి రేటు 10.5% కంటే తెలంగాణ వృద్ధిరేటు 12.7 శాతంగా ఉన్నదని చెప్పారు. ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన ఘనత కాదా? అని ప్రశ్నించారు. తలసరి ఆదాయం రూ.3,43,207తో తెలంగాణ దేశంలోనే మూడో స్థానంలో ఉన్నదని, ఇది కేసీఆర్ విజయం కాదా? అని నిలదీశారు. 2004–05 నుంచి 2013–14 వరకు మూలధన వ్యయం రూ.54.52 వేల కోట్లు కాగా, ప్రస్తుతం రూ.3,36,916 కోట్లకు పెరిగిందని గుర్తుచేశారు. రాష్ట్రం అప్పులపాలైందని అంటున్నారని, అయితే అప్పుల్లో తెలంగాణ దేశంలోని 29 రాష్ట్రాల్లో 23వ స్థానంలో ఉన్నదని చెప్పారు.

మహిళలకు రూ.2,500 ప్రస్తావనే లేదు
రాష్ట్రంలో 18 ఏండ్లు నిండిన మహిళలు 1.65 కోట్ల మంది ఉన్నారని, ఇంటికి ఒక్కొక్క మహిళకు నెలకు రూ.2,500 చొప్పున ఇచ్చినా రూ.20 వేల కోట్లు అవసరమని, బడ్జెట్‌లో ఈ ప్రస్తావనే లేదని కడియం మండిపడ్డారు. రూ.4 వేల చొప్పున చేయూత పెన్షన్లు ఇచ్చేందుకు రూ.24 వేల కోట్ల నుంచి రూ.30 వేల కోట్ల వరకు బడ్జెట్‌లో కేటాయించాల్సి ఉంటుందని చెప్పారు. ఇండ్ల నిర్మాణానికి ఏడాదికి రూ.23వేల కోట్లు అవసరం కాగా రూ.7 వేల కోట్లు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు.

గత పెట్టుబడి ఒప్పందాలే మళ్లీ చేసుకున్నారా?
2014–2023 వరకు రాష్ట్రానికి రూ.2.60 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని, ఐటీ ఎగుమతులు రూ. 57,258 కోట్ల నుంచి రూ.2,41,275 కోట్లకు పెరిగాయని కడియం వివరించారు. ఇటీవల ముఖ్యమంత్రి, పరిశ్రమల మంత్రి దావోస్ పర్యటన సందర్భంగా రూ.40 వేల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు జరిగినట్టు పేర్కొన్నారని, అందులో కొన్ని గతంలోనే ఒప్పందాలు చేసుకున్నవి ఉన్నాయని వివరించారు. తాజా ఒప్పందాలు అదనపు పెట్టుబడులకు సంబంధించినవా? లేక గతంలో చేసుకున్న ఒప్పందాలే మళ్లీ చేసుకున్నారా? అని ప్రశ్నించారు.

మేడిగడ్డ బరాజ్‌కు వెంటనే మరమ్మతులు చేయాలి
మేడిగడ్డ కుంగడం విచారకరమని, దీనిపై విచారణ జరిపించి దోషులపై చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. జూన్, జూలైలో వర్షాలు, వరదలు వచ్చే అవకాశం ఉన్నదని, ఈలోగా మేడిగడ్డపై కాపర్‌డ్యామ్ నిర్మించి మరమ్మతులు పూర్తిచేయాలని కోరారు. తక్షణమే మరమ్మతు పనులు చేపట్టకపోతే వరదల వల్ల మరింత ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని హెచ్చరించారు.

నిరుద్యోగభృతి, సంక్షేమం సంగతేమిటి?
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, యువత, మహిళల సంక్షేమంపై డిక్లరేషన్లు ప్రకటించినప్పటికీ వారికి కేటాయించిన నిధులు మాత్రం పెద్దగా లేవని కడియం విమర్శించారు. యువతకు రూ.4000 నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, ఎస్సీ, ఎస్టీలకు అభయహస్తం పేర రూ.12 లక్షల ఆర్థిక సహాయం వంటి అంశాలను బడ్జెట్‌లో ప్రస్తావించలేదని దుయ్యబట్టారు. బీసీ సబ్‌ప్లాన్ కోసం రూ.8 వేల కోట్లు మాత్రమే కేటాయించడంపై అసంతృప్తి వ్యక్తంచేశారు. బీసీ కులగణను స్వాగతిస్తామని చెప్పారు. ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, యువతకు ఇచ్చిన హామీలకు బీసీ జనగణనతో సంబంధం లేదని గుర్తుచేశారు.

చిహ్నాలు తొలగించినా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా కేసీఆర్
కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామంటున్న సీఎం, తెలంగాణ ఆనవాళ్లను చెరిపే ప్రయత్నం చేస్తున్నారని కడియం ధ్వజమెత్తారు. రాష్ట్ర చిహ్నంలో ఉన్న కాకతీయుల కళాతోరణాన్ని, చార్మినార్‌ను తొలగిస్తామని చెప్పడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు. 'జయజయహే తెలంగాణ' గీతంలో కూడా వీటి ప్రస్తావన ఉన్నదని గుర్తుచేశారు. వీటిని కేసీఆర్ నిర్మించలేదని, తెలంగాణకు గర్వకారణమని, వారసత్వ సంపద అని చెప్పారు. రాచరికపు ఆనవాళ్ల పేరుతో వీటిని తొలగించడం మంచిదికాదని హితవు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన కేసీఆర్ జాతిపితగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని స్పష్టంచేశారు.


సైబర్ టవర్ ఎవరు నిర్మించారంటే చంద్రబాబునాయుడి పేరు, ఔటర్ రింగురోడ్డు అనగానే వైఎస్ఆర్ పేరు చెప్తారని, అలాగే అమరవీరుల స్మారకం, అంబేద్కర్ సచివాలయం, 125 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహం, పోలీస్ కమాండ్ కంట్రోల్ తదితర వాటిని కేసీఆర్ నిర్మించారని, వీటిని ఎలా చెరిపేస్తారని ప్రశ్నించారు. కాకతీయుల కళాతోరణాన్ని తొలగించడం అంటే ప్రజలను అవమానించడమేనని చెప్పారు. హైదరాబాద్‌లో కలరా వచ్చినప్పుడు ప్రజలకు పని కల్పించడం కోసం చార్మినార్‌ను నిర్మించారని, కలరాతో చనిపోయినవారి గుర్తుగా చార్మినార్ ఉన్నదని పేర్కొన్నారు. వరసత్వ నిర్మాణాల తొలగింపుపై కాకుండా ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలుపై ప్రభుత్వం దృష్టిపెట్టాలని హితవు చెప్పారు.

ఆరు గ్యారెంటీలకు 53,196 కోట్లేనా?
రైతు రుణమాఫీ, డిక్లరేషన్లు, అభయహస్తం కాకుండా కేవలం ఆరు గ్యారంటీలకే రూ.1.36 లక్షల కోట్లు అవసరం కాగా, బడ్జెట్‌లో రూ.53,196 కోట్లు మాత్రమే కేటాయించారని, ఇవి ఏ మూలకూ సరిపోవని కడియం శ్రీహరి స్పష్టంచేశారు. వచ్చే ఆరు నెలల్లో కూడా ఆరు గ్యారంటీలు అమలయ్యే పరిస్థితి కనిపించడంలేదని అనుమానం వ్యక్తంచేశారు. ఎన్నికల కోడ్ పేరుతో కాలయాపన చేసి ప్రజలను మోసం చేయవచ్చనే ఆలోచనతో ఉన్నట్టు కనిపిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

బీఆర్ఎస్ సభ్యులకు కాంగ్రెస్ అడ్డంకులు
అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చలో బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడుతుండగా కాంగ్రెస్ సభ్యులు పదేపదే అడ్డుతగిలారు. బీఆర్ఎస్ సభ్యుల ప్రసంగాలను అడుగడుగునా అడ్డుకుంటూ గందరగోళం సృష్టించారు. కడియం శ్రీహరి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై మాట్లాడినంతసేపూ మంత్రు లు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ సభ్యుడు మందుల సామేల్ తదితరులు అడ్డంకులు సృష్టించారు. నిర్భందం, నియంతృత్వం గురించి బడ్జెట్ పుస్తకంలో పేర్కొన్న ప్రభుత్వం, ఎమర్జెన్సీ అంశాన్ని మాత్రం మర్చిపోయిందని కడియం శ్రీహరి వ్యాఖ్యానించడంతో కాంగ్రెస్ సభ్యులు ఒక్కకసారిగా లేచి అభ్యంతరం వ్యక్తంచేశారు.

# రాజ్యసభకు రేణుకా చౌదరి

**హైదరాబాద్, ఫిబ్రవరి 14**




రాష్ట్రంలో రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ అధినాయకత్వం అభ్యర్థులను ఖరారు చేసింది. సీనియర్ నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరిని ఎంపిక చేసింది. అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు అనిల్ కుమార్ యాదవ్ కు మరో స్థానాన్ని కేటాయిస్తూ ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయంతో తెలంగాణ నుంచి రాజ్యసభకు పోటీపడుతున్న కొంతమంది ఆశావహులకు చెక్ పడింది. ఇదిలా ఉండగా నేటితో రాజ్య సభ నామినేషన్ల దాఖలుకు గడువు ముగియనుంది.
అనుభవానికి అందలం..
1954 ఆగస్టు 13న ఏపీలోని విశాఖ పట్నంలో జన్మించిన రేణుకా చౌదరి మెట్టినిల్లు ఖమ్మం. రేణుకా చౌదరి 1984లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరి 1986లో జీహెచ్ఎంసీ పరిధిలో బంజారాహిల్స్ నుంచి పోటీ చేసి కార్పొరేటర్ గా గెలిచారు. ఈమె 1986 నుంచి 1998 వరకు రెండు సార్లు రాజ్య సభ సభ్యురాలుగా పని చేశారు. 1999, 2004 లోక్ సభ ఎన్నికలలో ఖమ్మం లోకసభ నియోజకవర్గం నుంచి ఎన్నిక అయ్యారు. దేవెగౌడ ప్రభుత్వంలో ఈమె కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఖమ్మం లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసేందుకు సిద్ధమైన రేణుకా చౌదరి, టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆమెను రాజ్యసభకు ఎంపిక చేశారు. ఆమె అపారమైన రాజకీయ అనుభవానికి కాంగ్రెస్ అధినాయకత్వం అవకాశం ఇచ్చిందని తెలుస్తోంది.

సికింద్రాబాద్ డీసీసీ చీఫ్ కు చాన్స్..
మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు, సికింద్రాబాద్ డీసీసీ చీఫ్ అనిల్ కుమార్ యాదవ్ రాజ్యసభకు ఎంపిక చేసింది కాంగ్రెస్ అధినాయకత్వం. యువజన కాంగ్రెస్ నాయకుడిగా పార్టీకి సేవలందించిన అనిల్ కుమార్ యాదవ్ ముషీరాబాద్ అసెంబ్లీ టికెట్ ఆశించారు. ఈ స్థానాన్ని ఆయన తండ్రి అంజన్ కుమార్ యాదవ్ కు కేటాయించింది అధినాయకత్వం. దీంతో ఆయన పోటీకి దూరంగా ఉన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యేలు లేరు. మాస్ ఫాలోయింగ్ ఉన్న అనిల్ కుమార్ యాదవ్ సేవలను కాంగ్రెస్ పార్టీ వినియోగించుకోనున్నది. సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి అనిల్ టికెట్ ఆశించారు. ఈ మేరకు గ్రౌండ్ వర్క్ కూడా చేసుకుంటున్నారు. ఈ తరుణంలో రాజ్యసభకు పంపుతూ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం విశేషం.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ని విమర్శించే స్థాయి కౌశిక్ రెడ్డి... నీకు లేదు

**హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్**

హుజురాబాద్, ఫిబ్రవరి 14



మంత్రి పొన్నం ప్రభాకర్ ని విమర్శించే స్థాయి, వయసు నీకు లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భార్యాబిడ్డను అడ్డం పెట్టుకుని సెంటిమెంట్ తో ఎన్నికల్లో గెలిచావని, రెండో విడత దళిత బంధు నిధులు రాకుండా అడ్డుకుంది నీవు కాదా అని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ హెూదాలో ఉండి నిధులు ఎందుకు తీసుకురాలేదని, నీ ఎన్నికల ఓట్ల స్వార్థ రాజకీయాల కోసం, దళిత బంధు నిధులు అడ్డుకుంది నీవు కాదా అని, అసెంబ్లీ వేదికగా మంత్రి పై చేసిన వ్యాఖ్యలు సబబు కాదని, కౌశిక్ రెడ్డికి కనీసం పొన్నం ప్రభాకర్ పెరేత్తె అర్హత కూడా నీకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమకారుల మనోభావాలను అర్థం చేసుకుని వారికి అండగా తన ప్రాణాలను సైతం అడ్డ పెట్టి దేశం మొత్తం చూస్తుండగా పార్లమెంట్ సాక్షిగా ఆనాడు పెప్పర్ స్ప్రేకు గురైన తెలంగాణ వాది పొన్నం ప్రభాకర్ అని అన్నారు. ఉద్యమ సమయంలో తెలంగాణవాదుల పక్షాన ఉండక ఉద్యమకారుల మీద మానుకోట సాక్షిగా రాళ్ళు రువ్విన ఉద్యమ ద్రోహి కౌశిక్ రెడ్డి కాదా.... అని మండిపడ్డారు. ప్రజా తీర్పును గౌరవించి ప్రజా ప్రతినిధిలాగా కొనసాగాలి గాని బెదిరింపులకు పాల్పడి రాజకీయం చేయడానికి ఇది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదని, ప్రజల చేత ఎన్నుకోబడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలిపారు.

# బండ్ల గణేశ్‌కు ఏడాది జైలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14(అక్షరం న్యూస్):**
టాలీవుడ్ నిర్మాత బండ్ల గణేశ్‌కు కోర్టు ఏడాది జైలుశిక్ష విధించింది. చెక్‌బౌన్స్ కేసులో ఒంగోలు రెండో ఏఎంఎం కోర్టు ఈ మేరకు తీర్పు ఇచ్చింది. ఆయనకు ఏడాది జైలు శిక్షతోపాటు రూ.95 లక్షల జరిమానాను కూడా కోర్టు విధించింది. తీర్పును అప్పీల్ చేసుకునేందుకు కోర్టు నెలరోజుల గడువు కూడా ఇచ్చింది.జెట్టి వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి బండ్ల గణేశ్ నిర్మాణ సంస్థ అయిన పరమేశ్వర ఆర్ట్స్ ప్రొడక్షన్స్ నుంచి ఇచ్చిన చెక్కు బౌన్స్ అయినా కారణంగా కోర్టులో ఆయన కేసు వేశారు.

## ర్యాగింగ్‌పై ఎమ్మెల్సీ కవిత ఆందోళన

రామగుండం మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ ఘటనపై నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై శాసనమండలిలో చర్చించాలని కోరుతూ మండలి చైర్మన్‌కు లేఖ రాశారు.ర్యాగింగ్ అనేది అమానవీయమని, మానవ హక్కుల ఉల్లంఘన అని కవిత వ్యాఖ్యానించారు. ఇలాంటి ఘటనల పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలని డిమాండ్ తన లేఖలో చేశారు.

# పదేళ్లు.. నేనే సీఎం

దున్నపోతును తెచ్చుకున్నారన్నారు. కంచర గాడిదను ఇంటికి పంపి.. రేసు గుర్రాన్ని తెచ్చుకున్నారని ఇవాళ అసెంబ్లీలో ఓ అటెండర్ నాకు చెప్పారు.

**యువకులారా ఈ రాష్ట్రం మీదే..**

కృష్ణాలో నీటి వాటాలపై సీఎంగా కేసీఆర్ పెట్టిన సంతకాలు తెలంగాణ ప్రజల మరణశాసనాలు. అవి మనపాలిట గుదిబండలుగా మారాయి. అయినా.. మళ్లీ నీళ్ల అంశాన్నే ఎత్తుకుంటున్నారు. ఢిల్లీతో కొట్లాడదామంటే కేసీఆర్ ఇంటి నుంచి బయటకు రావట్లేదు. మేడిగడ్డ మేడిపండు.. పొట్టవిప్పితే అన్నీ పురుగులే ఉన్నాయి. తెలంగాణను కబళించడానికి గంజాయి ముఠాలు

తిరుగుతున్నాయి. ఈ రాష్ట్రంలో గంజాయి మొక్కలు ఉండొద్దు. నిరుద్యోగ యువకులారా ఈ రాష్ట్రం మీదే. సాధించుకున్నది మీరు. మీకోసం పనిచేయడానికి, మీ సమస్యలు పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పదేళ్లు ఈ బాధ్యతలోనే ఉండి మీకోసం 24గంటలూ కష్టపడి పనిచేస్తా. మీరు ఆశీర్వదిస్తే మరో పదేళ్లు ఇందిరమ్మ రాజ్యం ఉంటుంది. కేసీఆర్ మళ్లీ మేమే అధికారంలోకి వస్తా అంటున్నారు. ఎలా వస్తారో నేనూ చూస్తా" అని సవాల్ విసిరారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీఎస్ శాంతి కుమారి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పిరికిపంద..



**సిరిసిల్ల/కరీంనగర్ ఫిబ్రవరి 14**
నా గురించి స్వయం ప్రకటిత అపర మేధావి అవాకులు చవాకులు పేలుతున్నడు. నన్ను గెలకొద్దు.. గెలికితే అంతు చూస్తా%ా% గచ్చిబౌలిలో రూ.500 కోట్ల విలువ చేసే 6 ఎకరాల భూదాన్ భూములను అక్రమంగా మీ వాళ్ల పేరు మీద ఎట్లా రిజిస్ట్రేషన్ చేసుకున్నవో తెలుసు. బోయినిపల్లి మండలం నర్సింగాపూర్ లో 20 ఎకరాల సింగిల్ బిట్ ను ఎవరి పేరు మీద కొన్నరో తెలుసు. బంజారాహిల్స్ లోటస్ పాండ్ సమీపంలోని విశాలమైన భవంతిలో అధికారులను పిలిపించుకుని సాగిస్తున్న దందాలు తెలుసు. నాజోలికి వస్తే భాగోతమంతా బయటపెట్టాల్సి ఉంటుంది" అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు.

ప్రజాహిత యాత్రలో భాగంగా 5వ రోజు యాత్ర చేస్తున్న బండి సంజయ్ కుమార్ సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం నుండి పాదయాత్ర ప్రారంభించారు. మండల కేంద్రంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. బండి సంజయ్ యాత్రకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ బీఆర్ఎస్ నేతపై నిప్పులు చెరిగారు.

సబ్ కాంట్రాక్ట్ సంస్థ నిర్వాకంవల్లే కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కూలిపోయే ప్రమాదముందని విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. ఆ సంస్థ ఎవరిదో, ఎవరు ఇప్పించారో నాకు తెలుసు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే ఆ సంస్థ పేరును, ఎవరి ద్వారా ఆ సంస్థకు సబ్ కాంట్రాక్ట్ దక్కిందనే వివరాలు బయటపెట్టాలి"అని డిమాండ్ చేశారు.

అబద్దాలు, మోసాల్లో కేటీఆర్ అయ్యను మించిపోయిండని ఎద్దేవా చేశారు. తెలంగాణకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందన్నారు. సిరిసిల్ల జిల్లాకు రూ.1408 కోట్ల 6 లక్షల నిధులను కేంద్రం ఖర్చు చేసిందని పేర్కొంటూ ఆ వివరాలను వెల్లడించారు. దీంతోపాటు సిరిసిల్ల అసెంబ్లీ, గంభీరావు మండలానికి సంబంధించి ఏయే పనులకు కేంద్రం ఎన్ని నిధులిచ్చిందనే వివరాలను వెల్లడించారు. ఇవన్నీ వాస్తవాలు కాదని చెప్పే దమ్ముందా అని పశ్నించారు. అయినా సిగ్గు లేకుండా కేంద్రం తెలంగాణకు నయాపైసా ఇయ్యలేదని బీఆర్ఎస్ నేతలు పచ్చి అబద్దాలాడుతున్నారని మండిపడ్డారు. "కేసీఆర్ ఓ పిరికిపంద. బీజేపీ కార్యకర్తలంటే గజగజ వణికిపోతడు. అందుకే ఆయనొస్తున్నాడంటే బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేయిస్తడు"అంటూ ఎద్దేవా చేశారు.

## సభకు రాకుండా.. ప్రగల్భాలెందుకు..?

ఓట్లేసి గెలిపించిన సీఎంను ఉద్దేశించి ఆ భాష వాడతారా? కేసీఆర్, హరీశ్రావుకే పెత్తనం ఇస్తాం.. మేడిగడ్డలో నీళ్లు నింపి అక్కడి నుంచి అన్నారం, సుందిళ్లలో ఎత్తిపోయి బాధ్యత మీరే తీసుకోండి. రూ.94వేల కోట్లు వృథా అయి ప్రాజెక్టే దెబ్బతింటే ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నారు. సభకు రాకుండా సీఎంను ఇలా మాట్లాడొచ్చా..? చర్చకు సిద్ధమైతే.. భారాస పక్ష నేతను సభకు రమ్మని చెప్పండి. గురువారం సాయంత్రం వరకు చర్చ చేపట్టేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. చచ్చిన పామును ఎవరైనా చంపుతారా..? ఆ అవసరం మాకేంటి..? సానుభూతి కోసం వీల్చైర్ నాటకాలు ఆడుతున్నారు. కాళేశ్వరంలో అవినీతికి పాల్పడకపోతే చర్చకు రావాలి? సభకు రాకుండా అక్కడెక్కడో ప్రగల్భాలెందుకు..?" అని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఫిబ్రవరి 14 బ్లాక్ డే

**సిఆర్పిఎఫ్ 212 కమాండెండెట్ దీపక్ కుమార్ శ్రీవాత్సవ**

**భద్రాచలం ఫిబ్రవరి 14**
పుల్వామాలో జరిగిన ఉగ్ర దాడిలో 40 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు అమరులైన ఘటన యావత్తు దేశాన్నే దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనను సిఆర్పిఎఫ్ లో బ్లాక్ డేగా జరుపుకుంటారు. అమరులైన జవాన్లకు నివాళులర్పించేందుకు సిఆర్పిఎఫ్ 212 బెటాలియన్ ప్రధాన కార్యాలయంలో కమాండెన్ దీపక్ కుమార్ శ్రీ వాత్సవ, కమాండింగ్ దినేష్ కుమార్, డిప్యూటీ కమాండెంట్ సునీల్ కించి ఆధ్వర్యంలో పుల్వామా ఉగ్రదాడిలో అమర జవాన్లకు నివాళులర్పించి పూలమాలలు వేసి మౌనం పాటించారు. ఈ సందర్భంగా కమాండర్ దీపక్ కుమార్ శ్రీ వాత్సవ మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14న పుల్వామాలో జరిగిన ఉగ్రవాదుల దాడుల్లో 40 మంది సీఆర్పీఎఫ్ వీర జవాన్లు అమరులయ్యారని అందుకే ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14న బ్లాక్ డేగా నిర్ణయించామని తెలిపారు. పుల్వామా ఉగ్రదాడి ఉదయ విధార సంఘటన గుర్చి సిఆర్పిఎఫ్ జవాన్ అందరికీ వివరిస్తూ ఘటనపై పూర్తిగా వివరించి సంఘటనను గుర్తు చేశారు. పుల్వామా ఘటనలో వీరమరణం సైనికుల వారి పేర్లను ప్రస్తావించారు.



# గోదావరిఖని సిమ్స్ మెడికల్ కళాశాలలో జడలు విప్పిన ర్యాగింగ్ భూతం

విద్యార్థులపై వికృత క్రీడ.
ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
కనుమరుగైన ర్యాగింగ్ భూతం మళ్ళీ ఖని మెడికల్ కళాశాలలో పురుడుపోసుకుందా?
అసలు మెడికల్ కాలేజ్ కి ప్రిన్సిపల్ ఉన్నట్ల లేనట్లా?
మద్దెల దినేష్.







**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 14/అక్షరం న్యూస్:**
ఎన్నో ఆశలతో,మరెన్నో ఆశయాలతో కళాశాలల్లో చేరుతున్న విద్యార్థుల కలలు నెరవేరకుండానే విషాదాలుగా మిగులుతున్నాయి. కష్టపడి డాక్టర్లుగా, ఇంజినీర్లుగా,ఉన్నతమైన స్థానాలలో నిలవాలను కుంటున్న యువత ఆశలపై ర్యాగింగ్ భూతం నీళ్లు చల్లుతోంది.కళాశాలల్లో ర్యాగింగ్ పేరిట జరుగుతున్న వేధింపులు ఆత్మహత్యలకు దారి తీస్తుండటం తీవ్ర కలకలం రేపుతోంది.ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సింగరేణి ఇన్స్ ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (సిమ్స్) మెడికల్ కళశాలలో చదువుతున్న జూనియర్ విద్యార్థులను సీనియర్ విద్యార్థులు వికృత చేష్టలతో నాన రకాలుగా ఇబ్బందులు పెట్టడం ఏంటని అసలు మెడికల్ కళాశాల చదువుతున్న విద్యర్థుల బాగోగుల గురించి,వాళ్ళ సమస్యలు గురించి ప్రిన్సిపాల్ ఏ రోజైనా తెల్సుకున్నరా అని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ప్రశ్నించారు. ప్రిన్సిపాల్ కి నిరంతరం ఏ ఉద్యోగాలు ఎలా అమ్ముకోవలి,తనకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఉద్యోగులను ఎలా తొలగించాలి,మెడిసిన్స్ ద్వారా ఎంత కమిషన్ తీసుకోవాలి,ఉద్యోగాల టెండర్లు ఏ కాంట్రాక్టర్లకు ఇవ్వాలి సొంత ప్రోయాజనల కోసం పాటు పడటం తప్ప మెడికల్ కళాశాల నిర్వహణను ఏవిధంగా చక్కదిద్దాలో ఆలోచన ఉండదని నిరంతరం ఆర్థిక వనరులు ఏ విధంగా వస్తాయో ఆలోచన తప్ప మరొకటి కాదని విమర్శించారు.కోటి ఆశలతో విద్యాలయాల్లో అడుగుపెడుతున్న విద్యార్థుల ప్రాణాలను బలిగొంటున్న ర్యాగింగ్‌ను అరికట్టాల్సిందేనని,ఇందుకు కేంద్ర స్థాయిలో సమగ్ర ర్యాగింగ్ వ్యతిరేక చట్టాన్ని రూపొందించాల్సిన అవసరముందని,రాఘవన్ కమిటీ గతంలో సిఫార్సు చేసిందిన్నారు.ర్యాగింగ్ సంబంధిత నేరాలను భారత శిక్షాస్మృతిలో చేర్చాలని సూచించిందన్నారు.ర్యాగింగ్ ను బెయిల్‌కు అనర్హమైన నేరంగాపరిగణించాలన్నారు కఠిన చర్యలుంటేనే సీనియర్ల ముసుగులో చెలరేగిపో తున్న వికృత నేరగాళ్లకు కళ్లెం వేసే అవకాశం ఉంటుందన్నారు.ఆయా మాధ్యమాలు,సినిమాల్లో ర్యాగింగ్ చేయడాన్ని చూపడం మానాల్సి ఉందని, సినిమాల ప్రభావం యువతపై అధికంగా ఉండటంతో చాలా మంది వాటిని అనుకరిస్తూ పెడదారి పడుతున్నారని ఆరోపించారు. ర్యాగింగ్ విషయంలో నేరుగా విద్యార్థులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని,యాంటీ ర్యాగింగ్ హెల్ప్ లైన్ నంబర్ కలశాల అవరణలో ప్రచారంలోఉంచాలని ,ప్రోహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్ 2011 ర్యాగింగ్ నేరమని స్పష్టం చేస్తోందని,53 చట్టంలోను సెక్షను 4 ప్రకారం ర్యాగింగ్ చేయాలనే ఉద్దేశ్యంతో కానీ లేదా ర్యాగింగ్ పాల్పడితే శిక్షార్హులని,దీంతో పాటు (ఐపీసీ) 294, 232,339,340,506 సెక్షన్ల ప్రకారం శిక్షార్హులని, అయితే ర్యాగింగ్ విషయంలో సీనియర్లకుబెనకకుండా ధైర్యంగా ముందడగు వేసే బాధ్యత మాత్రంవిద్యార్థుల దే అని అన్నారు.ర్యాగింగ్ పెనుబుతన్ని కూకటి వేళ్లతో పేకలించాలని ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన పెను ప్రమాదం అని పేర్కొన్నారు.విద్యార్థుల బంగారు భవిష్యత్ ర్యాగింగ్ ల పేరుతో నాశనం చేసుకోవద్దు అని సూచించారు.సిమ్స్ లో జరిగిన ర్యాగింగ్ కు ప్రిన్సిపల్ బాధ్యత వహించాలని వారిని వెంటనేబదిలి చేయాలని మద్దెల దినేష్ డిమాండ్ చేశారు.

# శ్రీ మాతంగి రాజ శ్యామల సహిత నాగ అమృత లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన

**నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవతామూర్తులను కోరుకున్న నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్**



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ ఫిబ్రవరి 14 అక్షరం న్యూస్/**
నర్సంపేట పట్టణంలోని శాంతినగర్లో రాజ శ్యామల ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ రాజ శ్యామల నాగమృత లింగేశ్వర స్వామి శివ పంచాయతన ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించడం జరిగింది.గత నాలుగు రోజులుగా మొదటిరోజు గణపతి పూజ, పుణ్యాహవాచనం, యాగశాల ప్రవేశం, అంకురారోపనం, రెండవ రోజు అగ్ని ప్రతిష్టాపన, మూల మంత్ర హెూమం ప్రతిష్టామూర్తుల కు పంచామృత అభిషేకాలు, స్థాపిత దేవత హెూమాలు, మూడవరోజు రాజశ్యామల దేవతా విశేష అర్చన శ్రీ చక్ర మహా పూజ రాజశ్యామల అమ్మవారి ఫల విశేషాలు అర్చనలు, నాలుగవ రోజు మూల మంత్ర హెూమం, రుద్రహెూమము, శ్రీ రాజమాత నవ వర్ణ హెూమము ఆదివాస హెూమము స్థాపిత దేవత హెూమాలు, రాజా శ్యామల హెూమం, మాతంగి హెూమం,నేడు ఐదవ రోజు అశ్విని నక్షత్ర యుక్త మేష లగ్నములో లలితా మాత ఆవిర్భవించిన రోజున శ్రీ రాజ శ్యామల సహిత నాగమృత లింగేశ్వర స్వామి వారి యంత్ర, విగ్రహ ప్రతిష్ట మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది హెూమం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగ రుత్వికుల వేదమంత్రోచ్ఛాల నడుమ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.దేవతమూర్తుల ప్రతిష్టాపన కార్యక్రమంలో భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున దేవతామూర్తులను దర్శించుకొన్న అనంతరం బ్రాహ్మణుల ఆశీర్వచనం అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని వెన్నంపల్లి వెంకట సత్యనారాయణ శర్మ, నిశాంతి శర్మ అవధాని, నారాయణ శర్మ ,రాజమండ్రి వాస్తవ్యులు నరేష్ శర్మ, మల్లికార్జున శర్మ , అయినవోలు కృష్ణమూర్తి,వేద బ్రాహ్మణులు నిర్వహించగా ఈ ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్, శ్రీరామల శంకరయ్య కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, రేమిడి శ్రీనివాస్ వేమిశెట్టి శ్రీనివాస్ దంపతులు భక్తులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం.





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 14/అక్షరం న్యూస్:**
గోదావరిఖనిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో బుధవారం సైబర్ క్రైమ్ డిఎస్పీ,డాబీడి.రాజేష్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ సీఐ కృష్ణ మూర్తి విద్యార్థులకు,సిబ్బందికి సైబర్ నేరాలు జరిగే విధానం, సైబర్ నేరాలకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరానికి గురి అయితే వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేయాలని లేదా cybercrime.gov.in లో పిర్యాదు చెయ్యాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థులు, సిబ్బంది,సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది,హెడ్ కానిస్టేబుల్ శంకర్,కానిస్టేబుల్ నిమ్మతి శ్రీనివాస్, యూ.కుమార్ పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం.శ్రీనివాసులు ఐపిఎస్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 14/అక్షరం న్యూస్:**
రామగుండం పోలీస్ కమిషనర్ గా బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎం.శ్రీనివాసులు ఐపీఎస్., (డిఐజి).ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ సుదీర్ కేకన్ ఐపిఎస్.,గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్, మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నర్సింహులు,ఏసీపీ వెంకటేశ్వర్లు సిఐలు,ఎస్ఐలు మర్యాదపూర్వకంగా సీపీ ని కలసి మొక్కలను అందజేశారు.ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ,ఏసీపీ లతో సమీక్ష నిర్వహించి రామగుండం పోలీస్ కమిషనరేట్ భౌగోళిక పరిస్థితులు ఏ తరహా నేరాలు ఎక్కువగా నమోదవుతున్నాయి తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు.



## గంగారం మండల ఎంపిడివో గా బి అప్పారావు



**మహబూబాబాద్ జిల్లా గంగారం ఫిబ్రవరి 14(అక్షరం న్యూస్)**
గంగారం మండల నూతన ఎం పిడివోగా బి అప్పారావు బుధవారం నియామకం అయ్యారు బ(ధాది కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం ఎం పిడివోగా విధులు నిర్వహిస్తున్నారు ఎలక్షన్ బదిలీపై గంగారం మండల ఎం పిడివోగా బి అప్పారావు భాద్యతలు చేపట్టనున్నారు గంగారం మండలం లో ఎం పిడివోగా విధులు నిర్వహించిన విఅపర్ణ రంగారెడ్డి జిల్లా కు బదిలీ అయ్యారు

## గాయత్రి విద్యానికేతన్ లోఘనంగా సామూహిక అక్షరాభ్యాసం




**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 14 అక్షరం న్యూస్**
వసంత పంచమిని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులకు వేదమంత్రాలతో అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినం అయిన ఈ వసంత పంచమి పర్వదినాన్ని ప్రతి ఒక విద్యార్థి యొక్క విద్యాభ్యాస తొలిమెట్టుగా భావించి ఈ రోజున పిల్లలకి పలక పైన అక్షరాలు దిద్దించి వారి విద్యకు శ్రీకారం చుట్టడం జరుగుతుంది అన్నారు. అక్షరం అంటే క్షయము లేనిది అనగా నాశనము లేనిది అని అర్థం. అందుకని ఇంత విశిష్టత కలిగిన అక్షరాలను ఈ పవిత్రమైన రోజున సరస్వతీ పూజ నిర్వహించి పలకపై అక్షరాలు దిద్దిస్తే వారికి మంచి జరుగుతుందనే విశ్వాసంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ వేడుకలో సరస్వతీ మాత వేషధారణలో విచ్చేసిన విద్యార్థిని అందరినీ ఆకర్షించింది. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ దంపతులు మరియు చిన్నారుల తల్లిదండ్రులు సరస్వతీ దేవి పూజలో పాల్గొని విద్యార్థులకు మంచి విద్యను, తెలివితేటలను ప్రసాదించాలని ఆ మాతను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, స్రవంతి, నవీన్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతుడు బుచ్చయ్య నేత్రాలు ఇద్దరి అందులకు తొలిచూపు వెలుగులు



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 14(అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని అబిడిపల్లె గ్రామానికి చెందిన నేత్ర దాత జింకిరి బుచ్చయ్యకు 11వ రోజు సందర్భంగా సదా ఆశయ ఫౌండేషన్ మండల అధ్యక్షులు డాక్టర్ వేణు ఆధ్వర్యంలో ఘనంగా సంస్మరణ సభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమానికి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర, అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు.నేత్ర దానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించేందుకు కృషిచేసిన నేత్రదాత భార్య లక్ష్మి, కుమారులు కోడండ్లు సదయ్య ప్రమీల, రవి స్వరూప,కూతురు అల్లుడు కోమల సదానందం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన అబ్బిడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ఒజ్జ. కోమలత శ్రీనివాస్ చేతుల మీదుగా నేత్రదాత కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేసి అభినందించారు సమాజహితాన్ని కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యుల కు ప్రతి ఒక్కరు రుణపడి ఉండాలని మాజీ సర్పంచ్ ఓజ్జా కోమలత శ్రీనివాస్ అన్నారు

## దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న ఎస్ఎస్ఓ రమణారెడ్డిని బదిలీ చేయాలి

**-బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్...**



**భద్రాద్రికొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ఫిబ్రవరి 14/అక్షరం న్యూస్ :**
కొత్తగూడెం ఏరియాలో దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ రమణారెడ్డిని వెంటనే బదిలీ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి సింగరేణి కాలరీస్ ప్రధాన కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఆస్తుల పరిరక్షణలో ఉత్పత్తి విభాగంలో పనిచేసే అధికారులను నియమించరాదనే నిబంధనలు ఉన్నప్పటికి యూనిఫామ్ లేని అధికారులను నియమించడం సరైంది కాదన్నారు. ఏరియా సెక్యూరిటి అధికారిగా కొనసాగుతున్న రమణారెడ్డి కాలపరిమితి అయిపోయిన వెంటనే బదిలీ చేయకపోవడం వల్ల ఇష్టారీతిన వ్యవహరిస్తున్నరనే ఆరోపణలున్నాయని అన్నారు. ఇదే విషయమై సెక్యూరిటి జీఎం, ఏరియా జీఎం లకు లిఖితపూర్వకంగా పిర్యాదులు చేసిన నేటికీ చర్యలు తీసుకోకపోవడం లోని ఆంతర్యమేంటని ప్రశ్నించారు. తక్షణమే సింగరేణి యాజమాన్యం స్పందించి సెక్యూరిటి అధికారిని బదిలీ చేయాలని లేనియెడల ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ నాగుల రవికుమార్,తాటిపాముల హరిక్రిష్ణ,సందెల సందీప్,జంగం జశ్వంత్,మాలోత్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన జి తిరుపతి



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 14(అక్షరం న్యూస్)**
వచ్చే పార్లమెంటు గ్రామ పంచాయతీ ఎన్నికల దృశ్య ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంపీడీవోలను బదిలీ చేసింది ఓదెల ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న జి సత్తయ్య ను సిరిసిల్లకు బదిలీ చేశారు జగిత్యాల ఎంపీడీవో గా పనిచేసిన జి తిరుపతిని ఓదెల మండలానికి బదిలీ చేశారు ఈ సందర్భంగా బుధవారం ఓదెల మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఎంపీడీవో జీ తిరుపతికి ఎంపీపీ కూనారపు రేణుకా దేవి మరియు ఎం పి ఓ ఎండి వాజిద్ సూపర్డెంట్ శ్రీధర్ నూతనంగా వచ్చిన ఎంపీడీవో జీ తిరుపతికి స్వాగతం పలికి పూల బొకే అందించి శాలువాతో సన్మానం చేశారు అదేవిధంగా పంచాయతీ కార్యదర్శుల యూనియన్ నూతన ఎంపీడీవో కు పూల బొకే ఇచ్చి శాలువతో సన్మానం చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో జీ తిరుపతి మాట్లాడుతూ మండలంలోనూ ప్రతి అధికారికి ప్రత్యేక ధన్యవాదాలు విధినిర్వహణలో తప్పకుండా అందరికీ సహకారం అందిస్తూ మండలంలో ఉన్న అన్ని గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రతి ఒక్కరికి సహకరిస్తానని ఉద్యోగరీత్యా అధికారిగా స్నేహానికి మంచి మిత్రునిగా ఉంటానని తప్పకుండా మండల ప్రజలు నాయకులు అధికారులు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనారపు రేణుక దేవి ఎంపీఓ ఎండి వాజిద్ సూపరిండెంట్ శ్రీధర్ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు జూనియర్ అసిస్టెంట్ సతీష్ టైపిస్టు హరిప్రసాద్ ఏపీవో ఈసీ శ్వేత ఎలక్ట్రిసిటీ ఏఈ రాజమల్లు ఎంపీటీసీ బోడకుంట లక్ష్మి చిన్నస్వామి పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు కిరణ్ కుమార్ మరియు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తొ పాటు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు


## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**జఫర్ గడ్, ఫిబ్రవరి14, అక్షరంన్యూస్ :**
ఈనెల 16న దేశంలో ఉన్న రైతు,వ్యవసాయ అనుబంధ కార్మికుల, వివిధ రంగాల కార్మికుల హక్కులు, సంక్షేమం తదితర సమస్యల సాధన కోసం దేశ వ్యాప్తంగా సంపూర్ణంగా జరిగే గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని గోడ పత్రికాలను విడుదల చేయడం జరిగిందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జువారి రమేష్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రోజురోజుకీ కార్పొరేట్, మతతత్వ విధానాలను అనుసరించడం వల్ల సామాన్య ప్రజలు బతికే పరిస్థితి లేదన్నారు.పారిశ్రామిక ఫ్యాక్టరీలు అన్ని లూటిగా అంబాని, అదానిలకు అమ్ముతూ, ప్రజల్లో కులాలతోటి మతాలతోటి చిచ్చు పెడుతున్న మోడీ ప్రభుత్వం దేవుళ్ళ పేరుతో, కులాల పేరుతో ప్రజలను విడదీసి రెచ్చగొట్టి పాలన చేస్తున్న కేంద్ర ప్రభుత్వంను భారతదేశం నుండి తరిమి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికులు సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాదు 39 కార్మికుల చట్టాలు, హక్కులు ఉంటే వాటిని రద్దుచేసి నాలుగు కోడ్లుగా మార్చి కార్మికులను యాజమాన్యానికి బానిసత్వంగా పనిచేయాలనే విధానాన్ని తీసుకొస్తున్న మోడీ ప్రభుత్వం అన్నారు.8 గంటల పని దినాన్ని 12 గంటలకు మారుస్తున్న కేంద్ర ప్రభుత్వం అలాంటి ప్రమాదాలు ప్రజలపైన పడుతున్నందుకు
ఈ బంద్ ప్రతి ఒక్కరు రైతులు, వ్యవసాయ కార్మికులు, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న హమాలీ, అంగనవాడి, ఆశా వర్కర్లు, మిడ్డి మిల్స్ వర్కర్లు ఇలా అనేక రంగాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు, హమాలీలు ఇతర రంగాలలో పనిచేస్తున్న వారందరూ కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రజలపైన ఉంది. రైతుల పంటలకు గిట్టుబాటు రేటు లేదు, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం 600 రూపాయలు రోజు వారికూలి ఇచ్చే పరిస్థితి లేదు, కార్మికులకి వేతనాలు పెంచకపోగా వాళ్ళ హక్కులని అరిస్తున్న మోడీ సర్కార్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండీ యాకుబ్ పాషా రైతు సంఘం అధ్యక్షుడు సీపీఎం మండల నాయకులు కటా సుధాకర్ మంద.బుచ్చయ్య రడపక సత్తయ్య,అన్నెపు అజయ్, శేఖర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్చ్ 31 వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్**



**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -14 అక్షరం న్యూస్**
2023-24 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల దరఖాస్తు గడువు మార్చ్ 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సి, ఎస్టీ ,బీసీ, ఈబీసీ, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ విద్యార్థిని, విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకార వేతనాలను https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ ఆ ప్రకటనలో కోరారు.

# ఒబెసిటీ'కి ప్యాకేజ్డ్ ఫుడ్డే కారణం

### ఎన్ఐఎన్ అధ్యయనంలో వెల్లడి



**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (అక్షరం న్యూస్)**
ప్యాకేజ్డ్ ఫుడ్ శరీరంలో కొవ్వును పెంచుతుందని, పట్టణవాసుల్లో ఒబెసిటీ (స్థూలకాయం) సమస్యలు పెరగడానికి ఇదే ప్రధాన కారణమని జాతీయ పోషకాహార సంస్థ తేల్చింది. రోజుకు సగటున దాదాపు 100 గ్రాముల ప్యాకేజ్డ్ ఫుడ్ మన ఆహారంలో భాగంగా మారుతున్నట్టు గుర్తించింది. అధిక క్యాలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవడం, వ్యాయామం చేయకపోవడం వల్ల చాలా మంది అధిక బరువు, స్థూలకాయం లాంటి సమస్యల బారినపడుతున్నట్టు ఎన్ఐఎన్ పరిశోధకులు తమ అధ్యయన పత్రంలో స్పష్టం చేశారు. చాక్లెట్లు, అధిక చక్కెర కలిగిన ఆహార పదార్థాలు, బేవరేజెస్, స్వీట్ బిస్కెట్ల లాంటి 100 గ్రాముల ప్యాకేజ్డ్ ఫుడ్‌తో ఏకంగా 500 కేలరీల శక్తి లభిస్తుందని, ఈ లెక్కన నెలలో మనం కనీసం కిలో బరువు పెరుగుతామని వివరించారు. దీనివల్ల నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్, డయాబెటిస్, హైపర్ టెన్షన్, హార్ట్ ఎటాక్, స్ట్రోక్స్ లాంటి సమస్యలు అధిక మవుతాయని హెచ్చరించారు. అంతర్జాతీయ సగటుతో పోల్చితే మన దేశంలో అర్థాయుష్షుతో మరణిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నదని, ప్రతి ముగ్గురిలో ఒకరు నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధితో బాధపడుతున్నారని పేర్కొన్నారు.

# మేడారానికి రక్షాతోరణం

### ఘనంగా మండమెలిగే పండుగ.. నేటి నుంచి మరింత పెరగనున్న భక్తుల రద్దీ

### 21 నుంచి నాలుగు రోజుల పాటు మహాజాతర



ములుగు/మేడారం, ఫిబ్రవరి 14: మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో మరో ప్రధాన ఘట్టానికి అంకురార్పణ జరిగింది. మండమెలిగే పండుగ బుధవారం ఘనంగా జరిగింది. మండమెలిగే పండుగలో భాగంగా వనదేవతల వడ్డెలు (పూజారులు) మేడారం గ్రామానికి రక్షా తోరణాలు కట్టారు. మేడారంలోని సమ్మక్క, కన్నెపల్లిలోని సారలమ్మ, ఏటూరునాగారం మండలంలోని గోవిందరాజులు, కొత్తగూడ మండలం పూనుగొండ్లలోని పగిడిద్దరాజు పూజామందిరాల్లో ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో ఈ వేడుకలను నిర్వహించారు. సమ్మక్క, కన్నెపల్లిలోని సారలమ్మ దేవాలయాలను పూజారులు, కుటుంబ సభ్యులు శుద్ధిచేసి అలుకుపూతలు, మామిడి తోరణాలతో అలంకరించారు. డోలు వాయిద్యాలతో గ్రామ, పొలిమేర దేవతల వద్దకు చేరుకుని జలాభిషేకాలు చేసి నూతన వస్త్రాలు సమర్పించారు. ఊరికి ఇరువైపులా రక్షా తోరణాలు కట్టారు. మామిడాకులు, నల్లకోడి, ఆనపకాయలు కట్టి ద్వారస్తంభాలు ఏర్పాటు చేశారు. దుష్టశక్తులు పొలిమేర దాటి లోపలికి ప్రవేశించకుండా కల్లు, మద్యం ఆరబోశారు. వనదేవతల గద్దెల వద్ద ప్రధాన పూజారులు జాగరణ చేశారు. 10 గంటల తర్వాత దర్శనాలను నిలిపేసి.. దేవతలకు యాటపోతులను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇక, సరిగ్గా వారం రోజులకు ఈనెల 21న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెకు చేరుకోవడంతో మహాజాతర ప్రారంభమవుతుంది. 22న సమ్మక్క గద్దెకు రావడంతో మహాఘట్టం ఆవిష్కృతమవుతుంది. 23న మొక్కుల సమర్పణ, 24న దేవతలను వనప్రవేశం చేయించడంతో జాతర ముగుస్తుంది. నేటి నుంచి భక్తుల రద్దీ పెరగనుంది. బుధవారం 3 లక్షల మంది దేవతలను దర్శించుకున్నట్టు అధికారులు అంచనా వేశారు.

**నేడు ఉత్సవ కమిటీ ప్రమాణం**
మేడారం జాతర నిర్వహణ కోసం దేవాదాయ శాఖ 14 మంది సభ్యులతో తాత్కాలిక ఉత్సవ కమిటీని ఇటీవల ప్రకటించింది. గురువారం వారు ప్రమాణ స్వీకారం చేయనున్నారు

# నీటి పారుదల శాఖపై పక్కాగా శ్వేతపత్రం

### ముసాయిదా ప్రతుల్లో మార్పులు చేస్తున్న ప్రభుత్వం
### బడ్జెట్‌పై చర్చ తర్వాత సభలో శ్వేతపత్రం?

హైదరాబాద్, ఫిబ్రవరి 14: లోపాలకు ఎంతమాత్రం తావివ్వకుండా పకడ్బందీగా నీటిపారుదల శాఖపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈనేపథ్యంలో సంబంధిత శ్వేతపత్రం ముసాయిదా ప్రతుల్లో ప్రతిరోజూ మార్పులు చేస్తోంది. బుధవారం కూడా నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా శ్వేతపత్రంలో పలు మార్పులు, చేర్పులు చేయించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలన్నీ వెలుగుచూసేలా శ్వేతపత్రం ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో 2014 నుంచి 2023దాకా చేపట్టిన ప్రాజెక్టులన్నింటినీ ప్రధానంగా శ్వేతపత్రంలో పేర్కొననున్నారు. ప్రాజెక్టుల వారీగా వ్యయం, కొత్త ఆయకట్టు వంటి అంశాలే ప్రముఖంగా శ్వేతపత్రంలో ఉండనున్నాయి. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మధ్యంతర నివేదిక, మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో చోటుచేసుకున్న వైఫల్యాలు ఇందులో పొందుపరచనున్నారు. దేశవ్యాప్తంగా బ్యారేజీల సామర్థ్యం, ఆయా బ్యారేజీల కింద సాగు విస్తీర్ణంపాటు మేడిగడ్డ వైఫల్యానికి కారణమైన నీటి నిల్వ సామర్థ్యం ప్రధానంగా ప్రస్తావించనున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎసఏ) నివేదిక సారాంశం కూడా శ్వేతపత్రంలో ఉండనుంది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ఉంటే కలిగే ప్రయోజనాలు, రీఇంజనీరింగ్‌తో తెరమీదికి తెచ్చి చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కలిగిన నష్టం శ్వేతపత్రంలో ఉండనుంది. గత పదేళ్లలో ప్రాజెక్టుల నిర్మాణ ం ఏ ప్రయోజనాల కోసం చేపట్టారో ప్రభుత్వం స్పష్టం చేయనుంది. కాగా శ్వేతపత్రం ఏ రోజు విడుదల చేయాలనే దానిపై స్పష్టత రాలేదు. బుధవారం శాసనసభలో శ్వేతపత్రం పెట్టనున్నట్లు మేడిగడ్డ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. అయితే ఈ రోజు బడ్జెట్‌పై చర్చకే సభ పరిమితమైంది. ఏ రోజు శ్వేతపత్రం పెట్టాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మరికొన్ని రోజులు సభ సాగే అవకాశం ఉండటంతో బడ్జెట్‌పై చర్చ అనంతరమే శ్వేతపత్రం సభలో పెట్టే అవకాశాలున్నాయని తెలుస్తోంది.

# బరాజ్‌లలో లోపాలపై ఎన్‌డీఎస్ఏ విచారణ

### నీటి పారుదల ప్రాజెక్టులపై త్వరలో శ్వేతపత్రం
### చిట్‌చాట్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి



హైదరాబాద్, ఫిబ్రవరి 14 మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బరాజ్‌లలోని లోపాలపై విచారణ జరపాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ)ను కోరుతామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వడానికి ఎన్‌డీఎస్‌ఏనే అత్యుత్తమైనదిగా భావిస్తున్నామని చెప్పారు. అసెంబ్లీలో బుధవారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిచ్చాపాటి మాట్లాడారు.
మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటుపై ప్రప్రథమంగా పోలీసు స్టేషన్‌లో అధికారులు చేసిన ఫిర్యాదు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన నివేదికలను కూడా పరిగణనలోకి తీసుకొని విచారణ జరపాలని ఎన్‌డీఎస్‌ఏను కోరుతామని చెప్పారు. మేడిగడ్డ పరిస్థితి ఏమిటన్నది చెప్పడానికి తామేమీ ఇంజినీరింగ్ నిపుణులం కాదని అన్నారు. పాలమూర్-రంగారెడ్డి ప్రాజెక్టుపై ఏమీ లేకుండానే రూ.25 వేల కోట్లు ఖర్చు పెట్టిందని ఆరోపించారు. మేడిగడ్డ ప్రాజెక్టుతో పాటు ఇతర నీటిపారుదల ప్రాజెక్టులపై సభలో శ్వేతపత్రం విడుదల చేస్తామని, అది ఎప్పుడు అనేది ఇంకా ఖరారు కాలేదని అన్నారు.

# కాంగ్రెస్ 2 లక్షల రుణమాఫీ చేసిందా?

### ఎన్నికల్లో హామీలు.. కోడ్‌తో కాలయాపన
### మళ్లీ ఎన్నికలు వస్తేనే గ్రామాలకు కాంగ్రెసోళ్లు
### ఎంపీ బండి ధ్వజం



గంభీరావుపేట, ఫిబ్రవరి 14: 'ఎన్నికలు రాగానే కాంగ్రెసోళ్లు గ్రామాలకు వచ్చి హామీలు ఇస్తరు.. అమలు చేయాలని అడిగితే కాలయాపన చేస్తున్నరు.. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీపై ఊసెత్తరు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ పేరిట మిగతా గ్యారంటీ పథకాలకు మంగళం పాడుతరు' అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ ధ్వజమెత్తారు. ఆయన చేపట్టిన ప్రజాహిత యాత్ర బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు లింగన్నపేట, కొత్తపల్లి గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. ఎన్నికలు వస్తేనే కాంగ్రెసోళ్లు గ్రామాలకు వస్తారని, గ్యారంటీ పథకాల పేరిట హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తారని మండిపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల హామీలో భాగంగా డిసెంబర్ 9న ఇస్తానన్న రూ.2 లక్షల రుణమాఫీ ఏమైంది? మహిళలకు రూ.2500 ఖాతాలో వేశారా? ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. ఈ యాత్రలో బీజేపీ నాయకులు రాణిరుద్రమ, రెడ్డబోయిన గోపి, ఎర్రం మహేశ్, గంట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై ఉక్కుపాదం

### మహిళా సంరక్షణ ప్రత్యేక చర్యలు



మల్కాజ్గిరి : రాచకొండ కమిషనరేట్ నూతన కమిషనర్ గా నియమితులైన తరుణ్ జోషి ఈ రోజు సిపి ఆఫీస్ నేరేడుమెట్లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాచకొండలో పని చేస్తున్న డీసీపీ, ఏసీపీ మరియు ఇతర అధికారులతో సమావేశమయ్యారు. కమిషనర్ మాట్లాడుతూ.. రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు రాకుండా మరియు ప్రాణాపాయం కలిగించే తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరిత గతిన నేరనిరూపణకు కృషి చేస్తామని పేర్కొన్నారు

సివిల్, ఏఆర్, బెటాలియన్, ట్రాఫిక్ వంటి అన్ని విభాగాలను సమన్వయంతో పని చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

డ్రగ్స్ సరఫరా , వినియోగం మీద ఉక్కుపాదం మోపుతామని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

గతంలో రాచకొండ అదనపు కమిషనర్ గా పని చేసిన అనుభవంతో రాచకొండ పరిధిలోని అన్ని ప్రాంతాల మీద సంపూర్ణ అవగాహన ఉందని, మూడు కమిషనరేట్లతో సమన్వయంతో కలిసి పనిచేస్తామని, ప్రజలకు ఎల్లవేళలా సేవలందిస్తామని, ప్రజా సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తామని పేర్కొన్నారు. నేరాలను అరికట్టడంలో అందరితో కలిసికట్టుగా పనిచేస్తామని, పోలీస్ సిబ్బంది సంక్షేమంపై కూడా దృష్టి సారిస్తామని ప్రత్యేకంగా పేర్కొన్నారు

. ప్రజలు నేర భయం లేకుండా ఉండాలంటే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి నేరాలను అదుపు చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డీసీపీ యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డీసీపీ మల్కాజిగిరి పద్మజ ఐపీఎస్, డీసీపీ ఎల్ బి నగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ ఎస్బి కరుణాకర్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ ఎస్ఓటీ మురళీధర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పది మంది అడిషనల్ ఎస్పీలకు స్థానచలనం




తెలంగాణలో పది మంది అడిషనల్ ఎస్పీలకు స్థానచలనం కలిందింది. పది మంది అధికారులను బదిలీ చేస్తూ ప్రిన్సిపల్ సెక్రెటరీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు.
కమాండ్ కంట్రోల్ సెంటర్ అడిషనల్ డీసీపీగా ఎన్ఎస్ మోహన్‌రాజా, రామగుండం అడిషనల్ డీసీపీ (ఆపరేషన్స్)గా వీ శ్యామ్‌బాబు, సౌత్‌జోన్ అడిషనల్ డీసీపీగా టీ స్వామి, ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పీగా ముత్యంరెడ్డి, జెన్‌కో అడిషనల్ ఎస్పీగా డీ ప్రతాప్, తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ అడిషనల్ ఎస్పీగా ఆర్ సుదర్శన్‌ను నియమించారు. అక్టోపస్ అడిషనల్ ఎస్పీగా కే గంగారెడ్డి, హైదరాబాద్ సిటీ-1 అడిషనల్ డీఎస్పీగా ఎస్ రంగారావు, భూపాలపల్లి అడిషనల్ డీసీపీగా నరేశ్‌కుమార్, అక్టోపస్ అడిషనల్ ఎస్పీ హనుమంతరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# నాలుగు రోజుల్లో పెళ్లి.. విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



కడెం, ఫిబ్రవరి 14 (ప్రభ న్యూస్): నిర్మల్ జిల్లా కడెం చిన్న బెల్లాల్ లో పెండ్లి వరుడు కరెంట్ షాక్ తగిలి మృతిచెందడంతో పెళ్లింట విషాదం చోటుచేసుకుంది. ఈనెల 18తేదీన ఆదివారం పెళ్లి కావలసిన పెళ్లి కొడుకు విద్యుత్ షాక్ తో మృతిచెందడంతో ఒక్కసారిగా వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి..

వివరాల్లోకి వెళితే.. బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కడెం మండలం చిన్న బెల్లాల్ గ్రామానికి చెందిన నీరాల వినోద్ (25) అనే యువకుడు తన ఇంట్లో బాత్ రూమ్ లో స్నానం చేస్తుండగా వాటర్ హీటర్ తో విద్యుత్ షాక్ కు గురికాగా.. గమనించిన కుటుంబీకులు వినోద్ ను వెంటనే ఖానాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా.. వినోద్ మార్గంమధ్యలో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వచ్చే ఆదివారం వినోద్ వివాహం ఉండగా పెళ్ళికొడుకు కాకముందే ఇలా వినోద్ మృతి చెందడంతో వారి కుటుంబంలో ఒక్కసారిగా కన్నీరు మున్నీరయ్యారు. కడెం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఇదేనా ప్రజాపాలన..?

### సీఎం రేవంత్‌ను నిలదీసిన మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్ : ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇదేనా ప్రజాపాలన..? అని నిలదీశారు. అసెంబ్లీ ఆవరణలో మీడియా పాయింట్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు, మార్షల్స్ కలిసి అడ్డుకున్న విషయం తెలిసిందేఈ నేపథ్యంలో ప్రభుత్వంపై హరీశ్‌రావు మండిపడ్డారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడటానికి వెళుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యమా? అని ప్రశ్నించారు. అసెంబ్లీ నడుస్తుండగా మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు మాట్లాడకూడదనే నిబంధన లేనేలేదని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల గొంతు అణిచివేసేందుకు అధికార పక్షం చేస్తున్న కుట్ర ఇది అని పేర్కొన్నారు. అసెంబ్లీ లోపల మాట్లాడటానికి అవకాశం ఇవ్వరు.. అసెంబ్లీ బయట కూడా మీడియాతో మాట్లాడేందుకు అనుమతి ఇవ్వరు అని మండిపడ్డారు. ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం.. కంచెల రాజ్యం, పోలీస్ రాజ్యం.. అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నినదించారు.

# ఎంపీగా మరోసారి అవకాశం ఇవ్వండి.. ధర్మపురి అరవింద్

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడుగా మరోసారి అవకాశం కల్పించాలని, 5సంవత్సరాలు అవినీతి లేకుండా పరిపాలన చేసానని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఆయన బుధవారం వసంత పంచమి సందర్భంగా పార్లమెంట్ స్థాయి బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ఆర్మూర్ పట్టణంలో ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. మోడీ చరిష్మాతో మరోసారి కేంద్రంలో అధికారంలోకి రాబోతున్నామన్నారు. 2019 ఎన్నికల్లో చెప్పినట్లు పసుపు రైతులకు పసుపు బోర్డు తెచ్చామని దాంతో పసుపుకు మద్దతు ధర పెరిగిందన్నారు. పార్లమెంట్ పరిధిలోని ఆర్వోబి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. జిల్లా కేంద్రంలోని మాదవ్ నగర్ రైల్వే బ్రిడ్జి కోసం 35 సంవత్సరాలుగా ప్రజలు పోరాడారని, అది గమనించి నా హయాంలో రైల్వే మంత్రితో మాట్లాడి రైల్వే బ్రిడ్జి పనులు ప్రారంభించామని, ఈ సంవత్సరంలో ప్రారంభించుకోబోతున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. మరోసారి ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నార్సింగి ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన రమణా గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 14/ అక్షరం న్యూస్ : నార్సింగి ఏసీపీగా రమణా గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లా అండ్ ఆర్డర్ ను అదుపులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటామన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా వచ్చి తనను కలవాలని, శాంతి భద్రతల విషయంలో ప్రజలు ప్రజా ప్రతినిధులు పోలీసులకు పూర్తిగా సహకరించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ తో సేవలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## పివికె 5 అండర్ గ్రౌండ్ మైన్ ను సందర్శించిన ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్

### పీవీకే 5గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఘని మేనేజర్ తో సమావేశం



భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ ఫిబ్రవరి.14/అక్షరం న్యూస్బీ పీవీకే5 ఘని లో మ్యాన్ రైడింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల కార్మికులు నడక భారాన్ని ఎదుర్కొంటున్నారని ఐఎన్టీయుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ అన్నారు. బుధవారం పీవీకే 5 ఘని ని సందర్శించిన రజాక్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఘని మేనేజర్ ను కలిసి సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాన్ రైడింగ్ పనులను పూర్తి చేయడానికి అవసమైన మ్యాన్ పవర్ డ్యూటీలకు రాకపోవడం వల్ల మూడు షిఫ్ట్ లలో పనులను పెట్టలేక పోచున్నామని గనిమేనేజర్ తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని, వారు సమస్యను అర్థం చేసుకొని పీవీకే 5ఘని కి ఇతర ఏరేయాల నుండి వంద మంది జనరల్ మజ్దూర్లను పంపిస్తామని ,ఆసక్తి గల కార్మికుల నుండి అప్లికేషన్ లను స్వీకరించడం జరిగినది. కనుక ఐఎన్టీయుసి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ , డైరెక్టర్లతో మాట్లాడటం జరిగింది, దానికనుగుణంగా మ్యాన్ పవర్ ను పీవీకే 5మైన్ కు పంపడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని, తద్వారా పీవీకే 5మైన్ లో మ్యాన్ రైడింగ్ పూర్తి చేయడానికి కృషి చేస్తామని అన్నారరన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీ యు సి నాయకులు చిలక రాజయ్య, బోరింగ్ శంకర్, అండర్ మేనేజర్ పంకజ్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో ముఖ్యం

### మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడం రమేష్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 14/ అక్షరం న్యూస్ : చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడం రమేష్ అన్నారు. మైలార్దేవ్పల్లి డివిజన్ మార్కెండేయనగర్ పిల్లలకు విటమిన్%--%ఎ 1డ్రాప్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలకు, మానసిక ఉల్లాసానికి విటమిన్%--%1 డ్రాప్స్ ఉపయోగపడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఉచితంగా అందజేస్తుందన్నారు. దీనిని తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీవో ఎస్.కె.గౌరీ, ఏఎన్ఎం ప్రేమాదేవి, ఆశావర్కర్లు , సునీత, లక్ష్మి, రేణుక, మణెమ్మ, శ్రీలత తదితరులున్నారు.

## సివిల్స్ నోటిఫికేషన్ విడుదల యాకూబ్ పాషా



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఫిబ్రవరి.14/అక్షరం న్యూస్ అఖిల భారత సేవలో భాగంగా 1056 ఉద్యోగాల భర్తీకి సివిల్ సర్వీస్ పరీక్ష కు యూపీఎస్సి -2024 నోటిఫికేషన్ విడుదల చేయటం జరిగిందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అద్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిలిమినరీ పరీక్ష మే 26, మెయిన్స్ అక్టోబర్ 19న జరగనుందని, ఆసక్తి గల వారు మార్చి 5 లోపు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## రామలింగేశ్వర ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫి బ్రవరి14/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

అయిజ మున్సిపాలిటీలో భ్రమరాంబిక గుంత రామలింగేశ్వర ఆలయంలో వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవములు బుధవారం ఉదయం వేద పండితుల మంత్రచారణల నడుమ భ్రమరాంబిక, గణపతి, నంది, సత్యనారాయణ స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, రాఘవేంద్ర స్వామి, ఆంజనేయస్వామి విగ్రహాలను ప్రతిష్టించారు. అనంతరం భక్తుల శివనామ స్మరణల మధ్య ధ్వజస్తంభ ప్రతిష్టాపన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిచే ఎస్సేనుషియా సెలూన్ లాంజ్ ప్రారంభం







రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 14/ అక్షరం న్యూస్ : ప్రజలకు సరికొత్త అనుభూతిని అందించేందుకు విలాసవంతమైన సెలూన్ అత్తాపూర్ లో ఎంట్రీ ఇచ్చేసిందని టెలివిజన్ ప్రొడ్యూసర్ కౌన్సిల్ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ షరీఫ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందం, వ్యక్తి గత సంరక్షణలో సాటిలేని అనుభవముకోసం అంతర్జాతీయ బ్రాండ్ లను అత్తాపూర్ కు తీసుకువచ్చిందని అన్నారు.వీరి వద్ద ప్రత్యేకమైన కేశ సౌందర్యం, మొదలుకుని ఆకర్షణీయమైన చర్మ ఆరోగ్య పునరుజ్జీవన విధానాలు, సంపూర్ణమైన మేకప్ సేవల వరకు అన్నీ ఒకేచోట లభిస్తున్నాయని వీరి వద్ద గల అత్యాధునిక పరికరాలు మరియు సౌకర్యాలు అంతర్జాతీయ స్త్రీ,పురుష కేశసేవలు ప్రమాణాలతో కూడుకుని ఉన్నాయని చెప్పారు .ఇక్కడ జుట్టు కత్తిరింపులు, స్టైలింగ్, కలరింగ్, ఫేసియల్, చేతుల అందాన్ని తీర్చిదిద్దే పద్ధతి, పాదాలను అందంగా తీర్చిదిద్దడం, చర్మ సంరక్షణవంటి సేవలను స్త్రీ పురుషులకు ఎస్సెసెంషియా అందిస్తోందని చెప్పారు.

అంతర్జాతీయ బ్రాండ్లతో అందం, వ్యక్తిగత సౌందర్యం, కేశ సంరక్షణలో సేవలు అందించేందుకు ఎస్సెనుషీయా సెలూన్ లాంజ్ అత్తపూర్లో ఈ నెల 16వ తేదీన చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ప్రారంభించనున్నారని ఆయన చెప్పారు. ఇక్కడ హెయిర్ కటింగ్, స్టైలింగ్, కలరింగ్, ఫేషియల్, చేతులను, పాదాలను అందంగా తీర్చిదిద్దే పద్ధతి, స్కిన్ కేర్ ఇలాంటి సర్వీసులు స్త్రీ, పురుషులకు అందిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నటి సునీత, సోహెల్, ఎస్సెనుషీయా సెలూన్ మేనేజింగ్ డైరెక్టర్ స్వాతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంట్ ను అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుంది

### వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్. పేరామాండ్ల రామకృష్ణ



హన్మకొండ జిల్లా /ఆత్మకూరు మండలం /గుండెప్పాడు /అక్షరం న్యూస్ :పరకాల నియోజకవర్గం గుండెప్పాడు లో ఎంపి ఆస్పిరంట్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించి రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించారని రామకృష్ణ అన్నాడు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని తద్వారా పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలు మొదలవుతాయని ముఖ్యంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గనికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా వరంగల్ కి ఎయిర్పోర్ట్ అదేవిధంగా కొన్ని అభివృద్ధి పనులు పూర్తవుతాయని కాబట్టి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిలో ముందుకు వెళ్లేలా ఎంపీ అభ్యర్థిని గెలిపించి మరోసారి కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని డాక్టర్ పెరుమళ్ళ రామకృష్ణ అన్నారు.

## అక్రిడెషన్ లేని విలేకరులకు హెల్త్ కార్డులు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక

### జర్నలిస్ట్ సదానందంకు అండగా నిలిచిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.14/ అక్షరం న్యూస్ బీ కొత్తగూడెం సీనియర్ జర్నలిస్ట్ కరాటే సదానందం గత కొంతకాలంగా డిస్క్ సంబంధిత నొప్పితో ఇబ్బంది పడుతూ చికిత్స తీసుకుంటున్నారు. మీడియా మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మానవతా దృక్పథంతో స్పందించి సదానందం ఆరోగ్య పరిస్థితి వాకబు చేసి నెల రోజులకు సంబంధించిన మందులతో పాటుగా పౌష్టికాహారం కోసం డ్రై ఫ్రూట్స్ అందించారు. అనునిత్యం ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే పాత్రికేయ మిత్రులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అక్రిడెషన్ లేని విలేకరులకు కూడ హెల్త్ కార్డులు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక చేసిందని అతి త్వరలో సీఎం రేవంత్ రెడ్డి సారద్యంలో దీన్ని అమలు చేయనున్నారని, విలేకరులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు బొల్లం ఉదయ్ కుమార్, నాగరాజు యాదవ్, సాయి ముఖేష్, సీనియర్ పాత్రికేయులు సీమకుర్తి రామకృష్ణ, సైదులు, కాకటి బాబు, పొన్నం ఉపేందర్ నాయడు, కరాటే మాస్టర్ ఈ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీ కమీషనర్ టి.ప్రవీణ్కుమార్ రెడ్డిని సన్మానించిన కౌన్సిలర్ శివారెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 14/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ నూతన కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన టి.ప్రవీణ్కుమార్రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్లు గంగిడి శివారెడ్డి, పత్తి ప్రవీణ్ల ఆధ్వర్యంలో కమీషనర్ను కలిసి పూల బోకే అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ టి.ప్రవీణ్ కుమార్రెడ్డి మాట్లాడుతూ

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సిబ్బంది సహకరించాలని ఆమె కోరారు. కోఆప్షన్ సభ్యులు మహ్మద్ భాయ్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ నూతన కమిషనర్కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు అర్జున్




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 14/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ నూతన కమిషనర్ ప్రదీప్ కుమార్ కు ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అర్జున్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను నూతన కమిషనర్ పరిష్కరించడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు కమిషనర్ సైతం సానుకూలంగా ఉన్నట్లు వివరించారు. మణికొండ మున్సిపల్ అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కమిషనర్ ను కోరినట్లు తెలిపారు.

## బీజేఎంసీలో సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరిన ఎన్.హరీష్గౌడ్, రాంప్రసాద్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 14/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. బీజేఎంసీలో నెలకొన్న సమస్యలపై నాయకులు నల్లగొప్పుల హరీష్ గౌడ్, రాంప్రసాద్ లు మర్యాదపూర్వకంగా కలిసి కార్పొరేటర్లు అందుబాటులో లేని కారణంగా బీజేఎంసీలో ఉన్న సమస్యల గురించి తెలియజేశారు. ప్రధానంగా నీటి సమస్య గురించి ప్రస్తావించారు. త్వరితగతిన బ్రిడ్జి పనులు పూర్తి చేసి ఇంటర్ లింక్ వాటర్ కనెక్షన్ పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. పీ అండ్ టీ కాలనీలో త్వరలోనే రిజర్వాయర్ నిర్మాణం పనులు మొదలు పెడతామని హామీ ఇచ్చారని తెలిపారు. ల అండ్ ఆర్డర్ సమస్యల దృష్ట్యా ప్రత్యేక చొరవ తీసుకోమని ఎమ్మెల్యేకు విన్నవించారు.

## మణికొండ మున్సిపల్ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన డి.ప్రదీప్కుమార్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 14/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపల్ నూతన కమిషనర్ గా డి.ప్రదీప్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డి.ప్రదీప్కుమార్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమకు తెలియజేయాలని, అందరి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ డీఈ దివ్య జ్యోతి, మేనేజర్ బీఎన్కే రమేష్, ఏఈ సాయి మౌనిక, జేఏఓ వీర స్వామి పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు...ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఫిబ్రవరి 14/ అక్షరం న్యూస్ : మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నియమాలు పాటించకుండా ప్రమాదాలకు కారణమైతే కఠిన చర్యలు ఉంటాయని భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ హెచ్చరించారు. ఇటీవల కాలం లో మద్యం సేవించి వాహనాలు నడిపి పోలీసులకు పట్టుబడి,ట్రాఫిక్ నియమాలు పాటించని వాహనాదారులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో బుధవారం భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే వాహన యజమానుల పై కేసులు నమోదు చేస్తామన్నారు. రిజిస్ట్రేషన్ నెంబర్ లేకుండా వాహనం నడిపినా, నంబర్ ప్లేట్ తొలగించినా ఇకపై కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని, మృతుడిపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలన్నారు. భద్రాచలం పట్టణం లో మైనర్ల డ్రైవింగ్‌పై నిఘా తీవ్రతరం చేశామని, వాహన యజమానులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే యజమానుల పై కేసు నమోదు చేస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారీతన వాహన నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేయడం కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలానా నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నెంబర్‌తో పాటు తప్పుడు నంబర్లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారని, అయా నెంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు, డిజైన్లు, పదాలు, అక్షరాలు గుర్తించలేనంతగా ఉంటున్నట్లు గుర్తించామన్నారు. కొందరు కావాలనే వాటిని తొలగించడం, నంబర్ ప్లేట్ గుర్తించకుండా, నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారన్నారు. వాహనా తనిఖీల్లో పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ మధ్య కాలంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా తనిఖీలను నిరంతరం నిర్వహిస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ వారితో ఈ రోజు నుంచి మద్యం సేవించి వాహనాలు నడపమని, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కౌన్సిలింగ్‌కు వచ్చిన వారిని విడతల వారీగా కోర్టుకు పంపిస్తామని, మద్యం సేవించి వాహనాలు నడిపి ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించి రెండో సారి పట్టుబడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఓవర్‌స్పీడ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగిన ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో భద్రాచలం ట్రాఫిక్ ఏఎస్ఐ శ్రీనివాస్, వేంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రూ 175 /- తో ఒకరోజు గడపటం గౌరవ మోడీకి సాధ్యమేనా ?



### ప్రధానమంత్రికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి సూటి ప్రశ్న

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఫిబ్రవరి 14/ అక్షరం న్యూస్ : గత పది సంవత్సరాలుగా కేంద్రం లో అధికారం లో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కష్టపడి పని చేస్తూ, సంపద సృష్టిస్తున్న కార్మికుడికి రోజుకీ రూ 175/- ఉంటే చాలని పార్లమెంట్ సాక్షిగా చెప్పారని, అదే రూ 175/- తో బతకడం ఎలా సాధ్యమని ప్రధాని మోడీ ని సూటిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్ ప్రశ్నించారు.భద్రాచలం పట్టణం లో గ్రామ పంచాయతీ ,హమాలీ కార్మికులతో ఫిబ్రవరి 16 సమ్మె స్ట్రీట్ కార్నర్ మీటింగ్ జరిగింది.ఈ సందర్భంగా ఎ.జె.రమేష్ మాట్లాడుతూ మోడీ అధికారం లోకి రాక ముందు వంద రోజుల్లో ధరలు తగ్గిస్తామని ,సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని,విదేశాల్లో స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తెచ్చి ఒకొక్కరి అకౌంట్ లో పదిహేను లక్షల రూపాయలను వేస్తామని తదితర హామీలను నరేంద్ర మోడీ ఇచ్చారని అన్నారు.ఈ హామీలకు దిక్కే లేదని అన్నారు.అనేక పోరాటాల,కార్మికుల అమరత్వం వల్ల వచ్చిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,ఆ స్థానం లో నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి,కార్మికుల భవిష్యత్ యాజమాన్యాలకు, పెట్టుబడిదా రులకు తాకట్టు పెట్టి వెట్టి చాకిరీ చేసే బానిసలుగా మారుస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలు,లీజు కి సంవత్సరాల తరబడి ఇచ్చే కార్యక్రమాన్ని వేగవంతంచేశారన్నారు.వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ల కు అప్పగించడానికి మూడు నల్ల వ్యవసాయ చట్టాలను మోడీ తెస్తే, సంవత్సర కాలం పాటు సుదీర్ఘ పోరాటం రైతాంగం ఢిల్లీ సరిహద్దుల్లో చేశారని,దీనితో మోడీ ప్రభుత్వం ఆ నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించినా,దొడ్డి దారిన వాటిని అమలు చేస్తున్నారని అన్నారు. వామ పక్షాలు పోరాటాల ద్వారా వచ్చిన ఉపాధి హామీ పథకాన్ని తెచ్చారని,ఈ పథకం ద్వారా 100 రోజుల నుండి 200 రోజుల వరకు పని దినాలు కల్పించాలని, రూ 600 /- ఇవ్వాలని, పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ పథకాన్ని విస్తరింపచేయాలని డిమాండ్ చేశారు.సంపద సృష్టిస్తున్న కార్మిక,రైతాంగం, వ్యవసాయ కార్మికులకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని,మోడీ కార్పొరేట్, మతోన్మాద విధానాలను వేగంగా అమలు చేస్తున్నారని,దీనితో దేశం ప్రమాదం లో పడిందని,దేశాన్ని రక్షించుకోవడం కోసం దేశ వ్యాప్త సమ్మె,గ్రామీణ భారత్ బంద్ జరుగుతున్నాయని అన్నారు.ఈ సందర్భంగా సమస్యలతో ప్రధానమంత్రి కి ఇచ్చే వినతిపత్రం పై కార్మికులు సంతకాలు చేశారు.

ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యం.బీ.నర్సారెడ్డి,సీనియర్ నాయకులు యర్రంశెట్టి వెంకట రామారావు,అర్జున్, నరసింహారావు,శ్రీనివాస్, సాయి,సర్వేశ్వర రావు, వరదరాజు తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీ బయలుదేరుతున్న రైతులపై నిర్బంధాన్ని ప్రయోగించడం ఖండించండి!

### కే విశ్వనాథ్ సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి.

సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ అధ్వర్యంలో ఢిల్లీలో రైతు రంగంపై బీజేపీ కేంద్ర ప్రభుత్వం డియర్ గ్యాస్ రబ్బర్ లాటీలతో రైతులపై విచక్షణారహితంగా దాడి చేయడాన్ని నిరసిస్తూ బుధవారం గోదావరిఖని తిలక్ నగర్ చౌరస్తాలో నల్ల జెండాలతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలోలిసిపిఐ(ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె విశ్వనాథ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 16 న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతం కై ఢిల్లీకి బయలుదేరిన రైతులపై నరేంద్ర మోడీ ప్రభుత్వం అడుగడుగున అడ్డుకుంటూ రైతులను ఢిల్లీకి చేరకుండా అనేక అడ్డంకులు సృష్టిస్తూ భాష్పావాయివులు ప్రయోగిస్తున్నారు.




200 రైతు సంఘాల ఆధ్వర్యంలో పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్. రాష్ట్రాల నుండి లక్షల మంది పైగా రైతులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆరు నెలలకు సరిపడే ఆహార ఇతర నిత్యవసర వస్తువులను తీసుకొని వందలాది ట్రాక్టర్లు, ట్రాలీలలు. ఇతర వాహనాల్లో బయలుదేరారు. 15 జిల్లాల్లో 144 సెక్షన్ విధించింది. రాష్ట్ర పోలీస్ శాఖకు చెందిన 50 కంపెనీల బలగాలను రంగంలోకి దింపిందన్నారు. ఢిల్లీ చుట్టూ సరిహద్దులన్నీ ముళ్లకంచెలతో ,సిమెంట్ దిమ్మెలతో ,కోట గోడలు కట్టి నిరసన కార్యక్రమాలను అడ్డుకోవడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం విధానాలను సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తుంది.కేంద్రంలో ఆర్.ఎస్.ఎస్ నేతృత్వంలో రెండవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ మోడీ ప్రభుత్వం, మతోన్మాద ఫాసిస్ట్ విధానాలను శరవేగంతో అమలు చేస్తుందనీ.అందులో భాగంగానే ప్రజలపై పన్నుల భారాలు వేసి,కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్నదన్నారు.ఈ వైఖరిని వ్యతిరేకిస్తూ భారత కార్మిక సంఘాలు,కిసాన్ సంయుక్త మోర్చ (ఎస్.కె.ఎం) లు ఈనెల 16న అఖిల భారత స్థాయిలో పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బందు కు పిలుపునివ్వడం జరిగింది.దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు, అదాని, అంబానీలకు దారాదత్తం చేసిందనీ.యుద్ధ విమానాల మొదలుకొని రైల్వే,పోర్ట్ లు,బి.ఎస్. ఎన్.ఎల్,లాంటి ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే ప్రభుత్వరంగ సంస్థలన్నీ యదేచ్చగా అమ్మివేసిందన్నారు. అడవులు,సహజ వనరులను వ్యూహాత్మక అమ్మకాల పేరుతో కార్పొరేట్ల పరం చేసిందన్నారు.అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటిస్తానంలో 4 లేబర్ కోడ్ లను తెచ్చి,కార్మికులకు కనీస వేతనం నిర్ణయించే విధానానికి స్వస్తి పలికింది.కార్మిక హక్కులను కాలరాసి,కంపెనీ యాజమాన్యాలకు మేలుచేసే 12 గంటల పనివిదానాలను అమలు చేస్తుంది.కార్మిక వెల్ఫర్ బోర్డులను నిర్వీర్యం చేసి కాంట్రాక్ట్ లేబర్ పద్ధతులను పెంచి,శ్రమదోపికి గురిచేస్తుంది.కనీస వేతనం , పాత ఫెన్షన్ విధానాన్ని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నది.వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు రైతు చట్టాలను విశ్వప్రయ్నాలు చేసి రైతు ప్రతిఘటనతో విరమించుకుంది.ఆ సందర్భంగా మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు.ఈ పరిస్థితుల్లో బీజేపీ మోడీ ప్రభుత్వం మతోన్మాద, ఫాసిస్ట్ విధానాలను,కార్మిక,కర్షక,ప్రజావ్యతిరేక,మతతత్వ దోరనులను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మె,గ్రామీణ భారత్ బంద్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని న్యూడెమోక్రసీ పిలుపునిస్తున్నది.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఈ రామకృష్ణ జి మల్లేశం ఎస్ ప్రసాద్ కే సంపత్ ఎండి కాసిం పీ వెంకన్న సిహెచ్ ఐలన్న ఈ ముత్తన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమర జవాన్లకు నివాళు లర్పించిన 212 బెటాలియన్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఫిబ్రవరి 14/ అక్షరం న్యూస్ : ఫిబ్రవరి 14, 2019న శ్రీనగర్‌లోని పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో 40 మంది వీర సీఆర్‌పీఎఫ్ జవాన్లు అమరులయ్యారు, ఇది యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసే హృదయ విదారక సంఘటన. ఈ సంఘటనలో, దేశం మొత్తం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14న అమరవీరులైన వీర జవాన్లను స్మరించుకుంటుంది మరియు నివాళులర్పిస్తుంది మరియు ఈ తేదీని సిఆర్పిఎఫ్ లో బ్లాక్ డేగా జరుపుకుంటారు. పై క్రమంలో అమర జవాన్లకు నివాళు లర్పించేందుకు 212 బెటాలియన్ ప్రధాన కార్యాలయంలో కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ, సెకండ్ కమాండింగ్ ఆఫీసర్ దినేష్ కుమార్, డిప్యూటీ కమాండెంట్ సునీల్ ఖించి, సబార్డినేట్ అధికారులు, సైనికులు అందరూ తరలివచ్చారు. పుల్వామా ఉగ్రదాడిలో. జవాన్లకు నివాళులు అర్పించి, అమరవీరులందరికీ పూలమాలలు వేసి 02 నిమిషాలు మౌనం పాటించారు. కమాండెంట్ సర్ పుల్వామా ఉగ్రదాడి హృదయ విదారక సంఘటన గురించి అక్కడ ఉన్న అధికారులు మరియు సైనికులందరికీ సంక్షిప్త సమాచారం అందించారు మరియు వారి పేర్లను ప్రస్తావిస్తూ సంఘటనలో అమరులైన జవాన్లను గుర్తు చేసుకున్నారు.దీనితో పాటు, కమాండెంట్ శ్రీ దీపక్ కుమార్ శ్రీవాస్తవ కూడా అమరులైన సైనికుల జ్ఞాపకార్థం వారి త్యాగానికి సంబంధించి తన కిస్టారం యాక్సిస్‌లో మోహరించిన అన్ని కంపెనీలకు సందేశం పంపారు.


# పదవీ కోల్పోయిన ఖమ్మం డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 14/ అక్షరంన్యూస్ :/ ఖమ్మం డీసీసీబీ చైర్మన్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం తెలంగాణ హైకోర్టు సమర్ధించడంతో నాగభూషణం చైర్మన్ పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ గా కురాకుల నాగభూషణం పై పెట్టిన అవిశ్వాసం సరైనదేనని న్యాయస్థానం తన తీర్పులో వెలువరించింది. ఫలితంగా ఆయన తన పదవిని కోల్పోయారు. దీంతో బిఆర్ఎస్ పార్టీకి ఖమ్మంలో చుక్క ఎదురైనది. తీర్పు వెలువడిన వెంటనే నాగభూషణం బ్యాంకు ఇచ్చిన కారును తిరిగి బ్యాంకు కు అప్పగించారు. గన్ మె న్ ల ను చైర్మన్ హోదాలో తన కేటాయించిన సిబ్బందిని కూడా తిరిగి పంపించేశారు. ఖమ్మం డీసీసీబీ చైర్మన్ పదవిపై స్టే కొనసాగాలంటూ హైకోర్టు ఆశ్రయించిన బిఆర్ఎస్ నాయకుడికి కోట్లు చుక్కె ఎదురైంది అయ్యింది. అవిశ్వాస తీర్మానాన్ని హైకోర్టు సమర్ధించడంతో చైర్మన్ పదవి కోల్పోవాల్సి వచ్చింది. గత నెల 11వ తేదీన ఖమ్మం డీసీసీబీ చైర్మన్ ప్రాతినిధ్యం వహిస్తున్నవి వెంకటపాలెం సొసైటీ లో డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానాన్ని అధికారులకు అందజేసిన విషయం తెలిసింది. కాగా 15 రోజుల తర్వాత డిసిఓ విజయ కుమారి బలనిరూపణ కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా 11 మంది డైరెక్టర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. హాజరైన 11 మంది సభ్యులు ముక్త కంఠంతో చైర్మన్ నాగభూషణం పై మోపిన అభియోగానికి కట్టుబడి ఓటేశారు. కాగా ఈ సమావేశానికి చైర్మన్ కూరాకుల నాగభూషణం తో పాటు మరొక డైరెక్టర్ హాజరు కాలేదు. తిరిగి డీసీసీబీ కొత్త అధ్యక్షున్ని ఎన్నుకునే ప్రక్రియ త్వరలో ప్రారంభం కానట్లు తెలుస్తోంది. డీసీసీబీ చైర్మన్ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్న నేతలలో కోర్టు తీర్పుతో ఉత్సాహం నెలకొంది

# 16 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక బంద్ ను జయప్రదం చేయండి..

### సిపిఐ జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్.



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 14 /అక్షరం న్యూస్ :/ ప్రధాని మోదీ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నారని కార్మిక రైతు వ్యతిరేకుడిగా వ్యవహరిస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్నారని సిపిఐ జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్ విమర్శించారు. 16న చేపట్టనున్న పారిశ్రామిక సమ్మె గ్రామీణ సడక్ బంద్ ను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలు బంద్ కు సహకరించాలని అన్నారు.

## పేద విద్యార్థులకు దుస్తులను బహూకరించారు..



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి14/అక్షరం న్యూస్:-మండల పరిధిలో ప్రాథమిక పాఠశాల ఉత్తనూర్ నందు ఐజా పట్టణానికి చెందిన సుధాకర్ రావు వారి కొడుకు జగదీష్ రావు జ్ఞాపకార్థము ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో తల్లి లేదా తండ్రి లేని పిల్లలకు,పేద పిల్లలకు దుస్తులను బహూకరించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సుధాకర్ రావు మాట్లాడుతూ చిన్న వయసులోనే తన కుమారుని మరణం ఎంతగానో బాధించిందని తన జ్ఞాపకార్థం పాఠశాలలో చదివేటువంటి నిరుపేద విద్యార్థులకు ఈ విధమైన దుస్తులను బహూకరించడం తనకు ఆనందంగా ఉందని చెప్పి తెలియజేయడం జరిగింది. పిల్లలు బాగా చదివి మంచిగా ఎదగాలని పిల్లలను కోరడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి సర్వేశ్వర చారి మరియు శాంసంగ్ మాట్లాడుతూ మా పాఠశాలలో చదివే విద్యార్థులకు ఈ విధంగా దుస్తులు పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నారని మాకు అవకాశం ఇచ్చినందుకు సుధాకర్ రావు కి మరియు పాఠశాలల విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. మల్లేష్ అరుణ మేడం చాణిక్య రవి లక్ష్మీ రెడ్డి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## చిన్నారిని ఆశీర్వదించిన వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు..



ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 14 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలో సత్రంబజార్ లో ఉన్న వైరా -2 అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీకి బుధవారం శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటీ సీతారాములు హాజరై చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైరా సర్కిల్ సూపర్వైజర్ పి. మాలతి, అంగన్వాడీ టీచర్ జి అన్నపూర్ణ ఆయా కృష్ణకుమారి, రేచర్లసైదులు దంపతులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏడాది తర్వాత ఓటీటీలోకి 'వాలంటైన్స్ నైట్'



ఫిబ్రవరి 14 (అక్షరంన్యూస్)

'30 వెడ్స్ 21ః వెబ్ సిరీస్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న చైతన్య రావ్.. హీరోగా నటించిన చిత్రం 'వాలెంటైన్స్ నైట్'. దర్శకుడు అనిల్ గోపిరెడ్డి తెరకెక్కించిన ఈ సినిమాలో సునీల్, లావణ్య, శ్రీకాంత్ అయ్యంగార్ ప్రధాన పాత్రల్లో నటించారు. గతేడాది జనవరి 26న థియేటర్లలో రిలీజ్ అయిన వాలెంటైన్స్ నైట్ సినిమాకి మంచి టాక్ వచ్చినా.. థియేటర్లలో పెద్దగా ఆడలేదు. లవ్, డ్రగ్స్ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేందుకు రెడీ అయింది. వాలెంటైన్స్ నైట్ చిత్రం ఏడాది తర్వాత ఓటీటీలోకి వస్తోంది. ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ 'ఆహా' ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకుంది. వేలంటైన్స్ డే 2024 తర్వాతి రోజు ఫిబ్రవరి 15న ఈ సినిమాని ఓటీటీ స్ట్రీమింగ్‌కు రాబోతుంది. ఈ విషయాన్ని 'ఈటీవీ విన్' తమ సోషల్ మీడియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించింది. థియేటర్లలో చూడని వారు ఎంచక్కా ఇంట్లోనే కూర్చుని వాలెంటైన్స్ నైట్ చిత్రంను ఎంజాయ్ చేయొచ్చు.వాలెంటైన్స్ నైట్ సినిమా 2023 జనవరి 26న థియేటర్లలో రిలీజ్ అయింది. బడ్జెట్ పరంగా చిన్న మూవీగా కావడంతో.. పెద్దగా ప్రమోషన్లు కూడా చేయలేదు. దాంతో చాలా మందికి ఈ సినిమా రిలీజ్ అయిన విషయం కూడా తెలియదు. పాజిటివ్ టాక్ వచ్చినా ప్రమోషన్లు సరిగా నిర్వహించకపోవడం ఈ సినిమాకు మైనస్‌గా మారింది. అయితే ఓటీటీలో మంచి వ్యూస్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాలెంటైన్స్ నైట్ చిత్రంతో లవ్ స్టోరీతో పాటు సందేశాన్ని కూడా మేకర్స్ ఇచ్చారు. యువత జీవితాలపై డ్రగ్స్ ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తున్నాయన్న అంశంను ఇందులో చూపించారు.

# బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలి

- 16న జరుగు సమ్మెను జయప్రదం చేయండి.....
- నిరంకుశ పాలను వ్యతిరేకిద్దాం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు : ముత్యాల విశ్వనాథం




భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ ఫిబ్రవరి. 14/ అక్షరం న్యూస్‌బీ ఈనెల 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం కోరారు. బుధవారం స్థానిక చండ రాజేశ్వరరావు భవన్ లో సిపిఐ, ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం గద్దెనెక్కిన నాటి నుండి కార్మిక, ప్రజా, రైతు ,వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. గత పది సంవత్సరాలుగా బిజెపి దేశంలో అనుసరిస్తున్న మతతత్వ, ఆర్థిక, విధానాల వల్ల ప్రజల జీవనాధాయం తగ్గుతూ పేదల సంఖ్య పెరుగుతున్నదన్నారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తిరిగి రాయితీలను ప్రకటిస్తూ ప్రజలను దగ్గర చేసుకునే ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. గతంలో రైతులపై నిందించబడిన కేసులను ఉపసంహరించుకోవాలని కోరారు. చనిపోయిన 750 రైతు కుటుంబాలకు ఇప్పటికైనా నష్టపరిహారం ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధరలకంటే తక్కువ అమ్మడం వల్ల ప్రతి సంవత్సరం నాలుగు లక్షల కోట్లు రైతులు నష్టపోతున్నారని అన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికులపై ఉక్కు పాదం మోపిన మోడీ ప్రభుత్వంను గద్దె దింపాల్సిన సమయం ఆసన్నమైందని, గత పది సంవత్సరాలుగా కేంద్రంలో పాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికులపై అనేక రకాల కేసులను మోపిందని విమర్శించారు. నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల ఆర్థిక వ్యవస్థపై భారం మోపిందని, లౌకిక వాదం గల భారతదేశంలో కుల, మత మధ్య విధ్వంశాలు సృష్టిస్తుందని ఈ నిరంకుశ పాలనకు ఇకనైనా చరమగీతం పాడాలని ఆయన కోరారు. దేశ జనాభాలో 40 శాతం ఉన్న సంఘటిత, అసంఘటిత కార్మికుల పట్ల నిరంకుశ ధోరణి వహిస్తూ వారికి ప్రభుత్వం ద్వారా అందవలసిన ఫలాలను సైతం సరైన సమయంలో అందజేయక ఇబ్బందులకు గురి చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ కమిటీల పిలుపుమేరకు ప్రజలందరూ ఈ నెల 16న జరగబోవు సమ్మెలో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నారాటి ప్రసాద్ సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరవు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బండి నాగేశ్వరరావు, ఎండి యూసుఫ్, వీశంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు నరహరి నాగేశ్వరరావు, జకరయ్య, సురేష్ , వైయస్ గిరీ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వసంత పంచమి వేడుకలు

- దేవీకి ప్రత్యేక పూజలు
- చిన్నారులకు అక్షరాభ్యాసం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-14(అక్షరం న్యూస్)

మాఘ శుద్ధ పంచమిని పురస్కరించుకొని ముస్తాబాద్ మండలంలోని  పలు, పాఠశాలల్లో వసంత పంచమి వేడుకలు వైభవంగా జరిగాయి. .ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సరస్వతి చిత్రపటాల వద్ద ప్రత్యేకపూజలు జరిపారు. విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం లో పలువురు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు అష్టోత్తర శతనామావళి పఠించారు..ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా సరస్వతీ అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన భజనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రణరంగమైన రైతుల 'ఢిల్లీ-చలో'



న్యూఢిల్లీ, ఫిబ్రవరి14(అక్షరంన్యూస్)

తమ సమస్యల పరిష్కారం కోసం రైతులు చేపట్టిన 'ఢిల్లీ చలో' రణరంగమైంది. రైతులు. పోలీసుల మధ్య పలు చోట్ల తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పంజాబ్, హరియాణాల నుంచి ఢిల్లీకి బయలుదేరిన రైతులు ఎన్ని అడ్డంకులెదురైనా లెక్కచేయడం లేదు. ఎలాగైనా ఢిల్లీ చేరుకుని ఆందోళన కొనసాగించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు రైతులను అడ్డుకునేందుకు పోలీసులూ అంతే స్థాయిలో ప్రయత్నిస్తున్నారు. ఒక రోజు ముందుగానే జాతీయ రహదారులపై బారికేడ్లు, అడ్డుగోడలు నిర్మించిన వారు మంగళవారం పంజాబ్, హరియాణాల్లో రైతులను ఎక్కడికక్కడ నిరోధిస్తున్నారు. అయితే బారికేడ్లను ధ్వంసం చేసుకుని మరీ రైతులు ముందుకు సాగుతున్నారు. దీంతో పోలీసులు బాష్ప వాయుగోళాలను, రబ్బర్ బు÷-లలెట్లను, జల ఫిరంగులను ప్రయోగించారు. డ్రోన్లనూ వినియోగించారు. ఈ ఘటనల్లో పలువురు పోలీసులు, రైతులు గాయపడ్డారు. ఇక దిల్లీలో పోలీసుల ఆంక్షలతో జనం నరకం చవి చూశారు. పలు రహదారుల్లో ట్రాఫిక్‌ను మళ్లించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. పలు మెట్రో స్టేషన్ల గేట్లను అధికారులు మూసి వేశారు. ఇటు కేంద్ర ప్రభుత్వం.. చర్చలకు సిద్ధమంటూనే ఇప్పటికిప్పుడు కనీస మద్దతు ధరపై చట్టం చేయలేమని చెబుతోంది. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా 'ఢిల్లీ చలో' ఆందోళనకు పిలుపునిచ్చాయి.పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ నుంచి ఉదయం 10 గంటలకు మహిళలతోసహా రైతులు ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో దిల్లీకి బయలు దేరారు. బారికేడ్లను ధ్వంసం చేసేందుకు వారు జేసీబీనీ వెంట తెచ్చుకున్నారు. అక్కడికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న హరియాణా, పంజాబ్ సరిహద్దు ప్రాంతం శంభు నుంచి ముందుకు కదలకుండా పోలీసులు అడ్డుకున్నారు. పలుచోట్ల ముళ్ల కంచెలు, కాంక్రీటు దిమ్మెలు, మేకులతో రోడ్డుకు అడ్డుగా పోలీసులు పెట్టిన ఆటంకాలను తొలగించేందుకు రైతులు ప్రయత్నించారు. బారికేడ్లను ట్రాక్టర్లతో తొలగించేందుకు యత్నించగా పోలీసులు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. జల ఫిరంగులనూ రైతులపైకి పోలీసులు ప్రయోగించారు. దీంతో రైతులు పరుగులు పెట్టారు. బాష్ప వాయు గోళాల పొగ నుంచి రక్షణ కోసం రైతులు గోనె సంచీలను వినియోగించారు. భారీ సంఖ్యలో ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో శంభు సరిహద్దుకు చేరుకున్న రైతులు అడ్డుగా నిలిచిన పోలీసులపై రాళ్లు రువ్వారు. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు డ్రోన్ల ద్వారా బాష్ప వాయుగోళాలు జార విడిచారు. అయినా సరే బెదరకుండా ముందుకు వెళ్లేందుకు రైతులు ప్రయత్నాలు కొనసాగించారు. శంభువద్ద వంతెనకు రక్షణగా పెట్టిన రేకులను ధ్వంసం చేసి కిందపడేశారు. రోడ్డు మార్గం ద్వారా కాకుండా పక్కనే ఉన్న పొలాల ద్వారా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న రైతులను బాష్ప వాయు గోళాలతో అడ్డుకుంటున్నారు. ఆటంకాలను అధిగమించి పొలాల ద్వారా దిల్లీవైపు దూసుకెళ్తున్న కొందరు రైతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హరియాణాలోని జింద్ వద్దా కర్షకులు ముందుకు వెళ్లకుండా రహదారిపై కాంక్రీటు స్లాబులు, ఇనుప మేకులు, ముళ్ల కంచెలతో అడ్డుకట్ట వేశారు. అయినా వెనక్కి తగ్గని రైతులపై బాష్ప వాయుగోళాలను ప్రయోగించారు. శంభువద్ద జరిగిన ఘర్షణలో డీఎస్పీసహా 24మంది పోలీసులు గాయపడ్డారు. వారిని అంబాలాలోని ఆసుపత్రికి తరలించారు. 60 మంది రైతులూ గాయపడ్డారు. హరియాణాలో 64 కంపెనీల పారా మిలిటరీ బలగాలను, 50 కంపెనీల పోలీసులను మోహరించారు. పంజాబ్‌వైపు నుంచి హైవే మార్గం ద్వారా ఢిల్లీలోకి ప్రవేశించే రైతులను అడ్డుకునేందుకు అంబాలా-శంభు సరిహద్దులో పోలీసులు ఏర్పాటు చేసిన భారీ సిమెంటు దిమ్మెలను గ్రామస్థులు, రైతులు సోమవారం రాత్రి తొలగించారు. జాతీయ రహదారులపై అడ్డంకులను తొలగించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ దాఖలైన రెండు పిటిషన్లపై కేంద్రంతోపాటు పంజాబ్, హరియాణా రాష్ట్ర ప్రభుత్వాలకు పంజాబ్, హరియాణా హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా, పంజాబ్ కిసాన్ మజ్దూర్ సంఘ్ సభ్యులు దేశ రాజధానికి ట్రాక్టర్లలో బయలుదేరారు. తాము సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించకుండానే ఢిల్లీ చలో చేపడతామని తెలిపారు. చర్చల్లో కేంద్ర మంత్రుల నుంచి సానుకూల నిర్ణయాలు ఏమీ రాలేదన్నారు. భద్రత పేరుతో హరియాణా, పంజాబ్ ప్రజలను వేధిస్తున్నారని రైతు సంఘం నేతలు ఆరోపించారు. పంజాబ్, హరియాణా సరిహద్దులను అంతర్జాతీయ సరిహద్దు మాదిరి మార్చేశారని విమర్శించారు.

# ఓజీ మూవీలో భాగం అయినందుకు చాలా సంతోషంగా ఉంది



హైదరాబాద్,ఫిబ్రవరి14(అక్షరం న్యూస్)

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఓజి'. సాహెూ దర్శకుడు సుజిత్ తెరకెక్కిస్తున్న ఈ మూవీలో చాలా కాలం తర్వాత పవన్ కల్యాణ్ గ్యాంగ్ స్టర్ పాత్రలో కనిపించనున్నాడు. అంతేకాదు ఈ మూవీ బ్యాక్డ్రాప్ మరియు నటీనటుల ఎంపిక వంటి చాలా విషయాలు ఎంతో ఇంట్రెస్టింగ్గా ఉన్నాయి. పవన్ కెరీర్లోనే 'ఓజి' మూవీ భారీ బడ్జెట్ తో తెరకెక్కుతుంది.అలాగే పాన్ ఇండియా మూవీగా వస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ రొమాంటిక్ హీరో ఇమ్రాన్ హష్మీ విలన్ గా నటిస్తున్న సంగతి తెలిసిందే.సల్మాన్ ఖాన్ 'టైగర్ 3'లో విలన్ గా నటించి మెప్పించిన ఇమ్రాన్ ఇప్పుడు ఓజీలో నటిస్తుండటంతో సినిమాకు మరింత బజ్ క్రియేట్ అయ్యింది. అయితే తాజాగా అతడు ఓ బాలీవుడ్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఈ సందర్భంగా ఓజీ మూవీ షూటింగ్ విశేషాలను పంచుకున్నాడు. ఈ మేరకు ఇమ్రాన్ హష్మీ మాట్లాడుతూ.. ఓజీ మూవీలో భాగం అయినందుకు చాలా సంతోషంగా ఉంది అంటూ ఈ సందర్భంగా సౌత్ ఫిలిం మేకర్స్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. బాలీవుడ్ తో పోలిస్తే దక్షిణాది దర్శక-నిర్మాతలు చాలా ముందున్నారని, వాళ్లు చాలా క్రమ శిక్షణతో పనిచేస్తారని అన్నారు.అందుకే సౌత్ సినిమాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయంటూ దక్షిణాది మూవీ మేకర్స్ పై ఇమ్రాన్ ప్రశంసలు కురిపించాడు.ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ.. "బాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ కంటే సౌత్ ఫిల్మ్ మేకర్స్ చాలా క్రమశిక్షణతో ఉంటారు. సినిమా కోసం వారు ఖర్చు చేసే ప్రతి రూపాయి తెరపై కనిపిస్తుంది. హిందీ సినిమాల్లో అలా కాదు. సినిమా కంటే కూడా నటీనటులకి ,ఇతర వాటికి ఎక్కువ ఖర్చు అవుతుంది. అలా సినిమాకు పెట్టే డబ్బు చాలా వృధా అవుతుందనేది నా అభిప్రాయం. అలాగే, వీఎఫ్ఎక్స్ వర్క్ తో పాటు పాత్ బ్రేకింగ్ కథల విషయానికి వస్తే.. దక్షిణాది చిత్రనిర్మాతలు బాలీవుడ్ కంటే ముందున్నారని చెప్పుకొచ్చారు.. ప్రస్తుతం ఇమ్రాన్ హష్మీ కామెంట్స్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారాయి.

# ఓటీటీలోకి వచ్చేసిన రొమాంటిక్ లవ్ స్టోరీ



హైదరాబాద్,ఫిబ్రవరి14(అక్షరం న్యూస్)

అశోక్ సెల్వన్ హీరో గా నటించిన లేటెస్ట్ మూవీ సబా నాయగన్..ఈ మూవీలో కలర్ ఫోటో ఫేమ్ చాందిని చౌదరితో పాటు మేఘా ఆకాష్ మరియు కార్తిక మురళీధరన్ హీరోయిన్లు గా నటించారు. రొమాంటిక్ ఎంటర్టైనర్గా తెరకెక్కిన ఈ సినిమా ప్రభాస్ సలార్ కు పోటీగా డిసెంబర్లో 22 న థియేటర్ల లో రిలీజై మంచి వసూళ్లను రాబట్టింది.సబా నాయగన్ మూవీ వాలెంటైన్స్ డే కానుకగా బుధవారం ఓటీటీలో రిలీజైంది. డిస్నీ ప్లస్ హాట్స్టార్ లో ఈ మూవీ స్ట్రీమింగ్ అవుతోంది. తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడ మరియు హిందీ భాషల్లో ఈ సినిమా ను రిలీజ్ చేశారు. డిస్నీ ప్లస్ హాట్ స్టార్లో ట్రెండింగ్ మూవీస్లో ఒకటిగా సబా నాయగన్ నిలిచింది. తాగిన మత్తు లో సబా (అశోక్ సెల్వన్) అనే యువకుడు న్యూసెన్స్ క్రియేట్ చేస్తాడు. అతడిని పోలీసులు అరెస్ట్ చేస్తారు. లవ్ ఫెయిల్యూర్తోనే సబా పిచ్చి పిచ్చిగా ప్రవర్తించాడని పోలీస్ ఆఫీసర్ అర్థం చేసుకుంటాడు. అతడి ప్రేమకథను గురించి అడుగుతాడు. సబా జీవితంలోకి వచ్చిన రియా, మేఘ, దీప్తి ఎవరు.. అస్సలు ఈ ముగ్గురిలో సబా ఎవరిని ప్రేమించాడు అన్నదే ఈ మూవీ కథ.డిఫరెంట్ టైమ్ పీరియడ్స్లో సాగే లవ్ స్టోరీగా దర్శకుడు సీఎస్ కార్తికేయన్ ఈ మూవీని తెరకెక్కించాడు. థియేటర్లలో ఈ మూవీ పదిహేను కోట్లకుపైగా వసూళ్లను దక్కించుకున్నది. ఈ రొమాంటిక్ లవ్ స్టోరీని స్క్రీన్పై ప్రజెంట్ చేసిన తీరుతో పాటు అశోక్ సెల్వన్, మేఘాకాష్, చాందిని చౌదరి యాక్టింగ్ అభిమానులను ఎంతగానో మెప్పించాయి..కాగా సబా నాయగన్ మూవీ చాందిని చౌదరి ఫస్ట్ తమిళ్ మూవీ కావడం విశేషం. కాలేజీలో సబాను ప్రేమించే యువతిగా చాందిని చౌదరి కనిపించింది.గ్లామర్ రోల్ కాకుండా యాక్టింగ్కు స్కోప్ ఉన్న పాత్రను ఎంచుకొని తొలి సినిమాతోనే వైవిధ్యతను చాటుకున్నది.

# 'మిస్టర్ బచ్చన్' నుంచి స్పెషల్ పోస్టర్ విడుదల

హైదరాబాద్,ఫిబ్రవరి14(అక్షరం న్యూస్)





'మాస్ మహారాజా' రవితేజ హిట్, ఫ్లాఫ్లతో సంబంధం లేకుండా సినిమా మీద సినిమా చేసుకుంటూ జెట్ వేగంతో దూసుకుపోతున్నారు. రవితేజ నటించిన 'ఈగల్' సినిమా తాజాగా విడుదలై థియేటర్లలో దూసుకుపోతుంది. ఈగల్ హిట్ ఎంజాయ్ చేస్తున్న రవితేజ.. అదే ఊపులో తన తదుపరి సినిమా 'మిస్టర్ బచ్చన్' షూటింగ్లో బిజీ అయిపోయారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా తాజాగా కీలక షెడ్యూల్ని పూర్తి చేసుకుంది. నేడు 'వాలెంటైన్ డే' సందర్భంగా ఈ చిత్రం నుంచి చిత్ర యూనిట్ ఓ పోస్టర్ రిలీజ్ చేసింది.ప్రేమికుల దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ స్పెషల్ పోస్టర్ వదిలారు. రవితేజ, భాగ్యశ్రీ బోర్స్ ఒకరినొకరు ఆప్యాయంగా కౌగిలించుకున్న రొమాంటిక్ పోస్టర్ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అయింది. 'రవితేజ గట్టిగానే పట్టుకున్నాడే' అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మిస్టర్ బచ్చన్కు 'నామ్ తో సునా హెూగా' అనేది ట్యాగ్లైన్. ఈ చిత్రంలో రవితేజ పూర్తి భిన్నమైన లుక్తో కనిపించనున్నారని, ఆయన కెరీర్లో 'మిస్టర్ బచ్చన్' సినిమా ప్రత్యేకంగా అవుతుందని మేకర్స్ తెలిపారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి మిక్కీజె మేయర్ సంగీతం అందిస్తున్నారు.

# పాన్ ఇండియా రేంజ్లో ఇస్మార్ట్ శంకర్ పార్ట్ 2

హైదరాబాద్,ఫిబ్రవరి14(అక్షరం న్యూస్)

మాస్ యాక్షన్ ఎంటర్టైనర్గా తెరకెక్కిన ఈ పూరి కెరీర్లో బిగ్గెస్ట్ హిట్స్ సరసన నిలిచింది. అందుకే అప్పట్లోనే ఈ కు సీక్వెల్ ఉంటుందని ఎనౌన్స్ చేశారు. కాస్త ఆలస్యమైనా ప్రజెంట్ ఈ ను ఆడియన్స్ ముందుకు తీసుకువచ్చే పనిలో ఉంది పూరి టీమ్. డబుల్ ఇస్మార్ట్ షూటింగ్ స్టార్ట్ అయిన రోజే మార్చి 8న రిలీజ్ చేస్తున్నట్టుగా ఎనౌన్స్ చేశారు మేకర్స్. అంటే సరిగ్గా ఇంకో 30 రోజుల్లో ఈ ఆడియన్స్ ముందుకు రావాలి. అది కూడా పాన్ ఇండియా రేంజ్లో. లైగర్ తో నిరాశపరిచిన పూరి జగన్నాథ్ షార్ట్ గ్యాప్ తరువాత తన సూపర్ హిట్ కు సీక్వెల్ను పట్టాలెక్కించారు. రామ్ హీరోగా సూపర్ హిట్ ఇచ్చిన ఇస్మార్ట్ శంకర్కు పాన్ ఇండియా రేంజ్లో పార్ట్ 2ను ప్లాన్ చేస్తున్నారు. అయితే షూటింగ్ స్టార్ట్ అయిన రోజే రిలీజ్ డేట్ కూడా లాక్ చేసిన పూరి. ఇప్పుడు అప్డేట్ విషయంలో మాత్రం సైలెంట్గా ఉన్నారు. లైగర్ తో తొలిసారి పాన్ ఇండియా అటెంప్ట్ చేసిన పూరి, ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయారు.దీంతో నెక్స్ట్




తో టార్గెట్ మిస్ కాకూడదని గట్టిగా ఫిక్స్ అయిన డాషింగ్ డైరెక్టర్... హిట్ ఫార్ములాకు సీక్వెల్ను పట్టాలెక్కించారు. రామ్, పూరి జగన్నాథ్ కాంబినేషన్లో సూపర్ హిట్ అయిన ఇస్మార్ట్ శంకర్.మాస్ యాక్షన్ ఎంటర్టైనర్గా తెరకెక్కిన ఈ పూరి కెరీర్లో బిగ్గెస్ట్ హిట్స్ సరసన నిలిచింది. అందుకే అప్పట్లోనే ఈ కు సీక్వెల్ ఉంటుందని ఎనౌన్స్ చేశారు. కాస్త ఆలస్యమైనా ప్రజెంట్ ఈ ను ఆడియన్స్ ముందుకు తీసుకువచ్చే పనిలో ఉంది పూరి టీమ్.డబుల్ ఇస్మార్ట్ షూటింగ్ స్టార్ట్ అయిన రోజే మార్చి 8న రిలీజ్ చేస్తున్నట్టుగా ఎనౌన్స్ చేశారు మేకర్స్. అంటే సరిగ్గా ఇంకో 30 రోజుల్లో ఈ ఆడియన్స్ ముందుకు రావాలి. అది కూడా పాన్ ఇండియా రేంజ్లో. కానీ ఇంత వరకు ప్రమోషన్స్ మాత్రం స్టార్ట్ చేయలేదు టీమ్. పాన్ ఇండియా రిలీజ్ అంటే మినిమమ్ నెలన్నర ముందు నుంచి ప్రమోషన్స్ స్టార్ట్ అవ్వాలి. కానీ డబుల్ ఇస్మార్ట్ టీమ్ మాత్రం ఇంత వరకు ఆ ఊసే ఎత్తటం లేదు. అసలు షూటింగ్ స్టేటస్ ఏంటన్న విషయంలో కూడా క్లారిటీ లేదు. మరి ఇప్పటికైనా పూరి టీమ్ ప్రమోషన్స్ షురూ చేస్తుందేమో చూడాలి.

# క్యూట్ ఫొటోలతో కేకపెట్టిస్తుంది







హైదరాబాద్,ఫిబ్రవరి14(అక్షరం న్యూస్)

అదితి రావు హైదరి.. చెలియా తో హీరోయిన్ గా టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ అందాల భామ. ఆతర్వాత సమ్మోహనం తో సూపర్ హిట్ అందుకుంది. ఆతర్వాత వరుసగా లు చేసింది ఈ చిన్నది. అదితి రావు హైదరి.. చెలియా తో హీరోయిన్ గా టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ అందాల భామ. చూడ చక్కని రూపంతో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. తమిళ్ లో పలు ల్లో నటించినప్పటికీ చెలియా తో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది అదితి రావు హైదరి. ఆతర్వాత ఇంద్రగంటి మోహన్ కృష్ణ దర్శకత్వం వహించిన సమ్మోహనం తో తెలుగులో సూపర్ హిట్ అందుకుంది. ఈ లో సుధీర్ బాబు హీరోగా నటించాడు. మొదటి అయినా తెలుగులో చక్కగా మాట్లాడి ప్రేక్షకులను ఆకట్టుకుంది అదితి. ఆతర్వాత వరుసగా లు చేసింది ఈ చిన్నది. సమ్మోహనం సూపర్ హిట్ అవ్వడంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ క్యూ కట్టాయి. వరుసగా వరుణ్ తేజ్ తో అంతరిక్షం, నాని , సుధీర్ బాబు మల్టీస్టారర్ వి, శర్వానంద్, సిద్దార్థ్ మల్టీస్టారర్ మహాసముద్రంలాంటి లు చేసింది కానీ మంచి హిట్ మాత్రం అందుకోలేకపోయింది అదితి రావు హైదరి. తమిళ్ లోనూ ఇప్పుడు ఈ చిన్నది పెద్దగా కనిపించడం లేదు'. అక్కడ హే సినామిక అనే లో నటించింది. ఈ లో దుల్కర్ సల్మాన్ హీరోగా నటించాడు. అలాగే కాజల్ అగర్వాల్ మరో హీరోయిన్ గా నటించింది. ఇక సోషల్ మీడియాలో మాత్రం రెగ్యులర్ గా అభిమానులతో టచ్ లో ఉంటుంది. సోషల్ మీడియాలో అదితి షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది. చీరకట్టుతో పాటు మోడ్రన్ డ్రస్సుల్లోనూ అదరగొడుతుంది ఈ అమ్మడు. తాజాగా కొన్ని ఫోటోలను షేర్ చేసింది అదితి రావు హైదరి. చీరకట్టులో ఈ అమ్మడి అందం మరింత ఎక్కువైంది అంటున్నారు ఫ్యాన్స్. ఈ ఫోటోలకు క్రేజీ కామెంట్స్ వస్తున్నాయి.

# వెబ్ సిరీస్ ల్లో నటిస్తున్న ప్రియమణి

హైదరాబాద్,ఫిబ్రవరి14(అక్షరం న్యూస్)



ప్రియమణి .. ఈ కేరళ కుట్టి తెలుగులో ఎన్నో ల్లో నటించి మెప్పించింది. .తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ భాషలలో దాదాపు 20 పైగా ల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది ప్రియమణి. పరుత్తివీరన్ లోని నటనకు 2006 లో జాతీయ ఉత్తమ నటి పురస్కారమును కూడా అందుకుంది ప్రియమణి. ప్రియమణి .. ఈ కేరళ కుట్టి తెలుగులో ఎన్నో ల్లో నటించి మెప్పించింది. .తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ భాషలలో దాదాపు 20 పైగా ల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది ప్రియమణి. పరుత్తివీరన్ లోని నటనకు 2006 లో జాతీయ ఉత్తమ నటి పురస్కారమును కూడా అందుకుంది ప్రియమణి. రావణ్ చిత్రం ద్వారా హిందీ చిత్రసీమ లోకి అడుగు పెట్టింది. ఇక తెలుగులో ఎవరే అతగాడు తో ప్రేక్షకులను పలకరించింది ఈ ముద్దుగుమ్మ. దర్శక ధీరుడు రాజమౌళి డైరెక్షన్ లో వచ్చిన యమదొంగ తో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. నిజానికి జగపతి బాబు హీరోగా నటించిన పెళ్ళైన కొత్తలో అనే తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత 'యమదొంగ'లో జూనియర్ ఎన్టీఆర్ సరసన నటించి తెలుగు ప్రేక్షకుల మనస్సులో మంచి స్థానాన్ని సంపాదించుకుంది. అప్పటి వరకూ తెలుగింటి అమ్మాయిలా ఉన్న ప్రియ ద్రోణాతో గ్లామర్ డాల్ అవతారమెత్తింది. ఈ లో ఏకంగా బికినిలో కనిపించి షాక్ ఇచ్చింది. అప్పట్నుంచి మిత్రుడు, ప్రవరాఖ్యుడు, శంభో శివ శంభో, సాధ్యం, గోలీమార్, రగడ, రాజ్, రక్తచరిత్ర.. ఇలా చాలా చిత్రాల్లో నటించి మంచి ప్రశంసలు పొందింది.ఇక ఇప్పుడు పలు ల్లో కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ భామ. ఇప్పుడు వెబ్ సిరీస్ ల్లోనూ నటిస్తుంది. ఆహాలో టెలికాస్ట్ కానున్న భామాకలాపం సిరీస్ తో ప్రేక్షకులను అలరించనుంది ప్రియమణి. తాజాగా ఈ అమ్మడి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

# జై హనుమాన్ హీరోగా కెజిఎఫ్ యష్?

హైదరాబాద్,ఫిబ్రవరి14(అక్షరం న్యూస్)



ఏడాది సంక్రాంతికి విడుదలై భారీ విజయాన్ని అందుకున్న సినిమా హనుమాన్.. ఎటువంటి అంచనాలు లేకుండా వచ్చి బాక్సాఫీస్ ను షేక్ చేసింది.. తేజ సజ్జా హీరోగా దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన ఈ సోషియో ఫాంటసీ సూపర్ హీరో చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతం చేసింది.. హనుమాన్ చిత్ర విజువల్స్ అబ్బురపరిచాయి. కేవలం రూ. 50 కోట్ల బడ్జెట్ లో ఇంత క్వాలిటీ విజువల్స్ ఏమిటని జనాలు నోరెళ్లబెట్టారు.. స్టార్ డైరెక్టర్స్ కూడా ఈ సినిమా పై ప్రశంసలు కురిపించారు.. ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ ఒకటి సోషల్ మీడియాలో వినిపిస్తుంది. ఈ మూవీ వరల్డ్ వైడ్ రూ. 300 కోట్ల వసూళ్లు రాబట్టింది. తేజ సజ్జా వంటి ఒక యంగ్ హీరో చిత్రం ఈ స్థాయి వసూళ్లు సాధించడం ఊహించని పరిణామం. కేవలం కంటెంట్ ఆధారంగా హనుమాన్ భారీ వసూళ్లు రాబట్టింది. కాగా హనుమాన్ చిత్రానికి సీక్వెల్ ఉంటుందని ప్రశాంత్ వర్మ ఇప్పటికే ప్రకటించాడు. జై హనుమాన్ టైటిల్ తో ఈ ప్రాజెక్ట్ తెరకెక్కనుంది.. అయితే ఈ సినిమాలో హనుమాన్ హీరో గా కథ మొత్తం ఉంటుందని డైరెక్టర్ చెప్పారు.. ఇక ఆ పాత్ర కోసం ఒక స్టార్ హీరోను దించుతున్నట్లు చెబుతున్నారు.. హనుమాన్ లో ఫేస్ సరిగా రివీల్ చేయకపోయినప్పటికీ హనుమాన్ పాత్ర చేసింది రానా అని కథనాలు వెలువడ్డాయి. దీంతో జై హనుమాన్ హీరో రానా అని జనాలు ఫిక్స్ అయ్యారు. అయితే ఈ ప్రాజెక్ట్ హీరోగా యష్ ని తీసుకోవాలని అనుకుంటున్నారట%శా% భారీ బడ్జెట్ మూవీ కావడంతో యష్ ని లైన్లోకి తెస్తున్నారనే ప్రచారం ఊపందుకుంది. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.. కానీ ఈ వార్త మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతుంది%శా% త్వరలోనే దీనిపై ఒక క్లారిటీ రానుందని తెలుస్తుంది..

## గాయత్రి విద్యానికేతన్ లోఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 14 అక్షరం న్యూస్:** వసంత పంచమిని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నారులకు వేదమంత్రాలతో అక్షరాభ్యాసం చేయించడం జరిగింది ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినం అయిన ఈ వసంత పంచమి పర్వదినాన్ని ప్రతి ఒక విద్యార్థి యొక్క విద్యాభ్యాస తొలిమెట్టుగా భావించి ఈ రోజున పిల్లలకి పలక పైన అక్షరాలు దిద్దించి వారి విద్యకు శ్రీకారం చుట్టడం జరుగుతుంది అన్నారు అక్షరం అంటే క్షయము లేనిది అనగా నాశనము లేనిది అని అర్థం అందుకని ఇంత విశిష్టత కలిగిన అక్షరాలను ఈ పవిత్రమైన రోజున సరస్వతీ పూజ నిర్వహించి పలకపై అక్షరాలు దిద్దిస్తే వారికి మంచి జరుగుతుందనే విశ్వాసంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు ఈ వేడుకలో సరస్వతీ మాత వేషధారణలో విచ్చేసిన విద్యార్థిని అందరినీ ఆకర్షించింది అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి ఈకార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ దంపతులు మరియు చిన్నారుల తల్లిదండ్రులు సరస్వతీ దేవి పూజలో పాల్గొని విద్యార్థులకు మంచి విద్యను తెలివితేటలను ప్రసాదించాలని ఆ మాతను వేడుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ స్రవంతి నవీన్ చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో ఎస్ఐ ప్రసాద్‌కు ప్రశంసలు

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 14 అక్షరం న్యూస్:** రామగిరి పోలీస్ స్టేటన్ లో మూడేళ్ల పాటు విధులు నిర్వహించిన ఎస్ఐ కటికె రవి ప్రసాద్ ఇటీవల జరిగిన బదిలీల లో ఆయనను రామగుండం కమిషనరెట్కు వీఆర్ గా బదిలి అయ్యారు. తను ఇక్కడ ఎస్ఐ బాధ్యత లు చేపట్టిన నాటి నుంచి బదిలి అయేంత వరకు పారదర్శకత తో విధులు నిర్వర్తించి శాంతి భద్రత ల పరిరక్షణ చేపట్టి నట్లు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు సోషల్ మీడియా వేదిక గా తమ ప్రశంస ల తో అభినందిస్తున్నారు.



## సీనియర్ పాత్రికేయునికి దక్కిన అరుదైన గౌరవం...

**-రిపోర్టర్ జబ్బర్ ఖాన్ ని సన్మానించిన మాజీ సర్పంచ్ ఎండి మంజూర్..**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 14 అక్షరం న్యూస్:** గుండారం గ్రామానికి చెందిన కమాన్పూర్ మండల సీనియర్ విలేఖరి జబ్బర్ ఖాన్ ను సన్మానించిన లొంక కేసారం తాజా మాజీ సర్పంచ్ ఎండి మంజూర్.ఇటీవల గోదావరిఖనిలో డాన్స్ మాస్టర్లు దేవా,వీర్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిట్ బిట్ డ్యాన్స్ అకాడామీ వార్షికోత్సవం కార్యక్రమంలో జబ్బర్ ఖాన్ ఉత్తమ విలేఖరిగా అవార్డు అందుకున్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రామగిరి మండలం లొంక కేసారం తాజా మాజీ సర్పంచ్ లిఎండి మంజూర్లి గారు సీనియర్ పాత్రికేయులు లిజబ్బర్ ఖాన్లి ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మంజూర్ మాట్లాడుతూ జబ్బర్ ఖాన్ గత 30 సంవత్సరాలుగా పాత్రికేయ రంగంలో ఉంటూ విశిష్ట సేవలు అందించారని అన్నారు.ఈమధ్య నూతనంగా నియామకమైన విలేఖరులు జబ్బర్ ఖాన్ ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. వారి వెంట ఎండి అలీం పాషా, మోయిజ్ పాషా,మోతిన్ ఖాన్, నేరెళ్ల ప్రదీప్ ఉన్నారు.

## పెద్దపల్లి ఏసిపిగా గజ్జి కృష్ణ



**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 14 అక్షరం న్యూస్:** పెద్దపల్లి అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గా గజ్జి కృష్ణ నియమిస్తూ ఈస్ట్ జోన్ ఐ జి ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ ఏసీపి గా పనిచేస్తున్న ఎడ్ల మహేష్ వేరేచోటికి బదిలీ అయ్యారు. పెద్దపల్లి జిల్లాలో గతంలో గజ్జి కృష్ణ కాల్వ శ్రీరాంపూర్, బసంత్ నగర్ కమాన్పూర్ ఎస్సై గా, మంథని, గోదావరిఖని సీఐగా పనిచేసిన అనుభవం ఉంది. ఈ ప్రాంతం పై అపార అనుభవం ఉన్న గజ్జి కృష్ణ పెద్దపల్లి ఏసీపి గా రావడం పట్ల ఈ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సేవా కార్యక్రమంలో ముందుండే గజ్జి కృష్ణ ఏ ప్రాంతంలో పనిచేసిన తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కాల్వ శ్రీరాంపూర్ ప్రాంతంలో పనిచేస్తున్న సమయంలో అక్కడ ఉన్న చెంచు వాళ్లకు గృహాలు నిర్మించి ప్రత్యేకత చాటుకున్నారు. అప్పుడున్న డిజిపి స్వరన్ జిత్ సేన్ చెంచు గృహాలను ప్రారంభించారు. ఒక తీవ్రవాద మారుమూల ప్రాంతంలో పనిచేస్తున్న ఎస్ఐ తాను చేస్తున్న సేవలకు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది. పెద్దపల్లి జిల్లాలో ఎస్సై, సీఐగా సేవలందించిన గజ్జి కృష్ణ మళ్ళీ పెద్దపల్లి ఏసీపీగా అవకాశం రావడం పట్ల ఈ ప్రాంత ప్రజలు ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అడవిపంది దాడిలో వ్యక్తి మృతి...

**- మరొకరికి తీవ్ర గాయాలు**

**మెదక్ /బ్యూరో/ చిలిపి చేడు/ ఫిబ్రవరి/ 14 ( అక్షరం న్యూస్):** మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలంలోని అజ్జమర్రి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పన్యాల పోచయ్య తండ్రియైన పన్యాల శంకరయ్య తండ్రి లింగమయ్య(59) అనే రైతుపై అడవి పంది దాడి చేసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శంకరయ్య బుధవారం ఫిబ్రవరి 14 ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్లగా చెట్ల పొదల్లో నుంచి వచ్చిన అడవి పంది ఒక్కసారిగా రైతు శంకరయ్య పై అమాంతం దాడి చేసింది. అది చూసిన స్థానికులు అడివి పందిని వెళ్లగొట్టగా అటుగా వెళుతున్న పంది మరో వ్యక్తి బ్యాగరీ బిక్షపతి(40) అతని పొలంలో పనిచేస్తుండగా వెనక నుండి వెళ్లి దాడి చేయడంతో బిక్షపతి కి కూడా తీవ్రంగా గాయాలయ్యాయి.ఈ దాడిలో తీవ్ర గాయాలైన శంకరయ్యను స్థానికులు చికిత్స నిమిత్తం నర్సాపూర్ ఆస్పత్రికి, బిక్షపతిని స్థానికంగా ఉన్న సిరిపురం ఆసుపత్రికి తరలించగా నర్సాపూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శంకరయ్య మరణించారని వైద్యులు ధ్రువీకరించడంతో బంధువులు కన్నీరుమున్నిరయ్యారు.అతని మరణవార్తతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మల్లు వెంకటేశ్వర్లు పార్థివదేహంతో పాడేమోసిన డిప్యూటీ సీఎం





**- అధికార ప్రతినిధి మల్లు రవి**

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 14 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఆయుష్ శాఖ అడిషనల్ డైరెక్టర్ మల్లు వెంకటేశ్వర్లుకు బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. తమ సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతులు జిల్లా కలెక్టర్ గౌతం , ఎమ్మెల్యే రామదాసు నాయక్ రాజకీయ పార్టీల నాయకులు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వగ్రామంలో డాక్టర్ మల్లు పార్థివ దేహంతో అంతిమయాత్ర నిర్వహించారు. అంతిమయాత్రలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ అధికార ప్రతినిధి మల్లు రవి పాడే మోశారు. అనంతరం గ్రామ సమీపంలోని మామిడి తోటలో మల్లు ఘాట్ నందు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ ఎంపీలు రాజయ్య, పోరిక బలరాం నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ పలువురు రాజకీయ ప్రముఖులు అధికారులు పాల్గొన్నారు.

# రామగుండంలో ముగిసిన రోడ్డు భద్రత మాసోత్సవాలు...

**- అత్యంత వేగంగా బండ్లు నడిపి విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దు.....**

**- హెల్మెట్ ధరించుకొని ప్రయాణం ముగించుకొని సురక్షితంగా ఇంటికి చేరండి.**

**- రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు.**

**- ప్రమాదానికి గురైన వారిని హాస్పటల్ కు చేర్పించి" గుడ్ సమారిటన్" అవార్డు పొందండి.**



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ ఫిబ్రవరి 14/ అక్షరం న్యూస్:** రోడ్డుపై వాహనాలు నడిపేవారు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ అధిక వేగంతో వెళ్లకుండా సురక్షితంగా ఇంటికి చేరుకొని మీ కుటుంబాలతో కలిసి జీవించాలంటూ రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు అన్నారు. రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో బుధవారం మధ్యాహ్నం జరిగిన విలేకరుల సమావేశంలో ఏసిపి నరసింహులు తో పాటు రామగుండం ట్రాఫిక్ సిఐ రవి ఎస్ఐ ఉదయ్ కుమార్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ జనవరి 17 నుండి ఫిబ్రవరి 14 వరకు రోడ్డు భద్రత మహోత్సవాలు రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించామని అలాగే రామగుండం సిపి పరిధిలోని రెండు జిల్లాలలో గల పోలీస్ స్టేషన్ల వద్ద ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏరియాలలో ఈ భద్రత మాస ఉత్సవాలను నిర్వహించి వాహనదారులకు ప్రత్యేకమైన నియమావళిని సెమినార్ల ద్వారా తెలియజేశామన్నారు ప్రధానంగా రోడ్డుపై ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ను ధరించి మీ గమ్యాలను సురక్షితంగా చేరుకోవాలని హెల్మెట్ ధరించడం అనేది మీ ప్రాణాలకు రక్షణ కల్పిస్తుంది తప్ప దానివల్ల ఎలాంటి ఇబ్బందులు జరగవని ఆయన తెలిపారు హెల్మెట్ పెట్టుకోవడంతో కొంతమంది ఏదో నామోషిగా ఫీల్ అవుతున్నారని అలా ఫీల్ కాకుండా తమ సురక్షితం కోసం హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు ఇందులో భాగంగా హెల్మెట్ ధరించి గోదావరిఖని ప్రధాన చౌరస్తా గుండా వెళ్తున్న ఒక వాహనదారున్ని రామగుండం ట్రాఫిక్ సీఐ ఎస్ఐ సిబ్బంది ఆపి అతనికి గులాబీ పువ్వు అందజేసి హెల్మెట్ వాడడం అనేది మీ రక్షణకు ముఖ్యమని కొనియాడారు అలాగే పెద్దపల్లి మంథని మంచిర్యాల్ గోదావరిఖని రామగుండం ఏరియాలలో భద్రత మహోత్సవాల దృష్ట్యా ఆటో డ్రైవర్లకు వాహనదారులకు డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహించి వారిలో ఒక చైతన్యాన్ని తీసుకురావడం జరిగిందన్నారు రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 సంవత్సరంలో 299 రోడ్డు ప్రమాదాలు జరిగి చనిపోగా 2023 నాటికి 229 మాత్రమే ప్రమాదాలు జరిగాయని చాలా వరకు అరికట్టడం జరిగాయని ఆయన తెలిపారు. ఈ రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువకులు అతివేగంతో వెళుతూ ప్రమాదాల గురై చనిపోయి వారి తల్లిదండ్రులకు జీవితాంతం బాధపడేలా శిక్ష విధించి వెళ్తున్నారని అతివేగం వెళ్లకుండా హెల్మెట్ ధరించి రోడ్డు నియమాలను పాటిస్తూ వెళ్లాలంటూ ఈ ప్రాంతంలోని పాఠశాలలు కళాశాలలు విద్యార్థులతో అవగాహన సదస్సులను నిర్వహించామని తెలిపారు దేశవ్యాప్తంగా చూసుకుంటే 2022 నాటికి ఒక లక్ష 68,000 మంది రోడ్డు ప్రమాదంలో మరణించి వారి తల్లిదండ్రులకు తీవ్ర బాధను మిగిల్చి వెళ్లారని మరో ఏడు లక్షల మంది వికలాంగులుగా ఈనాడు తమ ఇండ్లలో ఎటు వెళ్లని అచేతన స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆయన తెలిపారు ఇలాంటి పరిస్థితుల నుండి బయలు పడడం కొరకు డిజిపి రవిగుప్త ఈ భద్రత వారోత్సవాలను భద్రత మాసోత్సవాలగా ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ఎంతో కృషి చేస్తున్నారని వారు తెలిపారు రోడ్డుపై ప్రమాదం జరిగి రక్తమడుగులో కొట్టుకుంటూ, ఉన్న వారిని ఎవరైతే వెంటనే ఆసుపత్రికి తరలించి వారి భావి జీవితాన్ని కాపాడుతారు వారికి కొత్తగా ""గుడ్ సమా రిటన్ ""అనే పేరుతో వెంటనే వారికి అవార్డును ప్రకటిస్తున్నారని వారి సేవలను కొనియాడుతున్నారని అలాంటి పరిస్థితిలో ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా నరసింహులు తెలిపారు ఎవరు కూడా రోడ్డు ప్రమాదంలో చావు బతుకుల మధ్య ఉన్న వారిని తీసుకువెళ్తే మనపై కేసు అవుతుంది అని ఉన్న అపోహను పూర్తిగా విడనా డాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ విలేకరుల సమావేశంలో ట్రాఫిక్ సిఐ రవి ఎస్ఐ ఉదయ్ కుమార్లు పాల్గొన్నారు.

# వైభవంగా జ్ఞాన సరస్వతి దేవాలయ బ్రహ్మోత్సవాలు



**- 400 మందిచిన్నారులకు అక్షరాభ్యాసం**

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 14 (అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్ర సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తాలో గల శ్రీజ్ఞాన సరస్వతి దేవాలయ13వ వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రీ పంచమి,వసంత పంచమి రోజువిశేషంగా జరిగాయి. వసంతపంచమి,శ్రీపంచమి పర్వదినానీ పురస్కరించుకొని నాగర్ కర్నూల్ లోవెలిసిన జ్ఞాన్న సరస్వతి అమ్మవారి కృప కటాక్షాలు పొందుటకు ఈరోజుదేవాలయ ఆవరణలో 400కు పైగాచిన్నారులకు విశిష్ట, ప్రత్యేక,సాధారణ అక్షరాభ్యాసాలు చిన్నారుల తల్లిదండ్రులు చేయించారు. సకల విద్యాస్వరూపిణి, ఆదిపరాశక్తి,జ్ఞానప్రదాయని శ్రీ మహాసరస్వతి దేవి అమ్మవారి దర్శనంతో అన్ని విద్యలూ ప్రాప్తిస్తాయని,భక్తి పూర్వకంగా చిన్నారులుభక్తులు,మహిళలు,వేలాదిగాదర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు పి.నవీన్ కుమార్ వేదపండితుల అర్చక బృందంతో చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించుకున్న పిల్లలను వేద ఆశీర్వచనం చేశారు.జిల్లా కేంద్రం ,వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులు భక్తిశ్రద్ధలతో అధిక మొత్తంలో శ్రీసరస్వతి మాతను దర్శించుకున్నారు. దేవాలయ ప్రాంగణంలో శ్రీజ్ఞానసరస్వతి నిత్య అన్నదాన సత్రం వారిచే పాల్గొన్న భక్తులందరికీ మధ్యాహ్నం అన్న ప్రసాదాన్ని ఉచితంగా అందజేశారు.అన్నప్రసాదం ను 5వేల మందికి పైగా భక్తులు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆకారపు విశ్వనాథం,ప్రధాన కార్యదర్శిఎలిమే ఈశ్వరయ్య,కోశాధికారి దొడ్ల ఇందుమతి,కమిటీ సభ్యులు వలిశెట్టి శేఖర్ శివశంకర్,బాలస్వామి, దొడ్ల నారాయణరెడ్డి, వరలక్ష్మి,భూపాల్ రెడ్డి చంద్రకళ,పాండురంగయ్య సత్యసాయి సేవా సమితి సభ్యులు,యువత,వివిధ కన్వీనర్లు,భక్తులు,భజన మండలి సభ్యులు, మహిళలు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీవెంకటేశ్వర స్వామి,అమ్మవార్ల కళ్యాణోత్సవం

**- శ్రీవారి కల్యాణోత్సవంలో 295 దంపతులు .**

**- శ్రీస్వామివారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ దంపతులు.**

**- కళ్యాణ కర్తలకు తిరుమలస్వామివారి కళ్యాణ చిత్రపటం,లడ్డు ప్రసాదాన్ని అందజేసిన చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి.**



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 14(అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా బిజీనెపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామం లో1962వెలిసిన శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం బుధవారం కన్నుల పండుగగా జరిగింది.శ్రీ వారి సామూహిక కళ్యాణం ఉత్సవంలో వివిధ ప్రాంతాల నుండి 295 మంది దంపతులుకళ్యాణోత్సవ ఆర్జిత కైంకర్యాసేవలో పాల్గొన్నారు. కళ్యాణోత్సవ కైంకర్యంలో వేద పండితులు అర్చక బృందం వారి ఆధ్వర్యంలో స్వామివారికి ఎదుర్కొల్లు, విశ్వక్సేనఆరాధన,పుణ్యా వచనం,రక్షాబంధనం యజ్ఞోపవీతధారణ, మధుపర్కం,కన్యాదానం మాంగల్యధారణం,మాల మార్పిడి,తలంబ్రాలు వారనంమాయురం, ఆశీర్వాదం,తీర్థ ప్రసాదాల గోష్టి వేదమంత్రోచ్చరణాల మధ్య,భజాభజంత్రీలు,మంగళ వాయిద్యాల మధ్య ప్రత్యేకంగా నిర్వహించారు.దేవాలయ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి స్వామి వారిని దర్శించుకున్న నాగర్ కర్నూల్ జిల్లాపోలీస్ సూపర్డెంట్ గైక్వడ్ వైభవ్ రఘునాథ్ దంపతులను శాలులతో సత్కరించి తిరుమల శ్రీవారిలడ్డు ప్రసాదాన్ని అందజేశారు.కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈరోజు జరిగిన స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఆర్జిత సేవాభక్తులకు తిరుమలతిరుపతి నుండి తీసుకొచ్చిన శ్రీవారిలడ్డు ప్రసాదం,శ్రీవారి కళ్యాణ చిత్రపటాన్ని ప్రత్యేకంగా కళ్యాణకర్తలకు అందజేశారు.దేవాలయ కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన అన్నప్రసాదాన్ని వేలాదిగా పాల్గొన్నభక్తులు స్వీకరించారు.ఈకార్యక్రమంలో వేద పండిత అర్చకబృందం విజయరాఘవా చార్యులు,కొరవి రామానుజాచార్యులు, జయంత్,శుక్ల,అరవింద్, చక్రవర్తి,ఆలయ చైర్మన్ జున్న శేఖర్ రెడ్డి,కార్యనిర్వాణాధికారి సిహెచ్ రంగారావు,ఎంపీపీ పుప్పాల శ్రీనివాస్ గౌడ్, గోవిందులావణ్య,నాగరాజ్ సభ్యులుగోపాలస్వామి, సురేందర్,బాలస్వామి,ఆలయ సిబ్బంది శివకుమార్,బాబయ్య, స్వామివారి సేవకులు జగదీష్,వివిధ ప్రాంతాలనుండి భక్తులు,మహిళలు,వేలాదిగా పాల్గొన్నారు.

## వివేకానంద పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ జనవరి -14 (అక్షరం న్యూస్):** జిల్లా కేంద్రంలోని స్థానిక అశోక్ నగర్ లో ని వివేకానంద విధ్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో "వసంత పంచమి" పురస్కరించుకొని పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం వేదపండితులచే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులను పలక బలపం,పూల మాలలతో అలంకరించి ఓం సరస్వతి యా నమః మంత్రోచ్చారణ తో నూతనంగా అక్షర భ్యాసం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పాఠశాల విద్యార్థులు, తల్లి దండ్రులు, నూతన అక్షరాభ్యాస శ్రీకార చిన్నారులు మరియు పాఠశాల కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్,ప్రిన్సిపాల్ బుచ్చారావు, మహేందర్ రెడ్డి ,మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంసిపిఐ (యు) నాయకులు తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి





**శేరిలింగంపల్లి ఫిబ్రవరి 14 అక్షరం ప్రతినిధి:** మియాపూర్ డివిజన్ పరిధిలో అమరజీవి ఎంసిపిఐ యు నాయకులు కామ్రేడ్ తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఎం.ఏ నగర్ లో పార్టీ కార్యాలయం తాండ్ర రామచంద్రయ్య స్మారక భవన్ వద్ద అభిమానులు , పార్టీ నేతలు నిర్వహించిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ సిపిఎం ఇంచార్జి నాయకులు చల్లా శోభన్ పాల్గోని ఆయనకి ఘనమైన నివాళి అర్పించారు తాండ్ర కుమార్ నగరంలో కి వలస వచ్చిన పేద మధ్యతరగతి ప్రజల హక్కుల కోసం ఇళ్ల స్థలాల కోసం అవిశ్రాంత పోరాటాలు చేసి ప్రజల భాగస్వామ్యంతో విజయ వంతం చేసిన అరుణ పతాక ముద్దు బిడ్డ కామ్రేడ్ అమరజీవి తాండ్ర కుమార్ అని అయన సాహెూసోపేతమైన సేవలను ప్రజలు చిర స్మర నీయంగా గుర్తుంచుకుంటారని దాదాపు గా పదుల సంఖ్యలో పేదల నివాసం ఉంటున్న బస్తీ, కాలనీల రూపకల్పనలో అయన ఎం సిపిఐ యు పార్టీ తరుపున విశిష్ఠ సేవలను అందించిన పోరాటాల ఘని అని అన్నారు. ఎం.ఎ నగర్ లో నీ అయన స్మారక స్థూపం కి ఘన నివాళులు అర్పించారు . ఈ కార్య క్రమంలో లో ఎంసిపిఐ యు నాయకులు మద్దికాయల అశోక్ ఓంకార్, మైదం శెట్టి రమేష్, అనీల్ కుమార్, వనం సుధాకర్ , దశరథ్ నాయక్, పల్లె మురళీ, దప్పు రాములు, కొడిపాక రాజు, కర్ర దానయ్య, తుకారాం నాయక్ లు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో వైద్య సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొనాలి




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఫిబ్రవరి 14:** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఈ నెల 16(శుక్రవారం)న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్య క్రమంలో వైద్య సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొనాలని ఐఎన్టీయుసీ (3194) జిల్లా అధ్యక్షుడు ఏ.విష్ణువర్ధన్ రెడ్డి కోరారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పిహెచ్సి సూపర్వైజర్ బిక్కునాయక్ ఐఎన్టీయుసీ నాయకులు బుధవారంసమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమాదేవి. ఆశ వర్కర్ల యూనియన్ మండల కమిటీ సభ్యులు ఎలిషా, యాకమ్మ, ఎలేంద్ర, అరుణ, దయామణి, జ్యోతి, రజిత, అమరావతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 14 (అక్షరంన్యూస్):** ఖమ్మం పట్టణంలోని 30వ డివిజన్ లో గల బాదె జ్యోతి ఆధ్వర్యంలో సత్య మార్గం ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం బొమ్మ ఉదయ్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా సాదు రమేష్ రెడ్డి , తల్లడ రమేష్ విచ్చేసి ప్రారంభించారు.. ఈ యొక్క కార్యక్రమానికి కల్వకుంట్ల గోపాల్, బోడేపూడి రాజా, పోలురి రమేష్ ,బుర్లే లక్ష్మి నారాయణ, చట్టు మంగ , వాసం శెట్టి భరత్ , అర్వపల్లి శివ ,లింగం పల్లి సైదులు ,యమ్మని మహేష్ , దమళ్ళ సూర్య , 30వ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికార సమితి జిల్లా ప్రచార కార్యదర్శిగా చింతకింది



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 14:** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పద్మశాలి జిల్లా నాయకుడు చింతకింది కృష్ణమూర్తి నేతను జనగామ జిల్లా బీసీ రాజ్యాధికార సమితి ప్రచార కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు జాతీయ నేత దాసు సురేష్ నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూబీసీలకు రాజ్యాధికారం దిశగా పనిచేస్తానని జిల్లా వ్యాప్తంగా మండల కమిటీలను ఏర్పాటు చేస్తూ పార్టీని మరింత బలపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. తరతరాలుగా ఎన్ని ప్రభుత్వాలు మారిన కూడా బీసీలను పట్టించుకోవడం లేదని. బిసిల పట్ల వివక్షత చూపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన నియమానికి సహకరించిన తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జాతీయ నేత దాసు సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# సీతమ్మ తల్లి జన్మకు.. సమ్మక్క పుట్టుకకు పోలికుందా..?

### మేడారం సమ్మక్క పుట్టిందెక్కడ...? చరిత్రపై శీర్షిక





**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 14(అక్షరం న్యూస్):** రామాయణంలో సీతమ్మ తల్లి జన్మకు.. మేడారం సమ్మక్క పుట్టుకకు పోలికుందా..? సీతమ్మ తల్లి.. సమ్మక్క తల్లి.. ఇద్దరి జన్మకు ఉన్న సారూప్యత ఏంటి..? నానారకాల కథలు ప్రాచుర్యంలో ఉన్నప్పటికీ అసలు సమ్మక్క తల్లి పుట్టిందెక్కడ.......

: మేడారం మహాజాతర సమీపిస్తున్న వేళ చాలామంది మదిలో మెదిలే ప్రశ్నే ఇది. ఈ ప్రశ్నకు చాలామంది చరిత్రకారులు, పరిశోధకుల వద్ద సమాధానం లేకపోవడం గమనార్హం. భూదేవి కుమార్తెగా పేరున్న సీతమ్మ తల్లికి.. సమ్మక్కకు ఉన్న సంబంధం ఏంటి.. అసలు సమ్మక్క జన్మ గురించి ఏఏ కథలు ప్రచారంలో ఉన్నాయో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

**భూదేవి కుమార్తె సీత..**

రామాయణంలో సీతమ్మ తల్లి భూదేవి కుమార్తె.. కాగా మేడారం సమ్మక్కకు సంబంధించిన ఓ కథలో కూడా సమ్మక్కను భూదేవి కుమార్తెగానే అభివర్ణిస్తున్నారు. రామాయణం ప్రకారం మిథిలాపుర రాజైన జనకమహారాజు ఒకానొక సమయంలో భూమి దున్నుతున్న సమయంలో ఏదో అడ్డు తగిలి నాగలి ముందుకు కదలకుండా ఆగిపోతుంది. ఎంత ప్రయత్నించినా నాగలి కొంచెం కూడా కదలకుండా ఆగిపోవడంతో జనక మహారాజు వెంటనే వచ్చి నాగలి కర్రును పరిశీలిస్తాడు. నాగలికి ఏదో అడ్డుతగిలిందని గమనించి వెంటనే అక్కడ మట్టిని తోడగా.. ఒక పెట్టె కనిపిస్తుంది. ఆ పెట్టెను బయటకు తీసి, తెరచి చూడటంతో అందులో ఒక పసిపాప దర్శనిమిస్తుంది. దీంతో జనక మహారాజు ఆ పసిపాపను చేతుల్లోకి తీసుకుని, ఇంటికి తీసుకెళ్తాడు. పసిపాపకు సీతాదేవి అని నామకరణం చేసి, అల్లారుముద్దుగా పెంచుతాడు. నాగలితో దున్నుతుంటే భూమి లోపల దొరికింది కాబట్టి సీతను భూదేవి కుమార్తె అని కూడా అంటుంటారు. ఈ నేపథ్యంలోనే

**సమ్మక్క కూడా భూదేవి బిడ్డేనా..?**

సమ్మక్క పుట్టుక గురించి రెండు, మూడు కథలు ప్రచారంలో ఉండగా.. అందులో ఒక కథ సీత జన్మకు అత్యంత దగ్గర పోలికను కలిగి ఉంది. చరిత్రకారులు, కొందరు పూర్వీకులు చెబుతున్న ప్రకారం.. ములుగు జిల్లాలోని బయ్యక్కపేటలో ఆదివాసీ కోయ తెగకు చెందిన చందా వంశస్తులున్నారు. సమ్మక్కను తమ వంశపు ఆడబిడ్డగా ఇక్కడి చందా వంశస్తులు చెబుతుంటారు. పూర్వం రాయిబండరాజు పెద్ద భార్య చందా బోయిరాలు ఒకరోజు దుంపల కోసం అడవిలోని కంకవనానికి వెళ్తుంది. అక్కడ ఎల్లేరు గడ్డ కోసం తవ్వుతుండగా గడ్డపారకు ఏదో గట్టి వస్తువు తగిలింది. దీంతో చందాబోయిరాలు ఆ మట్టిని పక్కకు తవ్వి చూడగా అందులో ఓ పెట్టె కనిపించింది. అనంతరం ఆ పెట్టెను తెరచి చూడగా అందులో పసిపాప కనిపించింది. సంతానం లేని తనకు భూమాత బిడ్డను ప్రసాదించిందని సంతోషంగా పసిపాపను ఇంటికి తీసుకెళ్లి బిడ్డకు సమ్మక్క అని నామకరణం చేసి సాదుకున్నారని చందా వంశస్తులు చెబుతుంటారు. దీంతోనే సమ్మక్క బయ్యక్కపేట బిడ్డ అని పూర్వీకులు వాదిస్తుంటారు. ఆ తర్వాత కాకతీయులతో యుద్ధం తరువాత మేడారం జాతరను మొదట బయ్యక్కపేటలోనే నిర్వహించేవారు. సమ్మక్క%--%సారలమ్మను దేవతలుగా ప్రతిష్టించుకుని కొలిచేవారు. ఇదే గ్రామానికి చెందిన సిద్దబోయిన వంశస్తులు కూడా అమ్మవార్లను కొలిచేవారు. కానీ 1962 తరువాత పరిణామాల నేపథ్యంలో చందా వంశస్తులు కరువు కాటకాలతో జాతర నిర్వహించలేకపోయారు. ఈ మేరకు సిద్దబోయిన వంశస్తులతో ఒప్పందం మేరకు అప్పటినుంచి జాతరను మేడారంలోనే నిర్వహిస్తున్నారు. కాగా ప్రతి జాతర సమయంలో బయ్యక్కపేట పూజారులు ఒడిబియ్యం, చీర, సారె సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ రెండు కథల ప్రకారం సీతమ్మ తల్లి, సమ్మక్క తల్లి.. ఇద్దరి జన్మల మధ్య సారూప్యం ఉండటంతో సమ్మక్కను కూడా కొందరు భూదేవి కుమార్తెగానే భావిస్తూ కథలు చెబుతుంటారు.

**ప్రచారంలో మరికొన్ని కథలు...**

సమ్మక్క పుట్టుక గురించి ఒక్కోచోట ఒక్కో రకమైన కథ ప్రచారంలో ఉంది. ములుగు జిల్లా బయ్యక్కపేటనే సమ్మక్క తల్లి జన్మస్థలమని కొందరు అంటుండగా.. జగిత్యాల జిల్లా పొలవాస అని మరికొందరు అంటున్నారు. ఇంకొందరేమో సమ్మక్క తల్లి పుట్టింది ప్రస్తుత హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని అగ్రంపహడ్ అని కూడా చెబుతుంటే.. సమ్మక్క తల్లి ఛత్తీస్ గడ్ లోనే పుట్టిందని అక్కడి జనాల ప్రచారంలో కూడా ఉంది.

**పొలవాసలో పుట్టిందా..?**

కరీంనగర్ జిల్లా జగిత్యాలలోని 'పొలవాస'ను 12వ శతాబ్దంలో గిరిజన దొర మేడరాజు పాలించాడు. వేట కోసం అడవికి వెళ్లిన ఆయనకు పులుల మధ్యన, దివ్యకాంతులతో ఒక పుట్ట మీద పసిపాప కనిపించగా తెచ్చి సమ్మక్క అని పేరు పెట్టారు. ఆ పసిపాప రాజ్యంలో కాలుమోసిన తరువాత అక్కడ అన్నీ శుభాలే జరిగాయని పూర్వీకులు చెబుతుంటారు. ఈ కథ చాలాచోట్లా ప్రచారంలో ఉండగా సమ్మక్క జన్మ స్థలం పొలవాస అనే వాదనలు వినిపిస్తుంటాయి. కాగా సమ్మక్కను పెంచి పెద్ద చేసిన అనంతరం మేడరాజు తన మేనల్లుడైన మేడారం ప్రాంతాన్ని పరిపాలించే పగిడిద్దరాజుకు ఇచ్చి పెళ్లి జరిపించాడు. వీరికి సారలమ్మ, నాగులమ్మ కుమార్తెలు, జంపన్న అనే కుమారుడు పుట్టారు. సారలమ్మకు గోవిందరాజులుతో వివాహం జరిగింది.

ఆ తరువాత కాకతీయ రాజు ప్రతాపరుద్రుడు రాజ్య కాంక్షతో మేడారంపై దండెత్తగా.. మేడరాజు మేడారానికి వెళ్లి అజ్ఞాతంలోకి చేరుతాడు. ఇక పోరులో పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవిందరాజులు వీరమరణం పొందారు. జంపన్న సంపెంగ వాగులో దూకి చనిపోయాడు. సమ్మక్క తీవ్ర గాయాలతో శత్రువులను హతమార్చుతూ మేడారానికి తూర్పు దిశగా ఉన్న చిలకలగుట్ట వైపు సాగుతూ అదృశ్యమైంది.

**అగ్రంపహడ్.. చత్తీస్ గడ్..?**

ఇప్పటికే సమ్మక్క పుట్టింది బయ్యక్కపేటనా లేదా పొలవాసనా అనే గందరగోళం ఉండగా అసలు సమ్మక్క పుట్టింది హనుమకొండ జిల్లాలోని అగ్రంపహడ్ గ్రామమేనని అక్కడి పూర్వీకులు చెబుతున్నారు. సమ్మక్క జన్మ స్థలం అగ్రం పహడ్ అనే భావనతో ఇక్కడ మేడారం తరువాత మేడారం అంతటి స్థాయిలో జాతర నిర్వహిస్తుంటారు. ఇక్కడికి ప్రతి జాతర సమయంలో 50 లక్షల నుంచి 60 లక్షల మంది వరకు భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటుంటారు. ఛత్తీస్ గడ్ లోని కొందరు ఆదివాసీలు మాత్రం సమ్మక్క తమ ప్రాంతానికి చెందిన ఆడబిడ్డేనని చెబుతుంటారు. సమ్మక్క ఛత్తీస్ గడ్ లో పుట్టి, మేడారానికి వచ్చిందని అక్కడి ప్రాంతంలో మరో రకమైన కథను ప్రచారం చేశారు. దీంతోనే సమ్మక్క ఎక్కడ పుట్టిందనే విషయంపై నానారకాల కథలు ప్రచారంలోకి వచ్చాయి.బయ్యక్కపేట లేదా పొలవాస ఈ రెండు ప్రాంతాల్లోనే సమ్మక్క పుట్టిందనే చాలామంది చరిత్రకారులు బలంగా చెబుతుండటం గమనార్హం. వాస్తవానికి సమ్మక్క పుట్టుక గురించి కచ్చితమైన పరిశోధనలు జరగకపోగా.. ఆ తల్లి జన్మకు సంబంధించి లిఖితపూర్వక ఆధారాలు, శాసనాలు ఏమీ లేవని చరిత్రకారులు కూడా చెబుతున్నారు.



# రామగుండం కార్పొరేషన్ కమిషనర్ బదిలీ....

- ఆరు నెలలకే బదిలీ వేటుబడిన కమిషనర్ నాగేశ్వర్...
- రామగుండం కార్పొరేషన్ కొత్త కమిషనర్ గా సిహెచ్ శ్రీకాంత్.



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ ఫిబ్రవరి 14/ అక్షరం న్యూస్:** రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి ఉన్నత స్థాయిలో ఆఫీసర్స్ ఇక్కడికి బదిలీపై రావడం అనేది ఒక గగనంగా మారింది ఆగస్టు 2023లో రామగుండం కార్పొరేషన్ కు బదిలీపై కమిషనర్ గా నాగేశ్వర్ వచ్చి పదవి బాధ్యతలు చేపట్టారు ఆరు నెలల కాలం తన పరిధిలో తనకు వుండే అధికారాలు ఇక్కడి రాజకీయ నాయకుల మనోభావాలను అర్థం చేసుకొని ఒక పద్ధతి ప్రకారం గా కార్పొరేషన్ నుతన అధికారాలతో అభివృద్ధి చెందిస్తామన్న తరుణంలో పార్లమెంటుకు జరిగే ఎంపీ సాధారణ ఎన్నికల దృష్ట్యా నాగేశ్వర్ తిరిగి హైదరాబాద్ జిహెచ్ఎంసి కి బదిలీ అయ్యారు ఈ బదిలీ ఉత్తర్వులను బుధవారం తీసుకొని రిలీవైనారు ఆయన స్థానంలో రామగుండం కమిషనర్ గా సిహెచ్ శ్రీకాంత్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది నాగేశ్వర్ కంటే ముందు ఖాళీ ఏర్పడిన రామగుండం కమిషనర్ గా రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు అధికారులను బదిలీ చేసినప్పటికీ ఇక్కడ ఉండే రాజకీయ ఒత్తిళ్లు రాజకీయ పరిణామాలను గమనించిన ఏ అధికారి కూడా కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టడానికి నిరాకరించారు చివరిగా నాగేశ్వర్ కమిషనర్ బాధ్యతలు చేపట్టి అనతి కాలంలోనే సాధారణ ఎన్నికల దృష్ట్యా బదిలీ కావడం మరో కొత్త అధికారి కమిషనర్ గా రావడం ఈ ప్రాంతానికి ఒక ప్రత్యేకతగా మారింది.

# మల్లు వెంకటేశ్వర్లుకు నివాళులర్పించిన డాక్టర్ లోకేష్ యాదవ్ ...





**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 14 (అక్షరంన్యూస్):** డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ మల్లు రవి సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, స్ట్రాటజీ కమిటీ మెంబర్ డాక్టర్ లోకేష్ యాదవ్ బుధవారం మృతి పట్ల సంతాపం తెలిపారు. హైదరాబాద్ లోని ఏఐజీ హాస్పిటల్ లో ఆనారోగ్యంతో మరణించిన మల్లు వెంకటేశ్వర్లు భౌతిక దేహానికి ఖమ్మం జిల్లా వైరాలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ, స్ట్రాటజీ కమిటీ మెంబర్ డాక్టర్ లోకేష్ యాదవ్ నివాళులు అర్పించి ఆకస్మిక మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి బాధాకరమని అన్నారు. నివాళులర్పించిన వారిలో ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# ఘనంగా ముగిసిన రవాణా వారోత్సవాలు..





**- ఖమ్మం రవాణా శాఖ అధికారి ఎండి గౌస్ పాషా**

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 14 (అక్షరంన్యూస్):** గత నెలరోజులుగా జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వారి ఆదేశాలతో జిల్లాలో వివిధ రూపాల్లో నెలరోజుల పాటు ప్రజలకు ప్రయాణికులకు సందర్భంగా హెల్మెట్ల గురించి ,సీటు బెల్టు, ఓవర్ స్పీడ్, ఓవర్లోడు ల గురించి జీపు ద్వారా అవగాహన కల్పించి బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యాలయంలో మీటింగ్ ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నెలరోజుల పాటు మాస ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రాణాలను, కుటుంబాలను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్
ఏ. వరప్రసాద్, సీనియర్ ఏవోలు జాహిద్ అలీ ,సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ ,సంతోష్, రత్నరాజు నదీమ్ ,రెడ్డి కానిస్టేబుల్ సరిత హొంగార్డ్లు, అలీ ,అన్వర్, ప్రభాకర్ ,సెక్యూరిటీ, శ్రీనివాస్, కార్మిక సంఘాలు ఆటో, ట్రాక్టర్, లారీ ,కార్ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.



# కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలి..



**- ఎల్‌హెచ్‌పిఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్**

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 14 (అక్షరంన్యూస్):** ఏనుకూరు మండల అధ్యక్షుడు ధరావత్ నగేష్ నాయక్. ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం దశరథ్ నాయక్ మాట్లాడుతూ ఫిబ్రవరి 19వ తారీఖు నాడు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కలెక్టరేట్ ముట్టడికి జయప్రదం చేయాలని గిరిజన నాయకులు. మేధావులు. రాజకీయ నాయకులు. ఖమ్మం జిల్లా నుండి ప్రజలు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లాలని వారు కోరారు. అదేవిధంగా డి ఎం హెచ్ ఓ డిప్టేషన్ రద్దు చేసి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడురాజేష్ నాయక్ పైఅక్రమ కేసును ఎత్తేయాలి.వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శిరీష భద్రాచలం అడిషనల్ (ట్రైబల్) గా కొనసాగుతూ ముగ్గురు అమాయక గిరిజన యువతలను ఉద్యోగాల పేర మోసం చేసిన డాక్టర్ శిరీష పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి వారు కోరారు.
భద్రాచలం అడిషనల్ (ట్రైబల్ గా) ఉన్నసమయంలో ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా ఒకొక్కరి వద్ద నుండి భారీ స్థాయిలో ముడుపులు తీసుకుని ముగ్గురు గిరిజన అభ్యర్థుల వద్ద నుండి అక్రమ వసూళ్లకు పాల్పడి కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులుగా నియామకపు ఉత్తర్వులు ఇవ్వడం జరిగినది. ఇట్టి విషయము దినపత్రికల్లో వార్త ప్రచురితమవడంతో వారిని విధుల నుండి తొలగించడం జరిగినది. తద్వారా డాక్టర్ జెవిఎల్ శిరీష విధులను దుర్వినియోగం చేయడమే కాకుండా అవినీతికి పాల్పడి అమాయక గిరిజన అభ్యర్థులను మోసం చేయడం జరిగినది. ఇట్టి విషయమై పూర్తి విచారణ జరిపించి ఆమెపై చట్టపరమైన చర్యలు, శాఖ పరమైన చర్యలు తీసుకుని అమాయక గిరిజనులకు న్యాయం చేయగలరని విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా జీవో నెంబర్ 606, తేదీ 21 అక్టోబర్2021న తెలంగాణ ప్రభుత్వం హెల్త్ మెడికల్%ఄ% వెల్ఫేర్ (బి) డిపార్ట్మెంట్ ద్వారా అడిషనల్ డిఎంహెచ్వో గా పొందిన డాక్టర్ దయానంద స్వామిని అక్రమంగా, అన్యాయంగా, కక్షపూరితంగా ప్రభుత్వ జీవో ని సైతం తుంగలో తొక్కి డాక్టర్ దయానంద స్వామిని ఇంచార్జ్ గా ఉత్తర్వులు జారీ చేసి ఎటువంటి అనుమతులు లేకుండా తనంతట తాను స్వయంగ అక్రమముగా భద్రాచలం అడిషనల్ (ట్రైబల్ గా) నియామకం శిరీష పొందడం జరిగినది. పై అంశాలపై సమగ్రమైన విచారణ జరిపించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, ఏన్కూరు మండల అధ్యక్షుడు నగేష్ నాయక్,. దోలిబాయి శివ నాయక్, రమేష్ నాయక్, కృష్ణా నాయక్, రవి నాయక్, తుల్జా నాయక్, శేఖర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.టి.ఐ హెచ్ఆర్సీ కమిషనర్లను వెంటనే నియమించాలి

**-రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఎన్ హెచ్ ఆర్‌సి రాష్ట్ర కమిటీ మెంబర్ ఒడేటి చంద్రశేఖర్ రెడ్డి**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 14 అక్షరం న్యూస్:** ప్రజాసమస్యలను నీరుగార్చడానికే జాప్యం చేస్తున్నారంటూ ఆవేదన భారత రాజ్యాంగం కల్పించిన పేద ప్రజల బ్రహ్మాస్త్రమైన సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) రాష్ట్ర కమిషనర్ ను మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా చూడాల్సిన మానవ హక్కుల కమిషన్ హెచ్ఆర్సీలో కమిషనర్లను వెంటనే నియమించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర కమిటీ మెంబర్ ఒడేటి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రామగిరి మండల కేంద్రం లో ఎస్.శ్రీనివాస్ మండలఅధ్యక్షతన రాష్ట్ర ఈసీ సభ్యులు ఒడేటి చంద్రశేఖర్ రెడ్డి లతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర ఈసీ మెంబర్ ఒడేటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలం నుండి రాష్ట్ర సమాచార హక్కు చట్టం శాఖలో కమిషనర్ లేక సెక్షన్ 19(3) ప్రకారం పరిష్కరించవలసిన సమస్యలు, దరఖాస్తులు ఎన్నో పెండింగ్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మానవ హక్కుల ఉల్లంఘన, అధికార దుర్వినియోగాలు జరిగినప్పుడు ఏకైక పరిష్కార కేంద్రమైన హెచ్ఆర్సిలో కూడా కమిషనర్లను నియమించకపోవడం హక్కులను కాలరాయడమేనని అన్నారు. ప్రభుత్వ పాలన వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ మరియు హెచ్ఆర్సీ ల ఆవశ్యకత ఎంతో ఉందని డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య స్పష్టం చేశారు. గత ప్రభుత్వ పాలన కాలంలో లోటుపాట్లను కప్పిపుచ్చడానికే ఈ రెండు శాఖలను నిర్వీర్యం చేశారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ రెండు శాఖలలో కమిషనర్లను నియమించాలని ఒడేటి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అవసరమైతే 33 జిల్లాల నుంచి జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా విజ్ఞప్తులను ప్రభుత్వానికి తెలియజేస్తామని స్పష్టం చేశారు. సమర్థులైన రిటైర్డ్ జడ్జిలను ఈ రెండు శాఖలకు కమిషనర్లుగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# 5 సం" లోపు పిల్లలందరికి పోలీయో చుక్కలు వెపించాలి

**- మార్చి 2వ తారికు రాత్రి 12 గంటల నుండే పోలియో కేంద్రాలు ప్రారంభం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి : డా.శిరీష**




**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఫిబ్రవరి.14/ అక్షరం న్యూస్ :** మార్చి 2వ తారికు అర్ధరాత్రి 12 గంటల నుండే పోలియో కేంద్రాలు ప్రారంభమవుతాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె.వి.ఎల్ శిరీష అన్నారు. బుధవారం పాల్వంచ గ్రాండ్ వజ్రా హాల్ నందు జిల్లా వైద్యధికారి డా. శిరీష శిరీష అధ్యక్షతన జిల్లాలోని అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు, పర్యవేక్షకులకు రోగనిరోధకత, టీకాలు మరియు జాతీయ పోలియో కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూ.హెచ్.ఓ సర్వేలెన్స్ వైద్య అధికారి డా.ప్రశాంత్ మరియు డా.బాలాజీ డి.ఐ. ఓ , ఎం.సి.హెచ్ రామవరం పిల్లల వైద్య నిపుణులు డా.వీరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగనిరోధకత, టీకాలు మరియు జాతీయ పోలియో కార్యక్రమం మార్చ్ 03.2024 న జిల్లాలో ప్రారంభమవుతాయని , ఇందులో భాగంగానే అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలీయో చుక్కలు తప్పనిసరిగా వేయించవలెనని పిలుపునిచ్చారు. సమస్యాత్మక ప్రాంతలను గుర్తించి సూక్ష్మ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ లలో మార్చ్ 02.03.2024 న మధ్య రాత్రి 12 గం నుండే పోలియో కేంద్రాలు ప్రారంభిస్తారని, పోలియో కార్యక్రమానికి తగినంత వ్యాక్సిన్ మరియు ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని సూచించారు . నవజాత శిశువులు మరియి చిన్న పిల్లలలో సంభవించు వ్యాధుల పట్ల తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొనే బృందాలకు పోలియో కార్యక్రమ నిర్వహణ, నివేదికల గురించి శిక్షణ ఇచ్చారు..

## సమ్మక్క-సారలమ్మలకు ఎత్తు బంగారం



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 14 (అక్షరం న్యూస్):** ఈ నెల 21 నుంచి 24 వ తేదీ వరకు సమ్మక్క-సారలమ్మల జాతర నేపథ్యంలో భక్తులు ముందస్తు మొక్కులు తీర్చుకుంటున్నారు. ఈ మేరకు మండలంలోని ముల్కనూరు లో బంగారం (బెల్లం) కొనుగోలు చేస్తూ కనిపించారు. భక్తులు ఎత్తు బంగారం తూకం వేసుకొని ఇళ్లకు బయలుదేరారు. ఏ దుకాణం ముందు చూసినా సందడి వాతావరణం నెలకొంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని సమ్మక్క సారలమ్మ జాతర మినీ మేడారంగా పేరుగాంచింది. ఈ జాతరకు 45 ఏండ్ల చరిత్ర ఉంది. సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో తల్లుల గద్దెల వద్ద జాతర పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ మాడుగుల వీరస్వామి తెలిపారు.

## రాజ్యసభ సభ్యులుగా రేణుకా చౌదరి నియామకం పట్ల దీవెల కృష్ణయ్య హర్షం..



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 14 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యురాలుగా మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరిని నియమిస్తున్న సందర్భంగా వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దీవెల కృష్ణయ్య బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గేకి, ప్రియాంక గాంధీకి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపదాస్ మున్షీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ కేంద్రమంత్రిగా, ఎంపీగా, రేణుక చౌదరి రాష్ట్రంలో అనేక ఉన్నత పదవులను అధిరోహించారని గుర్తు చేశారు. ఆమె ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతమవుతుందని ఆశభావం వ్యక్తం చేశారు.

## పిల్లల పెంపకం తల్లిదండ్రుల అద్భుతమైన కళ

**- పెద్దపల్లి సిఐ ఆర్ కృష్ణ**



**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 14 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలో వసంత పంచమి సామూహిక అక్షరాభ్యాస మహోత్సవంలో ఆర్.కృష్ణ,సర్కిల్ ఇన్స్పెక్టర్ నేటి సమాజంలో పిల్లల పెంపకం తల్లిదండ్రుల అద్భుతమైన కళ అని కొనియాడారు.ఈరోజు సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో జరిగిన అక్షరాభ్యాసంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి పేరెంట్ ఆశయాలు పిల్లలు ఎదిగి వారికి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న సందర్భంలో నెరవేరుతుందని అన్నారు.చిన్ననాటి నుంచి పిల్లలను సంస్కారవంతులుగా తయారు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.పిల్లలలో వాళ్ల అవసరాలను గుర్తించి సంపూర్ణ మూర్తిమత్వ వికాసము సాధించడానికి పాఠశాల ఉపయోగపడుతుందని తెలిపారు.పిల్లవాడిని ప్రయోజకుడిగా చేయడానికి మనవంతుగా వారి శారీరక ఆరోగ్యానికి సమతుల్య ఆహారము అందిస్తూ,ఆహ్లాదకరమైన గృహ వాతావరణము కుటుంబసభ్యులు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆచార్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసంలో పాల్గొన్న ప్రతి చిన్నారిని ఆశీర్వదిస్తూ, ప్రోత్సాహక బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.విజయ, కావేటి రాజగోపాల్,శశాంక్,డాక్టర్ జవ్వాజి రాజేష్,రవీందర్, వేణు,మూర్తి,ప్రధానాచార్యులు మంజుల తో పాటు అనేకమంది పిల్లలు %ఄ% పోషకులు పాల్గొన్నారు.

## 16న బంద్‌కు సహకారం అందించండి...

**- నగరంలోని ఇతర రాష్ట్రాల వ్యాపారస్తులు బంద్ కు మద్దతు ఇవ్వాలి...**




**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 14( అక్షరంన్యూస్):** బిజెపి ప్రభుత్వ వినాశకర విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం దేశవ్యాప్తంగా సమ్మెతో పాటు బంద్ జరగబోతోంది అని, బంద్ కు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ కోరారు. బుధవారం రేవంతి సెంటర్ రిలయన్స్ మాల్ కు బంద్ నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోవ సారి బిజెపి అధికారంలోకి వస్తే దేశంలో ప్రజలు భయంకరమైన పరిస్థితులు ఎదుర్కొంటారు అని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో అన్ని రంగాలను ప్రయివేటీకరణ చేసి ఆదానీ, అంబానీ కు దేశాన్ని అమ్ముతున్నారు అని ఆరోపించారు. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదు అని, నిరుద్యోగం పెరిగి దేశంలో అసమానతలు పెరిగాయి అని ఆరోపించారు. పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలు తగ్గాలంటే మోడీ దిగి పోవాలి అని తెలిపారు. మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బందు కు అన్ని వర్గాల ప్రజలు, వ్యాపార రంగాలు వారు సహకారం ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా ఖమ్మం నగరంలో మార్వాడీలు, రాజస్థానీలు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఖమ్మం నగరంలో వ్యాపారం చేస్తున్న చిన్న, పెద్ద వ్యాపారస్తులు బంద్ కు పూర్తి సహకారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, సిహెచ్ భద్రం, నారపోగు నాగేశ్వరరావు, మల్లికార్జున్ రెడ్డి, గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో వసంత పంచమి వేడుకలు



**కరీంనగర్, తిమ్మాపూర్ ఫిబ్రవరి 14 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అంగన్వాడి కేంద్రం టీచర్ కాసగోని స్వరూప ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీటీసీ పుప్పాల కనకయ్య, గ్రామ సెక్రెటరీ పద్మ, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సరస్వతి దేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించి వారిని ఆశీర్వదించారు.అనంతరం వసంత పంచమి ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో మాతృమూర్తులు, స్థానిక పెద్దలు పాల్గొన్నట్లు అంగన్వాడి కేంద్రం టీచర్ కాసగోని స్వరూప తెలియజేశారు.

## మహిళల ఆర్థిక స్వావలంబన కు నాబార్డ్ కృషి

- ఏజీఎం ఎల్. చంద్రశేఖర్



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 14 (అక్షరం న్యూస్):** మహిళల ఆర్థిక స్వావలంబన కు నాబార్డ్ కృషి చేస్తుందని నాబార్డ్ ఏజీఎం ఎల్.చంద్రశేఖర్ తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో నాబార్డు సహకారం తో స్పందన సేవా సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత మగ్గం వర్క్ శిక్షణ ఇస్తున్నట్టు సొసైటీ అధ్యక్షురాలు శోభారాణీ తెలిపారు. బుధవారం రోజున శిక్షణ కేంద్రాన్ని నాబార్డ్ ఎ.జి.ఎం. ఎల్. చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉండే మహిళల ఆర్థిక ఎదిగేందుకు నాబార్డ్ కృషి చేస్తుందన్నారు. మగ్గం వర్క్ శిక్షణ సమయం లో మహిళలకు రోజు రూ.50 చొప్పున పారితోషికం, భోజన సదుపాయం ఉంటుందని తెలిపారు. శిక్షణ అనంతరం మహిళలకు సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని, ఆ సర్టిఫికెట్ తో బ్యాంకులో రుణం పొంది, ఉపాధి ఏర్పరచుకోవచ్చని ముల్కనూర్ ఎస్బిఐ మేనేజర్ నాగరాజు తెలిపారు.

## రేణుక చౌదరి రాజ్యసభ సభ్యులుగా ఎంపికైనట్లు హర్షం వ్యక్తం చేసిన..

## టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కట్ల రంగారావు



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 14 (అక్షరంన్యూస్):** శ్రీమతి రేణుకా చౌదరి కి రాజ్యసభ సభ్యురాలిగా ఎంపిక చేసిన సందర్భంగా టి పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ. వైరా కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీమతి రేణుక చౌదరి కి రాజ్యసభ సభ్యురాలుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేయటం పట్ల వైరాలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి కార్యదర్శి, టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ కో కన్వీనర్, కట్ల రంగారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. రేపు మధ్యాహ్నం ఒంటిగంటకు హైదరాబాదులో అసెంబ్లీ ప్రాంగణంలో రాజ్యసభ సభ్యురాలుగా నామినేషన్ వేచిన సందర్భంగా వైరా నుండి భారీ స్థాయిలో కార్యకర్తలు బయలుదేరి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. రాజ్యసభ సభ్యురాలుగా ఎంపిక చేసిన సందర్భంగా శ్రీమతి సోనియా గాంధీ కి, రాహుల్ గాంధీ కి, మల్లికార్జున్ కర్గే కి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కార్యకర్తల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, కట్ల నాగరాజు, రేచర్ల పుల్లయ్య, నంద్రు నాగరాజు, గుత్తికొండ వీరబాబు, యామాల భాస్కర్, కంభంపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ని కలిసిన వైరా మున్సిపాలిటీ కమిషనర్ చి. హెచ్ వేణు ..



**ఖమ్మం/వైరా ఫిబ్రవరి 14 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ కొత్త కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన చి. హెచ్ వేణు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యదపుర్వకంగా కలిసి పుష్పగుచ్చం వైరా మున్సిపాలిటీ కమిషనర్ చి. హెచ్ వేణు అందించారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్ , ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ రాము తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 14 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ నెల 7 నుండి 15 వ తేదీ వరకు నిర్వహించిన పారిశుద్ధ్యం పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా భీమదేవరపల్లి మండలంలోని గ్రామాల్లో గ్రామ స్పెషల్ ఆఫీసర్ , పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. వారం రోజులుగా మండలంలో జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ లో పాల్గొని గ్రామాలను పరిశుభ్రపరిచిన పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ స్వచ్ఛమైన గ్రామాలుగా తీర్చిదిద్దడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య ప్రక్రియ ఒక్క రోజుతో ముగిసేది కాదని, ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. నేడు హనుమకొండ జిల్లా స్థాయిలో పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# న్యూ గీతాంజలిలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి14/అక్షరం న్యూస్:** మండల పరిధిలో న్యూ గీతాంజలి ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చాలా చక్కగా ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించడం జరిగింది. డిఈఓ గా ఇర్ఫాన్, మండల విద్యాధికారి గా నరేష్ మరియు కరస్పాండెంట్ గా లతీఫ్,ఉపాధ్యాయురాలుగా షాహిన్,సానియా,తాహసిన్,శిరీష,వైష్ణవి, ఉపాధ్యాయులుగా ఇర్ఫాన్ ,శివకృష్ణ,నరేంద్ర, రామకృష్ణ,రమేష్,శివరెడ్డి,శివ గణేష్,గణేష్,చంద్రశేఖర్ , స్వరూప్,మరియు పిఈటి గా తరుణ్ చాలా అద్భుతంగా వారి పాత్రల్లో నిమగ్నమయ్యారు. అనంతరం కరస్పాండెంట్ వెంకటేష్ మాట్లాడుతూ ఈ విధంగా విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిగమించాలని చెప్పడం జరిగింది.



# గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి అందజేసిన శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్

**-మొదటి బహుమతి విజేత అజయ్ లెవెన్**
**-రెండో బహుమతి విజేత యూనిక్ స్పోర్ట్స్.**

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి14/అక్షరం న్యూస్:** మండల పరిధిలో అయిజ మండల మున్సిపాలిటీ కేంద్రంలో భావి భారత ప్రధాని భారత దేశ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా తిక్క వీరేశ్వర స్వామి ప్రీమియర్ లీగ్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి అధ్యక్షతన 13 రోజులుగా కొనసాగి బుధవారం ముగిసాయి. అనంతరం ఈ టోర్నమెంటులో మొదటి విజేతగా అజయ్ లెవెన్ టీం సాధించగా ,రెండవ బహుమతి యూనిక్ స్పోర్ట్స్ టీమ్ వారు సాధించారు. వీరికి మొదటి బహుమతి 77777 రూపాయల తో పాటు కప్పును టీం సభ్యులకు మెడల్స్ ను హుకరించారు.రెండవ బహుమతి 55555 రూపాయలతో పాటు కప్పు మరియు టీం సభ్యులకు మెడల్స్ ను బహుకరించారు. ఈ బహుమతులను శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ మరియు ఎస్ఐ నరేష్, బహుమతి ప్రదాత మురారి సోమశేఖర్ రెడ్డి,టీపీసీసీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలాచారి,తనగల సీతారామిరెడ్డి చేతులమీదుగా బహుకరించారు.



ఈ కార్యక్రమానికి మండల మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.

# ఆధార్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపచేయాలి

**- యానంబైల్ గ్రామంలో కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన డీసీఎంఎస్ చైర్మన్ : కొత్వాల**

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /ఫిబ్రవరి.14/ అక్షరం న్యూస్:** ఆధార్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరింపచేయాలని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీవాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని యానంబైల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ మండలంలో ఎక్కువగా మారుమూల గిరిజన ప్రాంతాలున్నాయని, అక్కడి వారంతా సుమారు 20 కిలోమీటర్ల వరకు వ్యయప్రయాసలకు ఓర్చి పాల్వంచ పట్టణానికి రావలసి వస్తుందన్నారు. సెంటర్ యానంబైల్ లో పెట్టడం వలన అందరికి సౌలభ్యంగా ఉంటుందని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పీఎం. విశ్వకర్మ శ్రీనివాసరెడ్డి,.డిఎం మధుసూదన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్స్ బుడగం రామ్ మోహన్ రావు, యర్రంశెట్టి మధు, బుడగం మోహన్ రావు, బుడగం కిరణ్, వాసం మంగయ్య, కందుకూరి రాము, దారా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ దేవతల దీవెనలతో ప్రజలు సుభిక్షం






**- బిజెపి జిల్లా అధ్యక్షుడు. గంట రవి కుమార్**
**- కరీమాబాద్ బొడ్రాయి మహోత్సవం లో ప్రత్యేక పూజలు**

వరంగల్ జిల్లా /కరీమబాద్ /అక్షరం న్యూస్ :గ్రామ దేవతల దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, దైవారాధనతో సకల శుభాలు కలుగుతాయని బిజెపి జిల్లా అధ్యక్షుగ్రామ దేవతల దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉంటారు. కరీమాబాద్ బొడ్రాయి మహోత్సవం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ మాట్లాడుతూ.గ్రామ దేవతల దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, దైవారాధనతో సకల శుభాలు కలుగుతాయని బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ అన్నారు. బుధవారం కరిమాబాద్ లో జరుగుతున్న బొడ్రాయి మహోత్సవాల్లో రవి కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ఉత్సవ నిర్వాహకులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. గ్రామ దేవతల దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇటు అయోధ్యలో రామ మందిరం పునః ప్రారంభం అవడం, ఈ సమయంలో బొడ్రాయి మహోత్సవం వైభవంగా నిర్వహించడం ఆనందంగా ఉందని వెల్లడించారు. హిందూ సంప్రదాయాలను ముందు తరాలకు అందించటానికి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడేది ఒక్క బిజెపి ప్రభుత్వం మాత్రమే అన్నారు. అలాగే ఈరోజు యూఏఈ లోనీ అబుడాబి లో అతి పెద్ద ఆలయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నాడు.ద ఈ సందర్భంగా ఆ ప్రాంత ఉత్సవ నిర్వాహకులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. సన్మానఅనతరం రవి కుమార్ మాట్లాడుతూ గ్రామ దేవతల దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇటు అయోధ్యలో రామ మందిరం పునః ప్రారంభం అవడం, ఈ సమయంలో బొడ్రాయి మహోత్సవం వైభవంగా నిర్వహించడం ఆనందంగా ఉందని వెల్లడించారు. హిందూ సంప్రదాయాలను ముందు తరాలకు అందించటానికి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు.

హిందూ ధర్మాన్ని కాపాడేది ఒక్క బిజెపి ప్రభుత్వం మాత్రమే అన్నారు. అలాగే ఈరోజు యూఏఈ లోనీ అబుడాబి లో అతి పెద్ద ఆలయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నాడు.ఈ కార్యక్రమంలో బొడ్రాయి గ్రామ దేవత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.